ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-2-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 06 పేజీలు: 16 వెల: 6.50

డబ్ల్యుపిఎల్ చాంపియన్స్‌గా ఆర్సీబి 2లో

'భారత్ టాక్సీ' సర్వీసులు మొదలు 5లో

# అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు

సిఎం చంద్రబాబు ఆదేశం

ఆధునిక నైపుణ్యాల్లో కార్మికులకు శిక్షణ

సంజీవనితో అనుసంధానించి వైద్యపరీక్షలు

కార్మికశాఖపై సమీక్షలో సిఎం



గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరు ద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికా రులను ఆదేశించారు. ప్రసూతికి రూ.20 వేలు, వివా హానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలను, జీవన ప్రమాణాలను పెంచే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలు ఎల్అండ్ టీ, ఎన్సీసీ, మిట్టల్ సహ >>2

సాగునీటి సంఘాలకు జీఎస్టీ మినహాయింపు 2లో

## లడ్డూ కల్తీపాపం నుంచి వైకాపా తప్పించుకోలేదు

దోషులపై కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి :** కరుడుగట్టిన నేరస్థుడు అసత్యాన్ని నమ్మించేందుకు చేసే ప్రయత్నమే లడ్డూ కల్తీ విషయంలో జగన్ చేస్తున్నారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జరిగిన అపవిత్రాన్ని సరిచేసేందుకు దేవుడు కల్పించిన మహా సంకల్పంగా తిరుమల లడ్డూ వ్యవహారాన్ని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ వ్యవహారాన్ని కూటమి నేతలంతా సమావేశమై ఏం చర్యలు తీసుకోవాలి, ఎలా ముందుకు వెళ్లాలని చర్చించారు. అనంతరం కూటమి >>2

## వచ్చే ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 9వ తేదీ నుండి 28 వరకూ జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జనాభా లెక్కల సేకరణ2027పై గురువారం ఏపి సచివాలయంలో రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం(ఎస్ఎల్సిసి)ఆయన అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రకియ సజావుగా జరిగేందుకు ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వాటిని తుచ తప్పక పాటించి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని అన్నారు. జనాభా లెక్కల సేకరణ2027పై ప్రజల్లో అవగాహనకు ప్రత్యేక ఐఇసి మెటీరియల్ ను ప్రచురించి అన్ని జిల్లాలకు పంపాలని అన్నారు. అంతేగాక ఎన్నికల సమయంలో వలె నిర్దిష్ట కాలపరిమితిలో చేయాల్సిన పనులపై ప్రత్యేకంగా బుక్లెట్‌ను ప్రచురించి జిల్లాలకు పంపాలని సిఎస్ విజయానంద్ సూచించారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,జనాభా లెక్కల రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ2027పై ప్రజల్లో తగిన అవగాహన కల్పించి వారికి సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ జనాభా లెక్కల సేకరణ2027పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ గత జనాభా లెక్కల సేకరణ 2011లో జరిగిందని తదుపరి జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ఫిబ్రవరి 9నుండి 28 వరకూ జరగనుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీకి సంబంధించిన శాఖల చేయాల్సిన ఏర్పాట్లపై సెన్సస్ డైరెక్టర్ నివాస్ వివరించారు.

ఇంకా ఈసమావేశంలో స్వర్ణ గ్రామ,వార్డుల సంచాలకులు శివప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## 2032 నాటికి 17 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణం

ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి

**రాజంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** దేశంలో 13,100 మెగావాట్ల సామర్థం కలిగిన 17 అణువిద్యుత్ రియాక్టర్ల నిర్మాణం 2032 నాటికి పూర్తవుతాయని భావిస్తున్నట్లు కేంద్ర అణు ఇంధన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో వైసిపి రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి గురువారం దేశంలో అణు రియాక్టర్ల నిర్మాణం, దీనివలన పర్యావరణ సమస్యలు, ప్రభావం పై ప్రశ్నించారు. అందుకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రావత్‌భట రాజస్థాన్, గోరఖ్‌పూర్ హర్యానా, కూడంకుళం తమిళనాడు,కైగా కర్ణాటక,చుట్కా మధ్యప్రదేశ్, మహి బన్స్వారా రాజస్థాన్ లలో వివిధ దశలలో పనులు జరుగుతున్నాయన్నారు.దేశంలో ప్రస్తుతం స్థాపిత అణు విద్యుత్ సామర్థం 8,780 మెగావాట్లు అన్నారు.203132 నాటికి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం తమిళనాడులోని కల్పక్కంలో 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ప్రాజెక్టును ప్రారంభిస్తోందన్నారు. ప్రీప్రాజెక్ట్ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.రియాక్టర్ల భద్రత పనితీరును సమీక్షించడం, వాటి భద్రత,పనితీరును అత్యాధునిక స్థాయికి పెంచడానికి అవసరమైన అప్‌గ్రేడ్ చర్యల అమలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.అణు విద్యుత్ ప్లాంట్లకు సంబంధించి, ఆమోదించిన నిబం ధనల ప్రకారం సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనా, అధ్యయనం నిర్వ హించబడుతుందన్నారు. ప్రాజెక్ట్ కోసం పర్యావరణ అనుమతి పొం ద డానికి సూచించిన ప్రక్రియను అనుసరిస్తారన్నారు.

## హైకోర్టులో అంబటి పిటిషన్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టును మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని(Quash) కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని రాంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.

# వారి తప్పుల్ని సవరిస్తున్నా

కాంగ్రెస్‌కు ఆలోచనలు లేవు, ప్రణాళిక లేదు..

విపక్షాలపై నిప్పులు చెరిగిన ప్రధాని మోడీ

వాణిజ్య ఒప్పందాలపై వివరణ

ఖర్గేపై సెటైర్లు.. ప్రతిపక్షాలు వాకౌట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** విపక్షాలతో పాటు గతంలో ప్రధానులుగా పనిచేసిన వాళ్ల తప్పిదాల్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ రాజ్యసభలో వెల్లడించారు. బుధవారం లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నందుకు నిరసనగా గురువారం ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నించాయి. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానంగా, భారతదేశం నేడు అనేక దేశాలకు విశ్వసనీయ భాగస్వామి అని, ప్రపంచ సంక్షేమం కోసం దేశం తన పాత్రను పోషిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. దేశం కోసం కాంగ్రెస్‌కు ఎటువంటి దార్శనికత, ప్రణాళిక లేదా ఆలోచనలు లేవని ప్రధాని విమర్శించారు. ఓవైపు తాను ప్రసంగం చేస్తున్నా నిలబడి నినాదాలు చేస్తున్న విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేను ఉద్దేశించి "మీ వయస్సు ప్రకారం మీరు కూర్చుని నినాదాలు చేయవచ్చని ప్రధాని మోడీ చురకలు అంటించారు. నినాదాలు చేసిన తర్వాత ప్రతిపక్షాలు రాజ్యసభ నుండి వాకౌట్ చేశాయి, ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ. అనంతరం అభివృద్ధి చెందిన దేశాలకు వృధ్యాప్యం వస్తుంటే, మన దేశానికి మాత్రం యవ్వనం వస్తోందన్నారు. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ప్రతిభావంతులైన సమూహాలలో మనదీ ఒకటన్నారు. ప్రపంచ సంఘర్షణల సమయంలో భారతదేశం ఒక ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. భారతదేశం అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం ౭ ప్రత్యేక కలయికను కలిగి ఉందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. ప్రపంచం మొత్తం ప్రపంచ దక్షి ణాది గురించి మాట్లాడుతుందని, భారత్ ప్రపంచ దక్షి ణాదికి స్వరంగా మారిందన్నారు. గతంలో భారత్‌తో ఒప్పందాలు చేసుకోవడానికి ఏ దేశం సిద్ధంగా లేదని, కానీ ఇవాళ యూరప్, అమెరికా ఒప్పందాలు చేసుకున్నాయని గుర్తు చేశారు.తనమాటల్ని నమ్మకపోతే గతంలో ఎర్రకోట వద్ద ప్రధానులు చేసిన ప్రసంగాలను పరిశీలించాలన్నారు. వారికి ఎటు వంటి ఆలోచన, దార్శనికత, ప్రణాళిక లేదనేదనేది అర్థమ వుతోందనంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. వారి చెత్తను శుభ్రం చేయడమే తన పని అని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. మోడీ తేరీ కబ్రా ఖుదేయి (మోదీ కోసం సమాధి తవ్వండి)" అని పదే పదే చేస్తున్న ప్రయత్నాలు చివరికి విఫలమవుతాయని ప్రకటించారు.25 సం వత్సరాలుగా వారు ఈ 'కబ్రాఖుదేయి' >>2

## నిందితులను రోడ్డుపై ప్రదర్శనగా తీసుకెళ్తారా?

పోలీసు చర్యలపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** నిందితుడిని మీకు మీరుగా ముందస్తుగానే నేరస్తుడిగా నిర్ధారిస్తారా ?వేర్వేరు కేసుల్లో అరెస్టు చేసిన నిందితులతో పోలీసులు రోడ్డుపై ప్రదర్శనే నిర్వహించడం, సరైన విధానం అనుకుంటున్నారా అంటూ ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టడంపైన ఏపీ పోలీసులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అభియోగాల దశలో నిందితులను పోలీసులు రోడ్డుపై నడిపించడం, పత్రికలు, టివిల వద్ద ప్రవేశపెట్టడం ఏమిటని ప్రశ్నించింది. నేరం నిరూపణ అయ్యేంత వరకు నిందితులు >>2

## బిసి జనగణన, వర్గీకరణపై వివరణ ఇవ్వండి

సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బిసి జనగణన, బిసి వర్గీకరణపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖల ముఖ్య కార్యదర్శులు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను ఆదేశించింది. బిసి జనగణన చేశాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలివ్వాలంటూ ఎపిబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన >>2

## ఆక్రమించిన క్వార్టర్లు ఖాళీ చేయించండి: హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆక్రమణలో ఉన్న భూముల, క్వార్టర్లను ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. నిబద్ధత కలిగిన అధికారిని రెండు వారాల్లో నియమించాలని, ఆక్రమణల తొలగింపు >>2



గురువారం చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

## రాయలసీమ ఎత్తిపోతలకు 'చంద్ర గ్రహణం'!

పనులు నిలుపుదలపై భగ్గుమన్న వైకాపా నేతలు

తెలంగాణ సిఎంతో చంద్రబాబు చీకటి ఒప్పందం: సజ్జల

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కృష్ణాజలాలపై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ..తడారిన గొంతులు తడేపేందుకు..తెలుగు గంగ, గాలేరు నగరి, శ్రీశైలం కుడి గట్టు కాల్వ కింద లక్షలాది ఎకరాల్లో పంటలను రక్షించేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వ హయంలో చేపట్టిన రాయల సీమ ఎత్తిపోతలకు చంద్ర గ్రహణం పట్టుకుందని వైకాపా నేతలు ఆరోపించారు. గురువారం చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో భాగంగా పోతులపాడు సమీపంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో వైకాపా శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సభకు వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితర వైకాపా ముఖ్యనేతలు హాజరైయ్యారు. రాయల సీమ ఎత్తిపోతల పథకం పనులను కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడంపై వైకాపా నేతలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా >>2

## ఎఐ ఆధారిత పోలీస్ ప్రాజెక్టు

చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు

ఆరు నెలల్లో ఏఐ టూల్స్ అన్ని జిల్లాల్లో అందుబాటులోకి: డిజిపి హారీష్ గుప్తా

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో సరికొత్త శకానికి నాంది పలుకుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో సాం కేతికతను మరో మెట్టు ఎక్కించారు. నేర విచారణను వేగవంతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, పౌర సేవలను మెరుగుపరచడం లక్ష్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఎఐ14ఎపి పోలీస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు ఏపీ డీజీపీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో వెల్లడి చేసింది..ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హారీష్ కుమార్ గుప్తా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు. తొలి దశలో భాగంగా చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య జిల్లాల్లో దీనిని అమలులోకి వస్తుంది. ఈ సందర్భంగా డీజీపీ హారీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, సంప్రదాయ పోలీసింగ్ విధానంలో విప్లవాత్మక >>2




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రాజెక్టును ప్రారంభించిన డిజిపి హారీష్ కుమార్ గుప్తా

## ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థిని అనుమానాస్పద మృతి

విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అనస్తీషియా విభాగంలో పీజీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థిని దీపిక మృతి చెందినట్లు సిబ్బంది గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో కలిసి పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిం >>2



గురువారం చలోపోతిరెడ్డిపాడు కార్యక్రమానికి హాజరైన వైకాపా నేతలు

# రాయలసీమ ఎత్తిపోతలకు చంద్ర'గ్రహణం'!

>> వైకాపా నేతలు మాట్లాడుతూ జగన్ హాయంలో ఈ పనులను రూ.3,707ల వ్యయంతో కాంట్రాక్టు అప్పగించి వేగవంతం చేయించారన్నారు. సీమ ఎత్తిపోతల పథకం పూర్తైయితే జగన్‌కు ఎక్కడ మంచి పేరొస్తుందననే అక్కసుతో..ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందంటూ మహబూబ నగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్‌తో ఎన్జీటిలో అప్పట్లో రిట్‌పిటీషన్ దాఖలు చేయించారని ఆరోపించారు. దీనిపై విచారించిన ఎన్జీటి, పర్యావరణ అనుమతి తీసుకుని పనులు చేపట్టాలని 2020 అక్టోబర్ 29న ఆదేశించిందన్నారు. సిఎం చంద్రబాబు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందం కుదుర్చుకుని లిఫ్టు పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు. సీమ ఎత్తిపోతల పనులను నిలిపి వేయించా.. కావాలంటే తనిఖీ చేసుకోవచ్చంటూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారన్నారు. తెలంగాణ సిఎం రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ఎత్తిపోతల పనులను చంద్రబాబు ఆపేసి..కృష్ణా జలాలపై రాష్ట్రలను మళ్లీ తాకట్టు పెట్టారని వారు మండిపడ్డారు. ఈ చీకటి ఒప్పందం కుదరడం వల్లే పర్యావరణ అనుమతిపై కేంద్ర అటవీ,పర్యావరణ శాఖ నిర్వహించిన సమావేశాల్లో ఈఏసి సభ్య కార్యదర్శి అడిగిన వివరాలను బాబు సర్కార్ కావాలనే ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యానించడం విడ్డూరంగా వుందన్నారు. గ్రేటర్ రాయలసీమ కోసం ఎత్తిపోతల పథకం సాధించే వరకు వైయస్‌ఆర్‌సిపి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌ఖాన్, మాజీ ఎంపిలు పోచా బ్రహ్మానందరెడ్డి, గోరంట్ల మాదవ్, బుట్టారేణుక, అనంత వెంకట రామిరెడ్డి, మాజీ శాసన సభ్యులు డిఎల్ రవీంద్రారెడ్డి, కాటసాని రామిరెడ్డి, కంగటి శ్రీదేవి, కేతిరెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అమర నాథరెడ్డి, బద్వేల్ ఎంఎల్ఎ డాక్టర్ పద్మ, ఎంఎల్‌సి ఇసాక్ బాష,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి, జల్లా రవిచంద్రారెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జ్ ధార సుధీర్, వైకాపా నాయకులు గంగుల ప్రభాకరరెడ్డి, శిల్పా రవి చంద్రారెడ్డి, బుడ్డాశేషిరెడ్డి, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ తోకల క ృష్ణారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు

>> వేర్వేరు సంస్థల సహకారంతో వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు దేశ విదేశాల్లోని ఉపాధి అవకాశాలను దక్కించుకుని అధికఆదాయాన్ని ఆర్జించేలా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ ను రూపొం దించాలని వారిలో నైపుణ్యాల స్థాయిని అంచనా వేయాలని ముఖ్యమంత్రి కార్మిక శాఖకు నిర్దేశించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటా బేస్ ను అనుసంధానించటంతో పాటు కార్మికులు లేటరల్ ఎంట్రీ ద్వారా వివిధ కోర్సు లు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు గణనీయంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ సహా ఆధునిక శిక్షణ నైపుణ్యాల ద్వారా ఉత్పాదకత పెంచే అంశంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ రంగాలకు అవసరమైన ఆధునిక పనిముట్లను కూడా కార్మికులకు అందిం చేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఏపీలో ఉన్న కార్మి కుల్లో సాంకేతిక పరమైన నైపుణ్యాలు పెరిగితే అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 20లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్ ను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న వివిధ భారీ పరిశ్రమ లకు అవసరమైన నైపుణ్యాలు కూడా మన యువతకు అవసరమని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను మైక్రో ఎంట్రప్రెన్యూర్లగానూ ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ తో పాటు కార్మిక శాఖ ద్వారా రూ.2.5 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్సలు ఆపై ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా భరించేలా చూడాలని స్పష్టం చేశారు. గతంలో కార్మికుల సంక్షేమం కోసం కనస్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్ ఫండ్‌ను టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కార్మికుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆ శాఖ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు ఇతర ఉన్నతా ధికారులు హాజరయ్యారు.

# విద్యార్థిని అనుమానాస్పద మృతి

>> చారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు ఆ విద్యార్థిని విధులు నిర్వర్తించాల్సి ఉంది. ఆకలిగా ఉందంటూ తోటి విద్యార్థినితో ఆమె ఆహారం తెప్పించుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఒంట్లో కాస్త ఇబ్బందిగా ఉందని చెప్పడంతో మరో వైద్య విద్యార్థిని ఇంజక్షన్ చేశారు.రాత్రి రమారమీ 12గంటల సమయంలో ఆపరేషన్ గదిలో బల్లపై పడిపోయిన స్థితిలో ఆమె ఉన్నారు. ఆమె వైద్యులు పరీక్షలు నిర్వహించారు.అయితే అనంతరం ఆమె మృతిచెందినట్లు గుర్తించారు. దీపిక అనుమానాస్పద మృతిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ స్పందించారు. కడుపులో ఇబ్బందిగా ఉందని, ఇంజక్షన్ చేయాలని జూనియర్ పీజీని దీపిక కోరింది. వైద్య విద్యార్థిని దీపిక మృతిపై కమిటీ వేశాం. వేధింపులు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. జూనియర్ పీజీ స్టేట్‌మెంట్ రికార్డు చేశాం. కలెక్టర్ ను నివేదిక అడిగారు. విచారణ తర్వాత సమర్పిస్తాం. దీపిక మృతిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత దీపికపై మృతిపై స్పష్టత వస్తుందని విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఏడుకొండలు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతురాలి తండ్రితో మంత్రి మాట్లాడారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. దీపిక మృతికి గల కారణాలు తెలుసుకోవాలని సీపీ రాజశేఖర్ బాబును మంత్రి ఆదేశించారు.

## వైకాపా తప్పించుకోలేదు

>> నేతలు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు దేవుడంటే కూడా లెక్కచేయలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘోరమైన నేరం చేసి మాహా పాపానికి ఒడికట్టి ఎదురుదాడి చేస్తున్నారన్న సీఎం, విషయాన్ని ఇంతటితో వదలమని స్పష్టం చేశారు. బ్రిటీష్ వాళ్ల సైతం వేంకటేశ్వరస్వామి జోలికి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ వాళ్ల దేవుడితోనే పెట్టుకున్నారని మండిపడ్డారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఎందుకు నివేదికను తొక్కిపెట్టారని నిలదీశారు. వెంకన్న స్వామి లడ్డూ మాదిరిగా తయారు చేయాలని చూస్తే ఎక్కడా సాధ్యం కాలేదని, అంతటి పవిత్రత ఉన్న తిరుమల లడ్డూ తినాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే తిరుమల మొదలు పెట్టినట్లు తెలిపారు. పొరపాటు జరుగుతోందని నమూనాలను పరీక్షలకు పంపినట్లు స్పష్టం చేశారు. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే తాను ప్రస్తావించినట్లు వెల్లడించారు.ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదన్న సీఎం, బ్రిటీష్ వాళ్ల కూడా వెంకన్నస్వామి జోలికి రాలేదని ఇంకా అభివృద్ధి చేశారని తెలిపారు. తప్పు చేసి దాని నుంచి ప్రజలను దృష్టి మరల్చేందుకు మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఒక నివేదిక పంపిందని, దోషులను అన్నివిధాలుగా శిక్షి స్తామన్నారు. ఏకసభ్య కమిషన్ వేసి అన్ని పరిశీలిస్తామని, అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తామని స్పష్టం చేశారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తప్పును ఖండిం చాల్సిందేనని స్పష్టం చేశారు.

## సాగునీటి సంఘాలకు జీఎస్టీ మినహాయింపు

**విజయవాడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతీ ఎకరాకు సాగు నీరు అందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఏపీని సమర్థ పాలన, నిర్దిష్ట ప్రణాళికలతో రైతు సానుకూల రాష్ట్రంగా మార్చామని స్పష్టం చేశారు. గురువారం అమరావతిలోని నేలపాడు వద్ద ఉన్న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన నీరుప్రగతి, జల హారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ముందుగా సమావేశ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ 'మన జీవన విధానంలో నీరు చాలా ముఖ్యం. రాయలసీమలో ఊట కాల్వలు ఉండేవి. వాటిలో నీరు సమృద్ధిగా ఉండటంతో పంటలు పండేవి. కాలక్రమంలో నీటిపై నిర్లక్ష్యంతో సమస్యలు వచ్చాయి. సీమ ఎడారిగా మారుతుందని చాలామంది అనేవారు. సీమను రతనాల సీమ చేయాలని ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారంచుట్టారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి నాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణమన్నారు.ఒక్క ఏడాదిలోనే 10 లక్షల ఇంకుడు గుంతలు తవ్వాం. మైక్రో ఇరిగేషన్ కింద 90 శాతం సబ్సిడీ ఇచ్చి పండ్ల తోటలకు శ్రీకారం చుట్టాం. రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిది.

**క్షేత్రస్థాయిలో సాగునీటి సంఘాల పనితీరు బాగుంది**

"ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చేలా తాగు నీటి సంఘాల అధ్యక్షులు కృషి చేయాలి. సమర్థ నీటి వినియోగంలో రైతుల భాగస్వామ్యం కీలకం. ఈ ఉద్దేశంతోనే 1997లో దేశంలోనే మొదటిసారిగా సాగు నీటి సంఘాలు ఏర్పాటు చేశాం. ఈ వ్యవస్థ ద్వారా 14 లక్షల నీటి సంరక్షణ కట్టడాలు నిర్మించాం. ఎంతో ప్రాధాన్యత కలిగిన సాగునీటి సంఘాలు గత ప్రభుత్వంలో నిరక్ష్యాన్లికి గురయ్యాయి. గత పాలకులు సాగునీటి సంఘాలు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వంలో వారి బిల్లులన్నీ క్లియర్ చేశాం. 2024 డిసెంబర్లో 6,047 నీటి వినియోగదారుల సంఘాలకు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్ట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించాం. నీటి సంఘాల అధ్యక్షులు పనులు సమర్థవంతంగా చేస్తున్నారు. నీటి వినియోగదారుల సంఘాలకు చెందిన ప్రతినిధులు 60 వేల మంది ఉన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులంతా ఓ సైన్యం తలుచుకుంటే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయగలరు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.344 కోట్లతో 7,197 ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ పనులు రైతు సంఘాల ద్వారా చేపట్టాం. సాగు నీటి నిర్వహణ పనులను నామినేషన్ పద్దతిలో అప్పగించే పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. కాలువల నిర్వహణ, నీటి పన్నుల వసూలు, వివాదాల పరిష్కారంలో నీటి వినియోగదారుల సంఘాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇస్తాం. సమర్థ నీటి నిర్వహణతో జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది నారు మళ్లకు మే 15 నాటికే నీరు అందిస్తాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. నీటి వినియోగదారుల సంఘాల సమావేశానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కె.అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఎమ్మిగనూరులో నేడు సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. కలుగట్లలో జరిగే మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం క్యాంప్ ఆఫీస్ నుంచి బయలుదేరి 11.30 గంటలకు కలుగట్ల చేరుకుంటారు. గ్రామసభలో పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు రైతులతో ముఖాముఖి చర్చిస్తారు. చివరిగా కలుగట్లలో జరిగే పార్టీ క్యాడర్ మీటింగ్‌కు హాజరవుతారు. సాయంత్రం 5.30 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ రీద్రి కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది. అయితే, కలుగట్ల గ్రామంలో 1,178 మంది రైతులకు శుక్రవారం కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.



## కేన్సర్‌తో పోరాడుతూ వాహిని మృతి

### సినిమాలతోపాటు పలు సీరియల్స్‌లోనూ నటించిన వాహిని

**విజయనగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** సినీ నటి వాహిని కన్నుమూశారు. కొంతకాలంగా కేన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఆమె తన స్వస్థలం విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని సినీ నటి కరాటే కళ్యాణి వెల్లడించారు. వాహిని మృతి పట్ల సహ నటీనటులు, సినీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 48యేళ్ళ వాహిని విజయనగరంలో జన్మించారు. తెలుగుతోపాటు పలు తమిళ చిత్రాల్లో కూడా ఆమె నటించారు. సహాయ నటిగా మంచి గుర్తింపుపొందారు. సినిమాలతో పాటు బుల్లి తెరపై ఆమె సందడి చేశారు. అనేక ప్రేక్షకాదరణ పొందిన సీరియల్స్ లో ఆమె నటించారు. సీరియల్స్‌లో ఎంతో క్రేజ్ తెచ్చుకున్నారు.

## బిసి జనగణన, వర్గీకరణపై వివరణ ఇవ్వండి

>> శంకరరావు వేసిన పిల్‌పై విచారణను ఈ నెల 18కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.బిసి జనగణన, బిసి వర్గీకరణకు సంబంధించిన అంశాలపై స్పష్టత లేకుండా ప్రభుత్వం స్దానిక సంస్దలు ఎన్నికల ఎలా జరుపుతారని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు ఎదుట తమ వా దన విన్పించారు.ఈ అంశంపై ప్రభుత్వం స్పష్ట తను ఇవ్వాలని కోరారు,ఈ అంశాన్ని ఉటంకిస్తూ బిసి జనగణన, బిసి వర్గీకరణ లేకుండా ఎన్నికలు నిర్వహిస్తారని కోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వాన్ని వివరణ కోరింది.

## ఎఐ ఆధారిత పోలీస్ ప్రాజెక్టు

>>మార్పులు తీసుకురావడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అధునాతన ఎఐ టెక్నాలజీతో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి, డిజిటల్ పోలీసింగ్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పనున్నట్లు వివరించారు. ఎఐ14ఎపి పోలీస్ట్ అనేది ఒక సమగ్రమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిష్కారమని, దీని ద్వారా విచారణ సమయం తగ్గడమే కాకుండా, దర్యాప్తు నాణ్యత పెరిగి శిక్షల రేటు మెరుగుపడుతుందని, పౌరుల సంతృప్తి స్థాయి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది జూన్ 2025లో జాతీయ స్థాయిలో నిర్వహించిన ఏఐ14 ఆంధ్ర పోలీస్ హ్యాకథాన్ ఈ ప్రాజెక్టుకు పునాది వేసింది. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా ఆవిష్కర్తలు, టెక్ నిపుణులు పాల్గొన్న ఈ హ్యాకథాన్‌లో వచ్చిన ఆలోచనల ఆధారంగానే ఈ తి। టూల్స్‌ను అభివృద్ధి చేశారు. ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి, నాలెడ్జ్ బదిలీ కోసం అమెరికాకు చెందిన జెనరేటివ్ 4సైట్ ఎఐ సీఈఓ సూర్య కొత్త ను నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా నియమించారు. టెక్నాలజీ భాగస్వామిగా స్పారిట్టీ సంస్థతో పోలీసు శాఖ అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. హ్యాకథాన్‌లో గెలుపొందిన బృందాల సహకారంతో కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే ఈ తి। టూల్స్‌ను వినియోగానికి సిద్ధం చేసారు.ఈ ప్రాజెక్టులో భాగంగా 8 ప్రత్యేకమైన ఏఐ టూల్స్‌ను పోలీసింగ్ వ్యవస్థలో ఏకీకృతం చేశారు. వీటిలో ప్రతి ఒక్కటీ శాంతిభద్రతల నిర్వహణ, పౌర సేవల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ఎఐ ఫౌండేషన అన్ని ఎఐటూల్స్‌ను ఒకే గొడుగు కిందకు తెచ్చే సాంకేతిక వేదికగా ఉంటుంది.

## వారి తప్పుల్ని సవరిస్తున్నా

>>నినాదంతో తనను ప్రతిరోజూ అవమానించారని, అయినప్పటికీ తాను స్థిరంగా ఉన్నానని, ఆర్టికల్ 370 రద్దు, ఈశాన్యంలో ఉగ్రవాదాన్ని అంతం చేయడం, పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ దాడులు, నక్సల్స్‌పై బలమైన చర్యలు, పాకిస్తాన్‌తో కాలం చెల్లిన నదుల భాగస్వామ్య నిబంధనలను రద్దు చేయడం వంటి ప్రధాన నిర్ణయాల ద్వారా నడిపించబడ్డానని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ప్రసంగించే ప్రతిపక్షాల హక్కును ఆయన తిరస్కరించారు, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ఆదివాసీ మహిళను అవమానించారని ఆరోపించారు, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రస్తావిస్తూ. భూపేన్ హజారికకు "భారతరత్న" పట్ల అసంతృప్తిని అసోంకు అవమానంగా, సిక్కుల పట్ల ద్వేషాన్ని పెంచుతుందని పేర్కొంటూ, ఈశాన్య ప్రాంతాలను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రతిపక్షాలు కపటత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, తనకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని ఆరోపిస్తూ "మొహబ్బత్ కీ దుకాన్" (ప్రేమ దుకాణాలు) అనే నినాదాన్ని ఎత్తి చూపుతూ ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రస్తుతం భారత్ సంస్కరణల దిశగా పయనిస్తోందని, మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్రపంచం ఆసక్తిగా ఉందని తెలిపారు. అమెరికా వాణిజ్య ఒప్పందం తర్వాత, ప్రపంచం స్థిరత్వంతో పాటు మన వేగాన్ని కూడా గుర్తిస్తుందన్నారు. ఈ ఒప్పందం యువతకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ప్రపంచ మార్కెట్ వారి కోసం తెరిచామన్నారు. భారతదేశం అనేక దేశాలతో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేస్తోందని, అది యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం అయినా లేదా ఇటీవల అమెరికాతో జరిగిన ఒప్పందం అయినా, మొత్తం ప్రపం చం ఈ వాణిజ్య ఒప్పందాలను బహిరంగంగా ప్రశంసిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారం అన్నారు.

**సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు ఎందుకంత ద్వేషం**

సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు (రాహుల్ గాంధీకి) ఎంత ద్వేషం ఉందో ఆయన మాటల్లోనే కనిపించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎంతోమంది వీడారని, కానీ ఆ పార్టీ ముఖ్య నేత మాత్రం రవ్‌నీత్ బిట్టును పార్లమెంట్ ఆవరణలో అవమానించారని మండిపడ్డారు.సిక్కుల పట్ల ఆయనకు ఉన్న ద్వేషం ఈ మాటల్లో కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇదేనా మీరు తెరిచిన మొహబ్బత్ కీ దుకాణం అని ప్రశ్నించారు. ఇదే చోట ఓ ఎంపీని కాంగ్రెస్ అగ్రనేత ద్రోహి అనడం దారుణమని అన్నారు. అతనికి గర్వం తలకెక్కిందని అన్నారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానానికి సవరణలను ప్రతిపాదించగా, తిరస్కరించారు. ఈ సవరణలను ప్రతిపాదించిన చాలా మంది సభ్యులు ఓటింగ్ సమయంలో సభలో లేరు. ప్రధాన ధన్యవాద తీర్మానాన్ని ఓటింగ్‌కు ఉంచి, మూజువాణి ఓటు ద్వారా ఆమోదించడంతో చర్చను అధికారికంగా ముగించారు.

## నేడు జోగి రమేశ్‌కు జగన్ పరామర్శ

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ఇంటికి మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీసులు జగన్ కు షాక్ ఇచ్చారు. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ ఇంటికి వెళ్లడంపై ఆంక్షలు విధించారు విజయవాడ పోలీస్ కమిషనర్. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఉదయం వేళలో.. విజయవాడలో భారీ ట్రాఫిక్ ఉంటుంది.ఈ నేపథ్యంలో దుర్గమ్మ వారిధి మీదుగా కాకుండా వెస్ట్ బైపాస్ మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని వైఎస్ జగన్‌కు కమిషనర్ కార్యాలయం నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. మరోవైపు కొందరు జోగి ఇంటిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే పరామర్శించేందుకు జోగి ఇంటికి జగన్ వెళ్తున్నారు.

## వారం - వర్జ్యం

06-02-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
పంచమి రా.1.22
హస్త రా.12.27
వర్జ్యం : ఉ.9.08-10.52
దు.ఉ.8.56-9.42, 2) మ.12.45-1.31
శుభసమయం:ఉ.7.30-8.30,సా.6.15-6.45
రాహుకాలం - ఉ.10.30-12.00

## నిందితులను రోడ్డుపై ప్రదర్శనగా తీసుకెళ్తారా?

>> నేరస్తులు కారన్న విషయం తెలియదా? అని నిలదీసింది. పోలీసులు చట్టాన్ని అమలు చేస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టింది. సామాన్యుల పట్ల అమానవీయంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించింది. నిందితులతో పరేడ్ చేయించడంపై రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి, గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాల ఎస్‌పిలకు నోటీసులిచ్చింది. నిందితులతో పోలీసులు పరేడ్ నిర్వహించడాన్ని తప్పుపడుతూ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్మెంటల్ రైట్స్ కృష్ణా జిల్లా అధ్యక్షులు పరసా సురేష్ కుమార్ వేసిన పిల్‌పై తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

## డబ్ల్యుపిఎల్ చాంపియన్స్‌గా ఆర్సీబి

### 6 వికెట్ల తేడాతో విజయం

### పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్

### కదంతొక్కిన మంధాన

**వడోదర, ఫిబ్రవరి 5:** ఉమెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ విజేతగా మరోమారు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. గురువారం వడోదర వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రత్యర్థి ఢిల్లీ కేపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు డబ్ల్యుపిఎల్ శిఖరాన్ని అధిరోహించింది, కప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంలో స్మృతి మంధాన కీలక ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. బెంగళూరు జట్టు 2024లోనూ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా, ఢిల్లీ కేపిటల్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు లిజెల్లె లీ (37), షఫాలీ వర్మ (20) రాణించిచారు. వన్‌డౌన్‌లో వచ్చిన లారా వోల్వార్డ్ 25 బంతులెదుర్కొని 2 సిక్స్‌లు, 3 ఫోర్లతో 44 పరుగులతో దూకుడుగా ఆడింది. కెప్టెన్ రోడ్రిగ్యూస్(57) 37 బంతుల్లో ఫోర్లతో అర్థసెంచరీతో కదం తొక్కింది. ఆఖరిలో చినెల్లీ హెన్రీ 15 బంతుల్లో 2 సిక్స్‌లు, 4 ఫోర్లతో 35 పరుగులతో రెచ్చిపోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు బౌలర్లలో సయాలీ సద్వరే, అరుంధతి రెడ్డి, నదినె డి క్లెర్క్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం 204 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన బెంగళూరు జట్టు ఆరంభంలోనే చతికిలపడింది. ఓపెనర్ గ్రేస్ హారిస్ (9) పరుగులకే పెవిలియన్ చేరగా, మరో ఓపెనర్



స్మృతి మంధాన రెచ్చిపోయి ఆడారు. వీలు చిక్కినప్పుడల్లా బౌం డరీలు బాదుతూ ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించింది. మంధానకు జార్జియా వోల్ జత కలిసి జట్టు స్కోరు బోర్డును పరుగు లెత్తించారు. జార్జియా వోల్ 54 బంతులెదుర్కొని 14 బౌండరీలతో 79 పరుగులు చేసి మిన్ను మణి బౌలింగ్‌లో బంతిని బౌండరీకి తరలించే యత్నంలో షఫాలీ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత స్మృతి మంధాన (87) హెన్రీ బౌలింగ్‌లో పెవిలియన్ చేరింది. దీంతో ఆర్సీబి ప్రేక్షకులు ఒకింత ఆందోళనకు గుర య్యారు. మ్యాచ్ ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. అప్పుడే క్రీజులోకి వచ్చిన రాధా యాదవ్, తన బ్యాట్‌ను ఝులిపించి జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇంకా రెండు బంతులు మిగిలి ఉండగా, ఆర్సీబి విజయం సాధించి, డబ్ల్యుపిఎల్ విజేతగా నిలిచింది.

## ఖాళీ చేయించండి: హైకోర్టు

>> విషయంలో సహజ న్యాయసూత్రాలను పాటించి, ఆక్రమణదారులకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఖాళీ చేయించేందుకు తీసుకున్న చర్యల వివరాలను కోర్టు ముందు ఉంచాలంటూ విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం బుధవారం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామం శ్రీశైలం ప్రాజెక్ట్‌కు సంబంధించి జలవనరుల శాఖ పరిధిలోని భూములు ఆక్రమణలో ఉన్నాయని, పలు క్వార్టర్లను సైతం అనధికారికంగా వినియోగిస్తున్నారని పేర్కొంటూ న్యాయవాది డి.కాశీరావు హైకోర్టులో పిల్ వేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పనిచేసే కార్మికుల కోసం క్వార్టర్లు నిర్మించారని, దశాబ్దాలు గడుస్తున్నా వాటిని ఖాళీ చేయడం లేదన్నారు. 121 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఖాళీ చేయించడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

## వార్తాఫలం

**మేషం:** నంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**వృషభం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** శత్రువర్గం సృష్టించే సమస్యలు సైతం అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. శ్రమ అధికం.

**కర్కాటకం :** గతంలో కొనుగోలు చేసిన కమర్షియల్ భూములను అమ్మకానికి పెడతారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:** అనుమానంగా ఉన్న వ్యవహారాలతో సందేహాలు మరింత బలపడతాయి. వృత్తిలో స్వల్ప మార్పులు.

**కన్య :** ఉద్యోగాలలో వెసలుబాటు తెచ్చుకొని ఎంతోకొంత సమయాన్ని కేటాయించి కుటుంబ సభ్యులతో గడుపుతారు.

**తుల:** కొద్దిపాటి పెట్టుబడులతో అధిక లాభాలను తెచ్చే స్వల్పకాలిక వ్యాపారాలపైన దృష్టిని సారిస్తారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీ భావాలను ఉద్దేశాలను అర్థం చేసుకోగల ఆత్మీయ వర్గం అందుబాటులో ఉంటారు.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు.పోటీ పరీక్షలలో విజయం.

**మకరం:** రాజకీయ, కళా రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ధనలాభం, ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్త్రలాభం.

**కుంభం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. నూతన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** దూరప్రాంత యత్నాలు సానుకూలపడతాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** దేవుడి విషయంలో పరమ పాపం చేసి తాము తప్పు చేయలేదని బొంకే వాళ్ళకు భగవంతుడు ఎంత మాత్రం క్షమించడని, వాళ్ళకు ప్రజా తిరస్కారం శాశ్వతంగా ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. భగవంతుడుపై పగ పట్టి ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీ పీది అని పవన్‌కల్యాణ్ ఆరోపించారు. భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుణ్ణి క్షమాపణ కోరకుంటే మట్టి కరిసిపోతారని మండిపడ్డారు. భగ వంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టమని ఆయన హెచ్చరించారు. సీఎం చంద్రబాబుతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ ఉద్వేగంగా మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై కూటమి నేతలు సమావేశమై చర్చించారు. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరమని అన్నారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఆయోధ్యకు కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారని ఆరోపించారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని హితవు పలికారు. అన్ని నివేదికలు ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయన్నారు. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థం లేదని ఎన్డీఆర్ఐ చెప్పిందన్నారు. ప్రతీ మాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నామని తెలిపారు. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నామన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నామని తెలిపారు.



## కల్తీ లడ్డూ వ్యవహారంలో వైఎస్సార్సీ నేతలు తమకుతాము క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గం

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ లడ్డూ వ్యవహారంలో దేవుడినే మోసగించిన వైఎస్సార్సీపీ నేతలు తమకు తాము క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు,డీసీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఏర్పాటు చేసిన కూటమి పక్షాల మీడియా సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ సొంత మాధ్యమాల ద్వారా నిజాలను కప్పిపెట్టి ప్రజలను మభ్యపెట్టాలని వైఎస్సార్సీపీ చూస్తుందన్నారు.ప్రజలను దోచుకున్నది కాక,దేవుడి దోచుకోవాలని చేసిన ఆరితేరిన దొంగలు వైఎస్సార్సీపీ నేతలన్నారు.తిరుమల తిరుపతిలో అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం వైఎస్సార్సీపీ పెంచే కుట్రలను రాజీలేకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోందని తెలిపారు. సింథటిక్ నెయ్యితో రూ. 250 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడటంతోపాటు హైందవుల మనోభావాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రజల విశ్వాసం కాపాడేందుకు కలసి కట్టుగా పోరాడతామన్నారు.

# తొక్కిసలాట ఘటన నివేదిక బుట్టదాఖలేనా?



**-విశ్రాంత జడ్జి దర్యాప్తులో వెల్లడైన లోపాల అంశాలేమిటి?**

**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సామాన్య భక్తులను అనుమతించడంలో నిర్దేశిత టైమ్‌స్లాట్ టోకెన్ జారీకి ముందే 2025 జనవరిలో తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై విశ్రాంత జడ్జి దర్యాప్తు నివేదికలు బుట్టదాఖలయ్యాయా అనే ప్రశ్నల చర్చసాగుతూనే ఉంది. ఈ ఘటనలో తొలిరోజుల్లోనే టిటిడిలో కీలక అధికారులను బదలీ చేయడం, చివరకు పోలీసుయంత్రాంగంపై ఆ ప్రభావంచూపింది. గత ఏడాది జనవరి 8వతేదీ టోకెన్లు జారీకి ముందే సరైన సౌకర్యాలు కల్పించకపోవడం, భద్రత అంతంమాత్రంగానే ఉండటంతో తొక్కిసలాట జరిగిందనే ప్రధాన కారణాలను బాధితులు ఏకంగా సిఎం చంద్రబాబుకు, డిసిఎం పవన్‌కల్యాణ్‌కు, చివరకు విచారణ కమిటీ విశ్రాంత న్యాయమూర్తికి వెల్లడించారు. ఏకంగా ఆరుగురు భక్తులు విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) ప్రాణాలు కోల్పోయారు. యాభైమందికిపైగా క్షతగాత్రులైన విషయం తెలిసిందే. ఆ రోజు తిరుపతిలో భక్తుల రద్దీ నియంత్రణలో టిటిడి అధికారులు, పోలీసుఅధికారుల అతివిశ్వాసంతోనే విషాద ఘటన జరిగిందనేది చివరకు తేల్చా రు. ఈ ఘటనపై పూర్తి స్థాయి లో సమగ్ర విచా ర ణకు రాష్ట్ర ప్రభు త్వం వి శ్రాం త న్యా య మూర్తి జస్టిస్ ఎ ం . సత్యనారాయణమూర్తిని నియమించింది. ఆయన ఏకంగా పది పదకొండునెలలు ఈ ఘటనపై సమగ్రంగా క్షేత్రస్థాయిలో కూడా దర్యాప్తు చేశారు. చివరకు నివేదికలను ప్రభుత్వానికి అందజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్ నుండి విచారణ చేపట్టారు. వైకుంఠద్వార దర్శన టోకెన్ల జారీకి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాటకు కారణాలు, అక్కడ భద్రత ఏర్పాట్లుపై సంబంధిత పోలీసు,రెవెన్యూ, టిటిడి అధికారుల నుండి వివరాలు సేకరించారు.ఘటన జరిగిన బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనం,సత్యనారాయణపురం ప్రాంతాల్లో ప్రజలను కలిసి వివరాలను రాబట్టారు. ఇదంతా ఒక నివేదిక రూపంలో సమర్పించారు. ఎక్కడికక్కడ పోలీసులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడంతో ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట ,చివరకు తొక్కిసలాట జరిగిందనేది నిర్ధారించారు. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న అప్పటి తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, పూర్వ టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి సస్పెన్షన్ వేటుపడింది. కమిటీలోని జస్టిస్ సత్యనారాయణమూర్తి పూర్వ టిటిడి ఇఒ,పూర్వ టిటిడి జెఇఒ,జిల్లా కలెక్టర్‌ను,పోలీసు అధికారులను లోతుగా విచారణ చేసి వివరాలు రికార్డు చేశారు. ఆ తరువాత ప్రత్యక్షసాక్షులు, బాధితులనుండి కూడా సమాచారం రాబట్టి నివేదికగా తయారుచేశారు. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తు నిమిత్తం జిల్లావ్యాప్తం నుండి వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం విధుల్లో పూర్తిగా విఫలమైందనేది విచారణ కమిషన్‌కు అందిన సమాచారం. ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే తొక్కిసలాటకు కారణమని పలువురు బాధితులు విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తికి విన్నవించారు. ఈ నివేదిక ఆధారంగా గత ఏడాది ఘటనకు కొందరు సిఐలు, ఎస్ఐలపై చర్యలకు సిఫార్సు చేశారా?లేదా అందులోని ప్రధాన వివరాలపై ఇంతవరకు చర్యలు లేకపోవడం దేనికి సంకేతమనేది రాజకీయవర్గాల్లోనూ చర్చగా మారింది. ఇంతకీ గత ఏడాది జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఎవరెవరి తప్పిదమనేది ఇప్పటికీ తేలని విషయాలు. ఈ ఘటన నివేదికలు

# శ్రీశైలానికి నకిలీ నెయ్యి సరఫరా అయింది: చైర్మన్ పట్టాభిరామ్

**శ్రీశైలంప్రాజెకు,ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంకు 3లక్షల 25 వేల టన్నుల నకిలీ నెయ్యి సరఫరా అయిందని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ వెల్లడించారు. గురువారం శ్రీశైలంకు చేరుకున్న ఆయన దేవస్థానం కార్యలయ భవనంలోని సమావేశ మందిరములో దేవస్థానంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై ఆది కారులతో సమీక్షించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడారు.మే 2022 నుండి ఏప్రిల్ 2023 దాదాపు 11 నెలలపాటు నకిలీ నెయ్యిని సరఫరా చేసారని ఆరోపించారు.ఈ





పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న పట్టాభిరామ్

కాల వ్యవదిలో 11 కోట్ల రూపాయల విలువైన నకిలీ నెయ్యి ఏ బోలేబాబా డైరి అయితే తిరుమల్లో పాపానికి వడిగట్టిందో అదే డైరి నుండి రాజేష్ కార్పోరేషన్ అనే సంస్థ ద్వారా శ్రీశైలదేవస్థానంకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసారని తెలియడం చాల బాధ కలిగిందన్నారు.వైస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ప్రభుత్వం అనాడు హిందూ దేవాలయాలపై చేసిన దాడులు,వారు చేసిన అవినీతి,వారు చేసిన పాపాలు కోట్లాది మంది హిందువుల మనోబావాలు తీవ్రంగా గాయపరుస్తున్నాయని వ్యాక యనించారు.ఒక మతంపట్ల వారు చేసిన దాడి రధాలు తగలబెట్టడం,విగ్రహాలను ద్వంసం చేయడం ఇటువంటి పాపాలకు వడిగట్టడం స్వామివారి ప్రసాదాలకు ఉపయేగించే పధార్దలు కూడా ఇటువంటి పాపాలు చేస్తారా అని అన్నారు.కొంచం కూడా భయం కూడా లేకుండా అక్కడ వేంకటేశ్వరస్వామివారి సన్నిదిలో ఇక్కడేమో శివయ్య సన్నిదిలో ఈ రకమైన పాపాలు చేయడం ఇవని క్షమించరాని పాపాలు స్వామివారు అగ్రహానికి గత ఎన్నికల్లో గురిఅయ్యారన్నారు.శ్రీశైలదేవస్థానంలో జరిగిన నకిలీ నెయ్యి సరఫరా గురించి ట్రస్ట్‌బోర్డు ఉన్నది కనుక వారి పరిదిలో వారు విచారణ జరుపుతారని అన్నారు.ప్రభుత్వ పరంగా చర్యలు కఠినంగా తీసుకుంటుందని చెప్పారు.ఎన్‌డిఏ ప్రభుత్వం,కూటమి ప్రభుత్వం దేశంలోని అన్ని మతాలను గౌరవిస్తూ ఎవరి మనోబావాలు కూడా ఇబ్బంది కలుగకుండా పరిపాలన చేయడం జరుగుతుందని

## రాష్ట్రంలో ఎఫ్‌సిఐకి 14.35 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎఫ్‌సీఐకి 14.35 లక్షల టన్నుల సామర్థం గల గోదాములు ఉన్నట్లు కేంద్ర ఆహారం, ప్రజాపంపిణీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా తెలిపారు.ఇవన్ని కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే ఆహార ధాన్యాల నిల్వల కోసమని తెలిపారు. ఇవికాకుండా ఎఫ్‌సీఐ కేంద్ర గోదాముల కార్పొరేషన్ నుంచి 39.38 లక్షల టన్నుల సామర్థం గల గోదాములను అద్దెకు తీసుకొందని ఆయన వెల్లడించారు. లోక్‌సభలో రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. ఫుడ్ కార్పొరేషన్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి కాకినాడ పరిధిలో 90,132 టన్నులు, రాజమండ్రిలో 1,05,792 టన్నుల సామర్థం ఉన్న గోదాములు ఉన్నట్లు వివరించారు. కేంద్ర గోదాముల కార్పొరేషన్‌కు రాజమండ్రిలో 51,895 టన్నులు, కాకినాడలో 29,943 టన్నుల నిల్వ సామర్థం ఉన్న గోదాములు ఉన్నట్లు చెప్పారు. ఇక ఏపీలో 2,51,753 కిలోమీటర్ల మేర పొడవైన ఓఎఫ్‌సీ నిర్మాణం పూర్తి అయినట్లు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆయన లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు. రాష్ట్రంలో 2,759 గ్రామాలు 4జీ కనెక్షన్ల పరిధిలోకి వచ్చినట్లు వెల్లడించారు.

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం : డిజపి హరీష్‌కుమార్ గుప్తా

### - పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రమాదబీమా చెక్కులను అందించిన డిజిపి





పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రమాదబీమా చెక్కులను అందిస్తున్నడీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో విధుల్లో ఉండగా వివిధ ప్రమాదాల్లో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. బాపట్ల ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ కానిస్టేబుల్ కీర్తి వెంకటరాజు (హెచ్.సీ నం. 1924) కుటుంబానికి రూ.1,11,00,000/చెక్కును బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజ్ లో భాగంగా కీర్తి వెంకటరాజు భార్య పెరుగు నన్నూరమ్మకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అందజేశారు.అదేవిధంగా రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ... ప్రమాదవశాత్తు మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ (జీపీఏఐ)లో భాగంగా ప్రమాదాల్లో మరణించిన పోలీసుల కుటుంబ సభ్యులకు డీజీపీ చెక్కులను అందజేశారు. అనంతపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తూ మరణించిన పోలీస్ కానిస్టేబుల్ ఎ.సతీష్ కుమార్ (పీసీ, నం. 3168) కుటుంబానికి రూ.20.65 లక్షలు. డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వులో విధులు నిర్వరిస్తూ యాక్సిడెంటులో మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఎం. నిరీక్షణ బాబు (పీసీ. నం. 2057) కుటుంబానికి రూ.20.37 లక్షలు.ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.నగేష్ (హెచ్. సీ. నం. 2838)

కుటుంబానికి రూ.20.45 లక్షలు.ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఆఫీసులో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన హోం గార్డ్ ఎస్.కె కాసిం అలా (నం.1187) కుటుంబానికి రూ.10.35 లక్షలు చెక్కులు అందజేశారు.

## తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరం : ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు.కూటమి పక్షాల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్, ఆయన సహచరులపై ధ్వజమెత్తారు. 2022లో వైసీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నివేదిక లడ్డూలో కల్తీ జరుగుతోందని నిర్ధారించినా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివేదికను తొక్కి పెట్టి కల్తీని 2024 వరకూ కొనసాగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరీక్ష చేయించిన ఎన్డీడీబీ ల్యాబ్ లడ్డూ కల్తీపై ఎలాంటి నివేదిక ఇచ్చిందో ఆ తరహా నివేదికే సీఎఫ్టీఆర్ఐ సంస్థ 2022లోనే వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిందని గుర్తు చేశారు. నెయ్యి అని పిలవబడే రసాయన పదార్థం తయారు చేశారు తప్ప నెయ్యే లేదన్నది నివేదికల్లో తేలిందని వెల్లడించారు. 2019లో నెయ్యి కొనుగోలు టెండర్లలో ఉన్న నిబంధనలను వైసీపీ ప్రభుత్వం సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని మంత్రి వివరించారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసే విధానానికి ఊతమిచ్చేలా నిబంధనలు మార్చేశారన్నారు.

నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి టెండర్లలో పాల్గొనే సంస్థలతో ఆర్థిక లావాదేవీల చర్చలు జరిపారని అన్నారు. కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ నాణ్యతపై గత ప్రభుత్వ హయాంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆర్గానిక్ నెయ్యి వల్ల లడ్డూ అలానే ఉంటుందని మభ్యపెట్టారని దుయ్యబట్టారు.

## ఓంకార జ్యోతిర్లింగేశ్వర శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం వెదల్ల చెరువులోని ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ నెల 15వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. 16వతేదీ గంగ గౌరీ సమేత పరశురామ స్వామివారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, నిత్య అన్నదానం కూడా ఏర్పాటు చేస్తున్నామని కమిటీ సభ్యులు కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర స్వామి, సింగంశెట్టి సుబ్బరామయ్య, సురేంద్ర రాజు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 15న తిరుమలలో రుద్రుడికి విశేష అభిషేకాలు



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో తిరుమలక్షేత్ర పాలకుడుగా రుద్రుడు కొలువై పూజలందుకుంటున్నాడు. హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో వరాహస్వామి క్షేత్రప్రాధాన్యత సంప్రదాయం. అయితే శ్రీనివాసుడు కొలువైన చోట రుద్రుడు కూడా క్షేత్ర పాలకుడుగా వెలియడం విశేషం.తిరుమల గోగర్భం సమీపంలో రుద్రుడికి 15వతేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. దేవదేవుని ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు కాలినడకన క్షేత్రపాలక శిల వద్దకు చేరుకుని, విశేష ప్రత్యేక అభిషేకాలు జరిపిస్తారు.

## టిటిడి నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర నేడు బాధ్యతలు



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి** టిటిడి నూతన ఇఒగా నియమితులైన ముద్దాడ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు తిరుపతిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు తదితరులు స్వాగతం పలికారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టిటిడి సేవలు మెరుగుపరచడంపై ఒకింత దృష్టి సారించనున్నారు. నేటి ఉదయం ఆయన తిరుమల ఆలయంలో ఇఒగా బాద్యతలు చేపట్టనున్నారు.

## తెరచుకున్న బంగారు డాలర్ల అమ్మకాల కౌంటర్

### - వారం రోజులు స్థిరంగా ధరలు





**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌలభ్యం కోసం నిర్వహిస్తున్న బంగారు,వెండి డాలర్ల విక్రయాల కౌంటర్ ఎట్టకేలకు తెరచుకుంది. ఇక్కడ మార్కెట్‌లో వాటి ధరలకు అనుగుణంగా భక్తులకు అవసరమైన డాలర్లు అమ్మకాలు చేస్తారు. ఈ మేరకు ధరల్లో తేడాతో కొద్దిరోజులు ఈ కౌంటర్‌ను టిటిడి మూసివేంది. చివరకు గురువారం ఉదయం నుండి కౌంటర్‌ను తెరచి భక్తులకు దేవుని ప్రతిమతో విక్రయించే డాలర్లు అందుబాటులో ఉంచింది. ఈనెల 10వతేదీ వరకు ఒకే ధరపై పలు రకాల డాలర్లు అమ్మకాలు భక్తులకు అందుకునే వెసలుబాటు కలిగింది. 2గ్రాముల బంగారు డాలర్ ధర 30,828 రూపాయలుగా, 5గ్రాముల బంగారు డాలర్ 74,799 రూపాయలు, 10గ్రాముల బంగారుడాలర్ ధర 1,47,852రూపాయలుగా నిర్ణయించి అమ్మకాలు చేస్తున్నారు. అలాగే 5గ్రాముల వెండి డాలర్‌ను 1,648రూపాయలకు, 10గ్రాముల డాలర్ 3,132రూపాయలు, 50గ్రాముల వెండి డాలర్‌ను 15,002రూపాయలకు విక్రయిస్తున్నారు. ఈనెల 10వతేదీ వరకు ఇదే దరలు నిర్ణయించబడింది. శ్రీవారి భక్తులు ఎంతో పవిత్రంగా, భక్తితో కొనుగోలుచేసి ధరించడం సాంప్రదాయం. భక్తులు 50వేల రూపాయలు పైగా విలువైన డాలర్లు కొనుగోలు చేస్తే పాన్‌కార్డును తప్పనిసరిగా (జిరాక్స్ కాఫీ)సమర్పించాల్సి ఉంటుంది.

## లోటుపాట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు

### కపిలేశ్వరస్వామి ఆలయం వద్ద టిటిడి, పోలీసుల పరిశీలన



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభం కానుండటంతో భక్తులకు లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లుకు అధికారులు సిద్ధమయ్యారు. ఆలయం వద్ద భక్తులను అనుమతించే విషయం, క్యూలైన్లు, వాహన సేవల సమయంలో ఊరేగింపు, క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్‌తో కలసి అధికారులు ఏర్పాట్లపై సూచనలు చేశారు. 8వతేదీ నుండి ప్రారంభంకానున్న బ్రహ్మోత్సవాల్లో ఆలయంలోపల భద్రతపై కూడా పరిశీలన చేసి సూచనలచ్చారు.

## ట్రయల్‌కోర్టు ఆదేశాలు కొనసాగించండి

**విజయవాడ,ఫిబ్రవరి,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఆదేశాలను కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. నెల రోజుల్లో పూర్తి చేయాలన్న సీబీఐ కోర్టు ఉత్తర్వును సవరించి సాధ్యమైనంత త్వరగా దర్యాప్తును పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తు సమయంలో ఇంకా ఎవరినైనా పిలవాల్సి వస్తే దానికి ఎలాంటి అడ్డంకులు లేవని జస్టిస్ ఎంఎం సుందరేశ్ స్పష్టం చేశారు. ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో ఆ విషయం స్పష్టంగా ఉన్నందున యథాతథంగా దర్యాప్తు కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించాలా? అక్కర్లేదా? అన్నది సీబీఐ స్పష్టంగా చెప్పాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఈ కేసులో సీబీఐ అస్పష్టంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించింది. ఇప్పటికైనా స్పష్టంగా ఏం కావాలో చెబితే దాని ప్రకారం ముందుకెళ్తామని తెలిపింది. అదే క్రమంలో సుప్రీం కోర్టు తాజాగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం డిసెంబర్ 10న వెలు వరించిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీత దాఖలు చేసిన వ్యాజ్యకాలీన దర ఖాస్తుపై సుప్రీం కోర్టు 2026 జనవరి 20 విచారణ జరిపింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్ కే సింగ్ ధర్మాసనం ముం దుకు సునీత దంఖాస్తు విచారణకు వచ్చింది. తన తండ్రి హత్య కేసులో విస్తృత కుట్ర కోణాన్ని వెలికి తీసే వరకూ సీబీఐ దర్యాప్తు జరిపేలా ఆదేశించాలని కోరి నా కేవలం కిరణ్ యాదవ్, అర్జున్ రెడ్డి అనే ఇద్దరి పాత్రపైనే దర్యాప్తునకు అను మతిస్తూ సీబీఐ ప్రత్యేక న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును సునీత సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టులో ఈ వ్యాజ్యంపై విచారణ సందర్భంగా సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. తాము అడగని అంశాలను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరించిందని కోర్టుకు వివరించారు. రూ. 4 కోట్లు మనీ ట్రయల్‌పై దర్యాప్తు అనవసరంగా జరిగిందని దానిపై లోతుగా పరిశీలించాలని కోరారు.

**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X@SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**నెం. : B/C. 79/Catg./E-Auction/2023 తేది: 30.01.2026**

PUB/1884

ఇ-వేలం ప్రకటన నం: Catg-1-2026 మరియు Catg-MPS-WVM-01-2026. తేది: 30.01.2026

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ విజయవాడ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు విజయవాడ డివిజన్‌లో వివిధ స్టేషన్‌ల వద్ద వాటర్ వెండింగ్ మెషీన్ (WVM) మరియు మల్టీపర్పస్ కొట్లు యొక్క స్థాపన మరియు నిర్వహణ కొరకు IREPS www.ireps.gov.in యొక్క ఇ-వేలం నమూనా ద్వారా కేటరింగ్ సర్వీస్‌ల యొక్క ఏర్పాటుకు ఆహార మరియు కేటరింగ్ సర్వీస్ సమకూర్చే వారిని ఆహ్వానిస్తున్నారు.

ఇ-వేలం షెడ్యూల్ ఈ క్రింద వివరించబడుతోంది. IREPS వెబ్ సైట్‌లో వేలంలో ఆఫర్ చేయబడిన అస్సెట్స్ చూడవచ్చును.

| క్ర. సం. | కాంట్రాక్ట్ యొక్క రకం | వేలంలో ఆఫర్‌చేయబడిన లాట్స్ యొక్క సంఖ్య | వేలం షెడ్యూల్ తేదీ మరియు తెరచు సమయం |
|---|---|---|---|
| 1 | కేటరింగ్ | OGL, TUNI, NRP, YLM and PVD | 16.02.2026 11.00గం॥ వద్ద |
| 2 | మల్టీపర్పస్ దుకాణాలు (MPS) | NLR, KVZ, ANV and CLX | 16.02.2026 15.00గం॥ వద్ద |
| 3 | వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs) | WVMs under cluster BVRM | |

1. ఇ-వేలాలలో పాల్గొనటానికి డిజిటల్ సిగ్నేచర్ పొందటం బిడ్డర్ యొక్క బాధ్యత.
2. బిడ్డర్‌కు SBIలో కరెంట్ ఆకౌంట్ ఉండాలి మరియు అది IREPSలో ఇ-వేలం లీజింగ్ మోడ్యూల్‌తో లింక్ అయివుండాలి.
3. ఇ-వేలంలో పాల్గొనటానికి ఒన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్-రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలి. అందువలన భారతీయ రైల్వేల యొక్క ఏ డివిజన్ యొక్క ఏ వేలంలో పాల్గొనటం కొరకు భౌగోళిక ఆంక్షలు ఉండవు.
4. IREPS అప్లికేషన్ www.ireps.gov.inలో ఇ-వేలం లీజింగ్ నమూనాలో పైన పేర్కొన్న ఇ-వేలం తేదీలపై టైమ్ స్లాట్స్ అందుబాటులో ఉన్నాయి. దయచేసి వాటిని గమనించి ఆ ప్రకారం వేలంలో పాల్గొనండి.

ఇ-వేలంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఎటువంటి అవరోధం అయినా రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు బాధ్యత కలిగివుండదు. ఇ-వేలం విధానాన్ని అర్థం చేసుకోవటానికి బిడ్డర్‌లు, IREPS అప్లికేషన్ యొక్క హోమ్ పేజ్ యొక్క ఎడమవైపు నేవిగేషన్ బార్‌లో అందుబాటులో ఉన్న లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మేన్యువల్ గుండా వెళ్ళవలసినదిగా సూచిస్తూ అవిధంగా పాల్గొనవలసినదిగా బిడ్డర్‌లను కోరటమైనది.

A2386 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.

6-2P g7exHMNWJQE.qxd:6-2P g7exHMNWJQE.qxd 1/2/02 7:04 AM Page 1



# అధిక ధరలు - అక్రమ బెల్టుషాపులు

## ఎం ఆర్ పి పై పది అదనం, చోద్యం చూస్తున్న అధికారులు

**గరివిడి (విజయనగరం జిల్లా ) ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మద్యం దుకాణాల్లో అధిక ధరలు, ఆపై అక్రమ బెల్టు షాపులు నిర్వహణ యథేచ్ఛగా సాగుతోంది. అడుగడుగునా బెల్టు షాపులు, సందు సందుల్లో అక్రమ మద్యం దుకాణాలు సాక్షాత్కరిస్తూనే ఉన్నాయి. లైసెన్స్‌డ్ షాపులు కంటే అధిక ధరలుకి మద్యం అమ్మకాలు ఆయా బెల్టు షాపుల్లో సాగుతున్నాయన్న ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా మద్యం షాపుల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పై అనేకఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బాటిల్ పై ఎం ఆర్ పి కంటే పది రూపాయలు అదనంగా అమ్మకాలు సాగిస్తున్నా అధికారులు కిమ్మనక పోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేతల అండదండలు, ఆమ్యామ్యాలకు అలవాటు పడి అధికారులు బెల్టు షాపులు నియంత్రిం చేందుకు ముందుకు వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని చోట్లా బెల్టు షాపులు యథేచ్ఛగా నడుస్తునే ఉన్నాయి. మద్యం షాపుల నుండే మద్యం ఆయా బెల్టుషాపులు కి యథేచ్ఛగా రవాణా జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు మిన్నకుండి పోతుండటంతో అధికారులు, షాపు యజమానులు ఒక్కటై ఈ అక్రమానికి పాల్పడు తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. .కాసులకు కక్కుర్తి పడి అధికారులు మోనం వహిస్తున్నారని ఆక్షేపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. అన్ని ప్రాంతాల్లోనూ, ఆయా షాపు యజమానులు తమకు అనుకున్నంత వ్యాపారం జరగడం కోసం బెల్టుషాపులు కి మద్యం అమ్మకాలు చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే షాపుల నిర్వహణ భారం పెరిగిందని, నష్టాల్లో షాపుల నడుస్తున్నాయని, లాభాల కోసం ఎం ఆర్ పి కంటే కొంత పెంచక తప్పదని షాపు యజమానులుపేర్కొంటూ అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని సిబ్బంది పేర్కొంటున్నారు. మద్యం షాపు యజమానులు అంతా సిండికేట్ గా ఏర్పడి అన్ని షాపుల్లో ను ఒకే మద్యం పాలసీ నడిపిస్తూ మద్యం ప్రియులను పిండేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అన్ని చోట్లా ఇదే విధానం ,అవే అదనపు ధరలు, అనుమతులు లేని బెల్టుషాపులు నిర్వహణ నిత్యకృత్యమైందన్నది జగద్విదితం. ఆయా బెల్టుషాపుల్లో అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేయడం తో పేద మద్యం వ్యసనపరుల నుండి పైసలు గుంజే ప్రయత్నం జరుగుతుందని చెప్పక తప్పదు. అక్రమ బెల్టు షాపులు నిర్వహిస్తే సహించేది లేదు, అటువంటి వారిపై చర్యలు తప్పవు, లైసెన్స్ రద్దు చేస్తామనే నేతలు ప్రకటనలు వట్టి బూటకమన్నది క్షేత్ర స్థాయిలో పరిస్థితి చూస్తే ఇట్టే ద్యోతకమవుతోంది. అలాగే మద్యం బాటిల్ పై ఉన్న ధరలు కంటే పది రూపాయలు అధిక ధరలకు మద్యం అమ్మకాలు నిరాటంకంగా జరుగుతున్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోక పోవడం గర్హనీయం. ఎం ఆర్ .పి ధరలకు మద్యం అమ్మకాలు జరపాలన్న నిబంధన తుంగ లోకి తొక్కినా అధికారులు కిమ్మనక పోవడం లో ఆంతర్యమేమిటో అని మద్యం ప్రియులనుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్టు షాపులు నియంత్రణ కు ప్రయత్నిస్తారని ,ఎం ఆర్ పి ధరలకు మద్యం అమ్మకాలు జరిపిస్తారని మద్యం కొనుగోలు దారులు ఆశిస్తూ ఉన్నారు.



# అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దుతాం!

## - భూగర్భ జలాల పెంపు - ఉపాధి అవకాశం

## - తుడ చైర్మెన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తిరుపతి రూరల్ మండలంలోని అవిలాల చెరువును హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో తిరుపతి ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దుతామని తుడ చైర్మెన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా అవిలాల చెఱువును తిరుపతి టాంక్యబండ్ తరహాలో తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. గురువారం తుడ వైస్ చైర్మెన్ ఆర్.గోవిందరావుతో కలిసి అవిలాల చెఱువును క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తుడ చైర్మెన్ మాట్లాడుతూ తిరుపతిని కేవలం స్మార్ట్‌సిటీగానే కాకుండా ఆహ్లాదకరమైన, పర్యావరణహిత నగరంగా అభివృద్ధి చేయడమే కూటమి ధ్యేయమన్నారు. అవిలాల చెఱువు అభివృద్ధి తుడ చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటని పేర్కొన్నారు. పేరూరు చెఱువు నుండి సప్లై ఛానల్స్ ద్వారా మంచినీటిని అవిలాల చెఱువుకు అనుసంధానించే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అవిలాల చెఱువు చుట్టూ రివిట్‌మెంట్ బండ్ (గట్టు) బలోపేతం, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వంటి కీలక పనులను పరిశీలించారు. పర్యాటకులను ఆకర్షించేలా చెఱువును పరిసరాల్లో భారీగా మొక్కలు నాటి గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయాలని సూచించారు. పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా, ప్రజల ఆరోగ్యానికి దోహదపడేలా ఓపెన్ జిమ్ ఏర్పాటుపై చర్చించారు. చెఱువులోకి మురుగునీరు రాకుండా డైవర్షన్ ఛానల్ నిర్మాణం చేపట్టాలని, రాత్రివేళ సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సోలార్ విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవిలాల చెఱువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తే దాదాపు 1000మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చైర్మెన్ ఆశాభావం వ్యక్తం చేశారు. తుడ వైస్ చైర్మెన్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ అవిలాల చెఱువు అభివృద్ధి పర్యవేక్షణకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీటి కాలుష్యం జరగకుండా అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిష్యత్‌లో చెరువులో బోటింగ్ సౌకర్యం కల్పించే దిశగా కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. పనుల నాణ్యత విషయంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతిరూరల్ తహశీల్ధార్ జనార్ధన్‌రాజు, తుడ ఎస్.ఇ. రవీంద్రయ్య, హార్టికల్చర్ అధికారి మాలతి, ఎంపిడిఓ దయాసాగర్, సర్వేయర్లు పాల్గొన్నారు.



రాజధానిలో నిర్మాణాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

## రాజధానిలో పలు ప్రాజెక్ట్‌ల నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

**విజయవాడ ఫిబ్రవరి5 ప్రభాతవార్త ప్రతినిధి:** సీడ్ యాక్సిస్ రోడ్డును ఓల్డ్ హైవేకు కలిపే స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి. గుంటూరు ఛానల్‌పై సీడ్ యాక్సిస్ రోడ్డుకు అనుసంధానించే బ్రిడ్జి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు బ్రిడ్జిల పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ పశ్చిమ బైపాస్ నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించించారు. ఇప్పటికే వెస్ట్ బైపాస్ పై ఒకవైపు వాహనాలకు అనుమతిచ్చినట్లు ఎస్ హెచ్ అధికారులు ఆయనకు వివరించారు.

# కాణిపాకంలో ఘనంగా సంకటహార గణపతివ్రతం

**కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో బుధవారం సంకటహార గణపతివ్రతంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహిస్తుంటారు. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో బుధవారం చతుర్థి వ్రతంను ఉదయం, సాయంత్రం వేళల్లో మూడు దఫాలుగా అర్చకులు నిర్వహించారు. గత నెల వరకు ఉదయం 9 గంటలకు, సాయంత్రం 5 గంటలకు రెండు దఫాలుగా వ్రతంను నిర్వహిస్తుండేవారు. అయితే ఈవ్రతంకు భక్తుల నుండి విశేష స్పందన లభించడంతో ఉదయం 9, 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు వ్రతాన్ని నిర్వహించాలన్న పాలకమండలి నిర్ణయం మేరకు బుధవారం మూడు దఫాలుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం ప్రధాన ఆలయం నుండి అలంకరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ స్థానిక ఆస్థాన మండపంకు తీసుకువచ్చి వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ వేదపండితులు సంకష్ట చతుర్థి వ్రతం మహాత్యాన్ని గురి ంచి వివరించారు. ఈవ్రతంను ఆచరించడం వల్ల భక్తులకు ఈతిబాధలు, కష్టాలు తొలగి అనుకున్న కోరికలు నెరవేరి అంతా శుభం కలుగుతుందని పురాణాలు స్పష్టం చేస్తున్నాయని వేదపండితులు పేర్కొన్నారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరపున తీర్థప్రసాదములను అందజేశారు. పవిత్రమైన సంకటహార చతుర్థి వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆస్థాన మండపం కిక్కిరిసింది. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ పెంచల కిషోర్ ఏఈఓ రవీంద్రబాబు, చిత్తూరు ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, ఆలయ అర్చకులు వేదపండితులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# దళిత యువకుడి మృతిపై న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడి తండ్రి ఆత్మహత్యాయత్నం

## - సుమంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్ ఎదుట ఓ దళిత యువకుడి మృతిపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి తండ్రి గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సదకుప్పం గ్రామ సమీపంలోని ఓ మామిడితోటలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మనోజ్(24) మృతి చెందడంతో ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబసభ్యులు దళితులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట మధ్యాహ్నం నుండి రాత్రి వరకు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుడి తండ్రి సుబ్రమణ్యం ఓ దశలో న్యాయం కోసం ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించాడు. సత్వరం స్పందించిన కుటుంబసభ్యులు, పోలీసులు ఆత్మహత్యాయత్నంను అడ్డుకున్నారు. ఈ సంఘటనపై భారీ ఎత్తున పోలీసులు మొహరించి ఆందోళనకారులను నచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం శూన్యం అయ్యింది. అధిక సంఖ్యలో దళితులు, మృతుడి బంధువులు, సన్నిహితులు పోలీస్ స్టేషన్‌పైకి దూసుకురావడానికి ప్రయత్నించారు. మృతుడి బంధువులకు నచ్చజెప్పడానికి మండల టిడిపి నాయకులు ప్రయత్నించినా ఫలించలేదు. వివరాలిలా వున్నాయి. సదకుప్పం గ్రామానికి చెందిన సుమంత్‌రెడ్డి తన ట్రాక్టర్ ద్వారా మామిడి తోటకు పురుగుల మందు కూలీలతో పిచికారి చేయించేవాడు. బుధవారం పురుగుల మందు పిచికారి చేయడానికి సదకుప్పం దళితవాడకు చెందిన మనోజ్, జానకిరామ్, రామ్‌చరణ్, రాజాసింహాలను కూలీలుగా తీసుకెళ్ళాడు. మధ్యాహ్నం వరకు మామిడ తోటలో మందు పిచికారి చేసిన కూలీలు భోజనం కోసం ఇంటికి వెళ్ళారు. తిరిగి మందు పిచికారి చేయడానికి తోటలోకి రాగా మనోజ్‌పై జానకిరామ్, రామ్‌చరణ్, రాజసింహాలు దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన మనోజ్‌ను చికిత్స నిమిత్తం అరగొంగ అపోలో ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతి చెందాడు. ఘర్షణ పడిన విషయంను సుమంత్‌రెడ్డి మనోజ్ తల్లిదండ్రులకు తెలియపరచగా మీ పిల్లవాడు మూర్ఛతో కింద పడ్డాడని చెప్పాడు. మీ మనోజ్‌కు ఎలాంటి అపాయం లేదని కుటుంబసభ్యులకు సుమంత్‌రెడ్డి ఫోన్ ద్వారా తెలిపాడు. చివరికి కూలీలు ఘర్షణ పడటంతోనే మనోజ్ మృతి చెందాడు. ఈ విషయంను తమకు తెలియపరచకుండా మూర్ఛ వచ్చిందని సుమంత్ అపద్ధం చెప్పాడని బాధితులు ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులు సుమంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మృతుడి కుటుంబీకులు పట్టువీడకుండా రోడ్డుపైనే బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఒక దశలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ పోలీస్ స్టేషన్ చేరుకుని మృతుడి కుటుంబీకులు, ఆందోళన కారులతో చర్చించారు. మీరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ వారు పట్టించుకోలేదు.

# తక్కువ ధరకు బంగారమంటూ ఆశ చూపించి. తెలివిగా రూ.20.25 లక్షలు రాబట్టుకుని ఉడాయించిన కేటుగాళ్లు

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** బంగారం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారిని అతి తక్కువ ధరకు తమ వద్ద బంగారు ఇస్తామని నమ్మించి మోసగించి ముందస్తుగానే డబ్బు తెప్పించి కొందరు ప్రబుద్దులు ఉడాయిస్తున్నారు. తమ దగ్గర బంగారు నాణేలు ఉన్నాయని నమ్మించి వాటిని ఇస్తామని చెప్పి రూ.20.25 లక్షల వరకు కొట్టేసిన ఘటన కృష్ణాజిల్లా పెనమలూరు శివారులో చోటు చేసుకుంది. పెనమలూరు నియోజకవర్గంలో తక్కువ ధరకు బంగారు నాణేలు అంటూ ఆశచూపి 20.25 లక్షలకు కేటుగాళ్ల టోకరా వేశారు. ప్రస్తుతం ఈ బంగారు నాణాల బురిడీ వ్యవహారం నరసరావుపేటలో హాట్ టాపిక్ గా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నరసరావుపేటకు చెందిన తిరుపతిరెడ్డి విజయవాడలో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. పెనమలూరులో తనకు తెలిసిన వ్యక్తి వద్ద బిల్లులు లేని బంగారు నాణేలు ఉన్నాయని తిరుపతిరెడ్డికి బంధువు నరసింహా రెడ్డి తెలిపాడు. అవి అతనికి ఇస్తానని పేర్కొంటూ శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని తిరుపతిరెడ్డికి నరసింహా రెడ్డి పరిచయం చేశాడు. అలా శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డికి పరిచయమయ్యాడు. తరువాత వీడియో కాల్ ద్వారా సదరు వ్యక్తిని బాధితుడు తిరుపతిరెడ్డి సంప్రదించారు. వీడియో కాల్ చేయగా అతని వద్ద ఉన్న కొన్ని బంగారు నాణేలను ఆయన చూపించాడు. దీంతో అవి కొనుగోలు చేసేందుకు తిరుపతిరెడ్డి అంగీకరించారు. దాదాపు 20 గ్రాములున్న 17 నాణేలు రూ.37.40 లక్షల వరకు ఉంటాయని శ్రీనివాసరెడ్డి తెలిపాడు. తన వద్ద రూ. 20.50లక్షలు మాత్రమే ఉన్నట్లు తిరుపతిరెడ్డి, అతడి బంధువు మల్లారెడ్డి చెప్పారు. నగదు తీసుకుని పెనమలూరు శివారు గంగూరులో ఉన్న డీమార్ట్ వద్దకు రమ్మని, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డికి కేటుగాళ్లు సూచించారు. వారు చెప్పిన విధంగానే ఈనెల 2వ తేదీన రూ. 20.50 లక్షల నగదు తీసుకుని పెనమలూరు డీమార్ట్ వద్దకు బాధితులు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తి ఆ ప్రాంతానికి వచ్చి రోడ్డు అవతల వైపు ఉన్న కారులో నాణేలు ఉన్నాయని చెప్పాడు. నగదు బ్యాగ్ తనకు ఇచ్చి కారు వద్దకు వెళ్లాలని ఆ వ్యక్తి తిరుపతిరెడ్డి, మల్లారెడ్డికి సూచించాడు. బ్యాగ్ ఇచ్చిన అనంతరం తిరుపతిరెడ్డి కారు ఎక్కేలోపే శ్రీనివాసరెడ్డితో పాటు మరో వ్యక్తి ఒక్కసారిగా అక్కడినుంచి చాకచక్యంగా వెళ్ళిపోయారు. ఈ క్రమంలో తిరుపతిరెడ్డి కారు డోర్‌ను గట్టిగా పట్టుకోవడంతో ఆయనకు గాయాలయ్యాయి. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# శాస్త్రోక్తంగా సంకష్టహార చతుర్థి పూజలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ అమ్మవారి ఆలయంలో గురువారం సంకటహార చతుర్థి సందర్భంగా శ్రీ గణేష్ మహారాజ్‌కి ఆగమ శాస్త్రానుసారం గణపతి హోమం, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. దేవస్థానం వైదికకమిటీ సభ్యులు పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు.

- నిత్యాన్నదాన పథక విరాళాలు :

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ వారికి నిత్య అన్నదాన పథకం నిమిత్తం విజయవాడ వాస్తవ్యులు వై వెంకటస్వామి, శ్రీలక్ష్మి ్మ, యోషిత్ కుటుంబ సభ్యులు రు.1,00,116 విరాళం, పెనమలూరుకు చెందిన శ్రీలక్ష్మి ్మ నిత్య అన్నదాన పథకం నిమిత్తం రూ. 1,01,116విరాళం, ఏలూరు నివాసి ఇ గణేష్ మరియు కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన పథకానికి రూ. 1లక్షవిరాళం అందించారు.

- దుర్గమ్మ సేవలో నీతి ఆయోగ్ సిఈవో :-

నీతి ఆయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను గురువారం దర్శించుకున్నారు. ఆయన వెంట ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ ్మ షా ఉన్నారు.

నీతి అయోగ్ సిఈవోకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



నీతి అయోగ్ సిఈవోకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# దేశంలోని పునరుత్పాదక ఇంధన శక్తి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

## - ప్రధానంగా ప్రైవేట్ రంగంలో 2035 నాటికి 5-6 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టి లక్ష్యం

## - ప్రతి వినియోగదారునికి చవకైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా

### - దేశంలోని టాప్ 3 పునరుత్పాదక ఇంధన కేంద్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ : ఆయోగ్ సిఇఒ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం

విజయవాడ ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోని టాప్ 3 పునరుత్పాదక ఇంధన కేంద్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం చెందనుంది. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ని గురువారం ఎపి సచివాలయంలో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఎర్నర్జీ ట్రాన్సిషన్ బ్లూప్రింట్ ముసాయిదాను అందజేశారు. ఈ బ్లూప్రింట్ ద్వారా రాష్ట్రాన్ని భారతదేశంలోని ప్రధాన మూడు పునరుత్పాదక ఇంధన కేంద్రాలలో ఒకటిగా అభివృద్ధి చేయడానికి స్పష్టమైన దిశానిర్దేశాన్ని నితి ఆయోగ్ రూపొందించింది. రాష్ట్రంలోని వినియోగదారులందరికీ విశ్వసనీయమైన, చవకైన, శుభ్రమైన విద్యుత్ అందించడమే దీని ప్రధాన లక్ష ్యం. ఈ వేదిక కింద, నితి ఆయోగ్‌తో భాగస్వామ్యంగా రూపుదిద్దుకుంది. ఇది "స్వర్ణ ఆంధ్ర విజన్" మరియు దీర్ఘకాలిక పారిశ్రామిక అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా, 2035 నాటికి రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సుస్థిరత, సమర్థత, మరియు శుభ్రమైన ఇంధన వినియోగ దిశగా మారుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థంలో 47 శాతం పునరుత్పాదక ఇంధనాల నుంచే వస్తోంది. 2035 నాటికి రాష్ట్ర అవసరాల కోసం 35 జిగావాట్ సోలార్, 12 జిగావాట్ విండ్, 55-60 గిగావాట్ అవర్ ఎనర్జీ స్టోరేజ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికలో పేర్కొనబడింది. అదనంగా, దేశవ్యాప్త ఎగుమతుల కోసం 30 జిగావాట్ సోలార్, 25-30 జిగావాట్ విండ్, 10-12 జిగావాట్ పంప్‌డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు ప్రతిపాదించబడ్డాయి. నితి ఆయోగ్ అంచనా ప్రకారం, 2035 నాటికి విద్యుత్ కొనుగోలు ఖర్చు యూనిట్‌కు రూ. 3.90-4.00 వరకు తగ్గే అవకాశం ఉంది. సరఫరా వ్యయాన్ని యూనిట్‌కు రూ. 6.00 లోపుగా తగ్గించడం లక్ష ్యంగా పెట్టుకున్నారు. దీని వల్ల గృహ వినియోగదారులు, రైతులు, మరియు పరిశ్రమలు గణనీయంగా లబ్ధి పొందుతాయని అధికారులు తెలిపారు. రాష్ట్ర ఎర్నర్జీ ట్రాన్సిషన్ కోసం రూ. 3.30-3.40 లక్షల కోట్లు పెట్టుబడి అవసరం కాగా, అదనంగా దేశవ్యాప్త పునరుత్పాదక ఇంధన ఎగుమతి హబ్ నిర్మాణానికి రూ. 4.00-4.20 లక్షల కోట్ల పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పెట్టుబడుల్లో 90 శాతం ప్రైవేట్ రంగం నుండే వచ్చే అవకాశం ఉండగా, వీటి ద్వారా రాష్ట్రంలోనే 5-6 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని అంచనా.



ఏపీ సీఎస్ కె.విజయానంద్, నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం

మౌలిక వసతుల అభివృద్ధి మరియు రంగ సంస్కరణల భాగంగా, ట్రాన్స్మిషన్ రంగంలో 2035 నాటికి రూ. 65,000-70,000 కోట్ల పెట్టుబడులు ప్రతిపాదించబడ్డాయి. గ్రీన్ ఎనర్జీ కారిడార్, బి.ఓ.టి సబ్‌స్టేషన్లు, బీజుదీది కారిడార్‌లు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించి ట్రాన్స్మిషన్ నెట్వర్కును ఆధునీకరించనున్నారు. అలాగే, డిస్ట్రిబ్యూషన్ రంగంలో రూ. 40,000 కోట్ల పెట్టుబడితో నెట్వర్కులను బలోపేతం చేయడం, నష్టాలను తగ్గించడం, సరఫరా విశ్వసనీయతను మెరుగుపరచడం, మరియు లాభదాయకత వైపు మార్పులు తీసుకురావడం లక్ష ్యంగా పెట్టుకున్నారు. రైతు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగంలో డిస్ట్రిబ్యూటెడ్ సోలార్ ప్రాజెక్టులను విస్తరించడం ద్వారా పగటి వేళల్లో స్థిరమైన విద్యుత్ సరఫరా కల్పించి, సబ్సిడీ భారాన్ని తగ్గించడమే ఉద్దేశ్యం.

ఈ బ్లూప్రింట్ మార్చి 2026 ప్రారంభంలో తుది రూపం దాల్చి, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని కేంద్ర స్టీరింగ్ కమిటీకి సమర్పించబడుతుంది. మార్చి మధ్య నాటికి అమలు ప్రారంభమవుతుందని, అమలును పర్యవేక్షి ంచడానికి ప్రత్యేక ఎర్నర్జీ వార్ రూమ్ ఏర్పాటు చేయబడుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమ పురోగతిని అంచనా వేసేందుకు ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించబడతాయి.

నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ మరియు నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో ప్రారంభించబడిన జాతీయ కార్యక్రమం. రాష్ట్రాలకు శుభ్రమైన ఇంధన మార్పు ప్రణాళికలను రూపొందించడం, వాటి అమలుకు మద్దతు ఇవ్వడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

## ఆలిండియా జాక్టో అధ్వర్యంలో టెట్ మినహాయింపు కోసం

# జంతర్ మంతర్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా

### సంఘీభావం తెలిపిన ఎంపిలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు గురు వారం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర భారీ ధర్నాను చేపట్టారు. ధర్నాకు పార్లమెంటు సభ్యులు సైతం సంఘీభావం ప్రకటించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు నెలకొన్న ఆందోళనకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, విద్యా హక్కు చట్టం-2010 లోని సెక్షన్ 23 సవరించాలని కోరుతూ ఆల్ ఇండియా జాక్టో పక్షాన దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ధర్నాకు ఆల్ ఇండియా జాక్ స్టీరింగ్ కమిటీ సభ్యులు సిఎస్ భార్తి, చావరవి, కత్తి నరసింహారెడ్డి, సదానంద గౌడ్‌లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.



ధర్నాకి వేలాది మంది ఉపాధ్యాయుల నినాదాలతో జంతర్ మంతర్ హోరెత్తింది. ఈ ధర్నా శిబిరానికి కేరళ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిటీష్, శివ దాసన్, తమిళనాడు నుండి సెల్వరాజ్, కర్ణాటక నుండి కుమార్ నాయక్, బీహార్ నుండి రాజారామ్ సింగ్, సిపిఐ నాయకులు కె నారాయణ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు బి. వెంకట్, ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు అమియ కుమార్‌తోపాటు వివిధ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సీనియర్ ఉపాధ్యాయులను పరీక్షల పేరుతో ఆందోళన గురి చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని చట్టాన్ని సవరిం చాలని, అందుకోసం పార్లమెంటులో ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతామని భరోసాను ఇచ్చారు.

# రాష్ట్రంలో పెరగనున్న భూముల ధరలు!

### రిజిస్ట్రేషన్ల అధికారులు అధ్యయనం

### సమీకృత రిజిస్ట్రారు కార్యాలయాలు

### రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూముల ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. భూముల మార్కెట్ విలువ సవరణపై అధ్యయనం చేసేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గత యేడాది హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఉన్న భూముల విలువ సవరణపై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆ తర్వాత తెలంగాణ వ్యాప్తంగా సవరణ చేపట్టాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ మేరకు భూముల మార్కెట్ పెంపుపై ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. అయితే ప్రభుత్వం నుంచి ఆమోదం మాత్రం రాలేదు. ఈ క్రమంలో ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. జీహెచ్‌ఎంసీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని 12 జోన్లుగా విభజించింది. వాటిలో 60 సర్కిళ్లు, 300 డివిజన్లు ఏర్పాటు చేసింది. ఈ మార్పులను అనుసరించి ఆయా సర్కిళ్ల వారీగా భూముల వాస్తవిక విలువపై ఒక నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు సూచించినట్లు తెలిసింది. మరోవైపు రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి చాలాకాలంగా ఎలాంటి మార్పులు చేపట్టలేదు. ప్రస్తుతం కోర్ అర్బన్ మార్పుల కార ణంగా వీటికి సంబంధించి కూడా సంస్కరణలు చేపట్టే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రాబడి అధికంగా ఉండే ప్రాంతాలను కలుపుతూ కొత్తగా రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటుచేసే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇక రాష్ట్ర సర్కార్ రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకతను పెంచడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం.

# లోక్‌సభలో ఎడతెగని రగడ



### ట్రేడ్ డీల్‌పై చర్చకు విపక్షాల పట్టు
### ప్లకార్డులతో నిరసన, స్పీకర్ ఆగ్రహం, వాయిదా
### ప్రధాని మోడీపై దాడికి కాంగ్రెస్ ఎంపిల కుట్ర?
### అందుకే సభకు రావద్దని ప్రధానికి చెప్పా: ఓం బిర్లా
### ప్రధాని ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం
### స్పీకర్ ఆరోపణలను తోసిపుచ్చిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** లోక్‌సభలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే గురువారం కూడా సభ ముగిసింది. ఉదయం సభ ప్రారంభం కాగానే, భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చకు అవకాశమివ్వాలని ప్రతిపక్ష సభ్యులు అందోళనకు దిగారు. నరేంద్ర –సరెండర్ అంటూ ప్లకార్డులు చేతబూని నినాదాలిచ్చారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ కొనసాగించాలని విపక్ష సభ్యులకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను వాయిదా వేశారు. మళ్లీ పున: ప్రారంభమైనప్పటికీ సభలో పరిస్థితి మారలేదు. ఈ సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ప్రధాని కుర్చీ సమీపంలో ఒక అనుచిత సంఘటన జరగవచ్చనే సమాచారం ఉన్నందున, సభలో గందరగోళం నెలకొనే ఆందోళనల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీని సభకు హాజరుకావద్దని తాను సలహా ఇచ్చానని తెలిపారు. లోక్‌సభలో మాట్లాడుతూ బిర్లా, "అత్యంత విచారంతో తాను సభకు తెలియజేయాలనుకుంటున్నాను, నిన్న లోక్‌సభ ఛాంబర్‌లో కొందరు ఎంపీలు ప్రవర్తించిన తీరు దారుణం. లోక్‌సభ చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు. మన పార్లమెంటరీ ఛాంబర్‌లో స్పీకర్‌కు గౌరవప్రదమైన స్థానం ఉంది, ఈ విషయం రాజ్యాంగంలో కూడా పేర్కొనబడింది. పార్లమెంటులో అభిప్రాయ భేదాలు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి, కానీ ఇంతకు ముందు ఇలాంటి ప్రవర్తన చూడలేదు" అని అన్నారు. "ప్రతిపక్ష నాయకులు చేసినది పార్లమెంటరీ కార్యకలాపాలకు తగినది కాదు. ఇది ఒక నల్ల మచ్చలాంటిదని తాను చెబుతాను. పార్లమెంటు సజావుగా నడవడానికి మనమందరం సహాయం చేయాలి," అని బిర్లా అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, సభా నాయకుడు సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ ఎంపీలు అనుచిత పరిస్థితిని సృష్టించవచ్చని తనకు సమాచారం అందిందని స్పీకర్ చెప్పారు. సభా నాయకుడు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పుడు, కొందరు కాంగ్రెస్ ఎంపీలు ఏదైనా అనుచితమైన పని చేయవచ్చని నాకు సమాచారం అందింది. పార్లమెంటులో తాను ఇలాంటివి కూడా చూశాను' అని ఆయన అన్నారు. ఒకవేళ అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను తీవ్రంగా దెబ్బతీసేదని బిర్లా అన్నారు. "ఒకవేళ అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను ఛిన్నాభిన్నం చేసేది. కాబట్టి, అలాంటి పరిస్థితిని నివారించడానికి, నిన్న సభకు రావద్దని తాను ప్రధానమంత్రిని కోరాను. స్పీకర్‌గా, పార్లమెంటు మర్యాదను కాపాడటం నా బాధ్యత," అని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా, బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రతిపక్షాలు వరుసగా నాలుగో రోజు కూడా నిరసనలు కొనసాగించడంతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంప్రదాయ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ గురువారం ఆమోదించింది. అయితే, ఈపరిణామం పూర్తిగా అసాధారణమైనది కాదు. 2004లో, అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కూడా ప్రతిపక్షాల అంతరాయాల కారణంగా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం ఇవ్వకుండా ఆమోదించారు. గురువారం కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఆమోదం పొందినప్పుడు ప్రధానమంత్రి మోడీ లోక్‌సభలో లేరు. సభను శుక్రవారానికి వాయిదా పడింది.

**ఆరోపణలు నిరాధారమైనవి:కాంగ్రెస్**

లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ప్రతిపక్ష ఎంపీలు బెదిరించారని లేదా అడ్డుకోవడానికి ప్రయత్నించారని వచ్చిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు గురువారం తోసిపుచ్చారు, "ప్రణాళికాబద్ధమైన" సంఘటన జరిగిందనే వాదనలు అబద్ధమని, పార్లమెంటు కార్యకలాపాల్లో అంతరాయాల నుండి దృష్టిని మళ్లించే లక్ష్యంతో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రధానమంత్రిని అడ్డుకోవడానికి లేదా హాని కలిగించడానికి ప్రయత్నించారని సూచించే నివేదికలను కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తోసిపుచ్చారు, అలాంటి వాదనలను 'పూర్తిగా తప్పు' అని పిలిచారు. "అలాంటి సమస్య ఏమీ లేదు. ఎటువంటి ప్రణాళిక లేదు'అని ఆమె అన్నారు. కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్ కూడా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీరును తప్పుపట్టారు. బిజెపి ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాజీ ప్రధానమంత్రులు, ఇతరులపై తాను ఉపయోగించిన "అసభ్యకరమైన భాష" అని అభివర్ణించిన దానిని పాలక పార్టీ ఆమోదించిందా అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడితో సహా ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు.

**ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించాలి**

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పార్లమెంటులో మాట్లాడటానికి అనుమతించాలని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కోరారు. రాష్ట్రపతి ప్రసంగం సందర్భంగా ఆయన వ్యాఖ్యలపై లేవనెత్తిన అభ్యంతరాలు ఒక పెద్ద పార్లమెంటరీ సమస్యను సృష్టించాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న విషయాలనే ఉటంకిస్తున్నారని థరూర్ అన్నారు. "ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించాలి. ఆయన ఇప్పటికే ఒకపత్రికలో ప్రచురితమైన విషయాన్ని ఉటంకిస్తున్నారు.అది ఇకపై అప్రచురితమైన విషయం కాదు. ఆయన కేవలం తన అభిప్రాయాన్ని చెప్పి, ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంలోని ఇతరఅంశాల గురించి మాట్లాడాలనుకున్నారు. ఇంతపెద్ద అభ్యంతరం చెప్పి, ఆయనను మాట్లాడకుండా అడ్డుకోవడం ద్వారా, ఒక పెద్ద సమస్యను సృష్టించారు," అని ఆయన అన్నారు.



## చమురు కొనుగోళ్లపై భారత్‌దే తుది నిర్ణయం
### అమెరికాతో ఒప్పందంపై రష్యా స్పందన

**మాస్కో, ఫిబ్రవరి 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీల మధ్య కుదిరిన చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై వస్తున్న ఊహాగానాలకు మాస్కో తెరదించింది. భారత్ తన శక్తి అవసరాల కోసం ఎవరి దగ్గరైనా చమురుకొనుగోలు చేసుకునే పూర్తి స్వేచ్ఛ ఉందని, ఈవిషయంలో తాము ఎటువంటి ఆందోళన చెందడం లేదని రష్యా స్పష్టం చేసింది.

**'ఇందులో కొత్తేమీ లేదు' : రష్యా స్పందన**

రష్యాకు భారత్ ఒక వ్యూహాత్మక భాగస్వామి అని, ఇంధన రంగంలో తమ మధ్య ఉన్న బంధం ఇరు దేశాలకు ప్రయోజనకరమని రష్యా విదేశాంగశాఖ పేర్కొంది.క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ 'భారత్ ఎప్పుడూ రష్యా నుంచే చమురు కొనడంలేదు. ఇతర దేశాల నుంచి కూడా కొనుగోలు చేస్తోంది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సరఫరా దారులను మార్చుకోవడంలో భారత్‌కు పూర్తి సార్వభౌమ అధికారం ఉంది' అని వ్యాఖ్యానించారు.

**ట్రంప్ క్లెయిమ్..మోడీ మౌనం**

ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన భేటీ తర్వాత ట్రంప్ ఒక సంచలన ప్రకటన చేశారు. అమెరికాతో కుదిరిన డీల్‌లో భాగంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందని దానికి బదులుగా అమెరికా లేదా వెనిజులా నుంచి చమురు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రధాని మోడీ తన ప్రకటనలో కేవలం సుంకాల తగ్గింపు గురించి మాత్రే ప్రస్తావించారు. కానీ రష్యా చమురు కొనుగోలు నిలిపివేతపై ఎక్కడా పెదవి విప్పలేదు. కానీ దీనిపై రష్యా స్పందించి భారత్ తమ చమురు కొనుగోలు చేయమని ఎక్కడా చెప్పలేదని వివరించింది. అలాగే రష్యా–భారత్ మధ్య ఉన్న ఇంధన భాగస్వా మ్యం అంతర్జాతీయ మార్కెట్ స్థిరత్వానికి అవసరమని మాస్కో నొక్కి చెప్పింది.

**రష్యా చమురుపై భారత్ ఎంతగా ఆధారపడింది?**

2021 వరకు భారత్ దిగుమతి చేసుకునే చమురులో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రే ఉండేది. కానీ, 2022 ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రాయితీ ధరకు రష్యా చమురు లభించడంతో భారత్ తన కొనుగోళ్లను భారీగా పెంచింది. భారత్ దిగుమతి చేసుకునే మొత్తం చమురులో సుమారు మూడోవంతు అంటే 35 శాతం రష్యా నుంచే వస్తోంది. ప్రతిరోజూ సుమారు 1.3నుంచి 1.5 మిలియన్ బారెళ్ల రష్యా చమురు భారత రిఫైనరీలకు చేరుతోంది.

### రాజకీయ పార్టీల ఉచిత హామీలపై పిల్
## అత్యంత ప్రాముఖ్యతతో విచారిస్తాం



త్రిసభ్య ధర్మాసనం విచారిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను పంపిణీ చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను 'అత్యంత ప్రాముఖ్యత' కలిగినవిగా సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. 'ఇది అత్యంత ముఖ్యమైనది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా దీనిని ముగ్గురు న్యాయ మూర్తుల ధర్మాసనం విచారించాలి' అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ అధ్యక్షత వహించిన ఇద్దరు న్యాయ మూర్తుల ధర్మాసనం పేర్కొంది. ఫ్రీబీ సంస్కృతిని సవాలు చేస్తూ అడ్వకేట్ అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు దృష్టికి తీసుకువెళ్లి, ఈ విషయాన్ని మరింత ఆలస్యం చేయకుండా కోర్టును కోరారు. 'ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలువస్తున్నాయి సూర్యుడు, చంద్రుడుమాత్రమే వాగ్దానం చేయబడటానికి మిగిలి ఉన్నారు' అని పిటిషనర్ తరఫు న్యాయ వాది ఎత్తిచూపారు. 'ఇవి(ఉచితాలు) అవినీతి పద్ధతులు'అని ఆయనపేర్కొన్నారు. మార్చిలో విచారిస్తామని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.


# 'భారత్ టాక్సీ' సర్వీసులు మొదలు

### ఓలా, ఉబెర్ బాదుడుకు బ్రేకులు పడినట్లేనా?
### న్యూఢిల్లీలో యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశీయ టాక్సీ సేవల రంగంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ సంస్థల ఆధిపత్యానికి చెక్ పెడుతూ కేంద్ర ప్రభుత్వం మద్దతుతో రూపొందించిన 'భారత్ టాక్సీ' సేవలు గురువారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఈ వినూత్న యాప్‌ను లాంచ్ చేశారు. 'సహకార్ సే సమృద్ధి' అనే నినాదంతో డ్రైవర్లే యజమానులుగా సాగే ఈ సరికొత్త ప్ర యాణం ప్రయాణికులకు కూడా ఊరటనివ్వ నుంది.

**డ్రైవరే యజమాని..** 'భారత్ టాక్సీ' అనేది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు ఇది 'సహకార టాక్సీ కో ఆపరేటివ్ లిమిటెడ్' ద్వారా నడిచే ఒక సహకార వ్యవస్థ. అమూల్ విజయ గాథను స్ఫూర్తిగా తీసు కుని ఐఎఫ్ఎఫ్‌సిఒ, నాఫెడ్ వంటి దిగ్గజ సహ కార సంస్థల భాగస్వామ్యంతో దీనిని రూపొం దించారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరే ప్రతి డ్రైవర్‌ను 'సారథి' అని పిలుస్తారు. ప్రతి సారథికి ఈ సహకార సంస్థలో ఐదు షేర్లు ఉంటాయి. అంటే డ్రైవర్లు కేవలం పని చేసేవారే కాదు.. సంస్థలో భాగస్వాములు కూడా.

**జీరో కమీషన్.. ఫిక్స్‌డ్ ఫీజు:** ప్రస్తుతం ఓలా, ఉబర్ వంటి సంస్థలు డ్రైవర్ల సంపాదనలో 20 నుంచి 30శాతం వరకు కమీషన్ రూపంలో తీసుకుంటున్నాయి. కానీ 'భారత్ టాక్సీ'లో ఎలాంటి కమీషన్ఉండదు. డ్రైవర్లు యాప్‌ను వాడుకున్నందుకు రోజుకు కేవలం 30 రూపాయల నామినల్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన



మొత్తం డ్రైవర్ జేబుకే వెళ్తుంది. దీనివల్ల డ్రైవర్ల ఆదాయం పెరగడమే కాకుండా ప్రయాణికులకు కూడా సాధారణ ధరలకే 30 శాతం తక్కువకే రైడ్స్ లభించే అవకాశం ఉంటుంది.

**ప్రయాణికుల భద్రతకు పెద్దపీట:** ప్రయాణికుల భద్రత కోసం భారత్ టాక్సీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. డ్రైవర్లు అందరినీ ఢిల్లీ పోలీసుల ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే విధుల్లోకి తీసుకుంటారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో ఢిల్లీ పోలీసుల సహకారంతో మొత్తంగా 35



ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటుచేశారు. ఎమర్జెన్సీ అలర్ట్స్, లైవ్ రైడ్ ట్రాకింగ్ వంటి ఫీచర్లు కూడా యాప్‌లో అందుబాటులో ఉన్నాయి.

**పైలట్ ప్రాజెక్టు సక్సెస్ కావడంతో..** గత డిసెంబరు నుంచి ఢిల్లీ, గుజరాత్‌లో జరిగిన ప్రయోగాత్మక పరిశీలనలో ఈ యాప్ అద్భుతమైన ఫలితాలను సాధించింది. రోజుకు సగటున 10,000 రైడ్స్‌ను పూర్తి చేస్తూ సుమారు 3 లక్షల మంది డ్రైవర్లు ఇప్పటికే ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరారు. రాబోయే రెండేళ్లలో దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలకు ఈ సేవలను విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ భారత్ ట్యాక్సీతో ఉబర్, ఓలా వంటి సంస్థలకు బ్రేక్ పడే అవకాశం ఎక్కువగా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### ఐదు తేజస్ మార్క్1-ఎ యుద్ధ విమానాలు సిద్ధం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** మిలిటరీ విమానాల ఉత్పత్తి సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ గురువారం కీలక ప్రకటన చేసింది. అయిదు తేజస్ మార్క్ 1–ఎ ఫైటర్ విమానాలు సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. భారతీయ వైమానికదళం కోసం ఈ యుద్ధ విమానాలను ఉత్పత్తి చేశారు. అయితే ఫ్యాక్ట రీలో మరో 9 విమానాలు సిద్ధంగా ఉన్నాయని, అమెరికా జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ సరఫరా చేసే ఇంజిన్ల కోసం ఎదురుచూస్తున్నట్లు హెచ్ఎల్ తన ప్రకటనచెప్పింది. డెలివరీకోసం అయిదు విమానాలు సిద్ధం అయ్యాయని, ఒప్పందం ప్రకారం ఆ విమానాలను రూపొందించామని, అదనంగా 9 విమానాలను, అమెరికా ఇంజిన్ల కోసం ఎదురుచూస్తున్న బెంగళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ వెల్లడించింది.

## తగ్గిన పసిడి, వెండి ధరలు

**ముంబై, ఫిబ్రవరి 5:** రెండు రోజుల పెరుగుదల తర్వాత గురువారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి, అయితే వెండి ధర 8 శాతానికి పైగా పదునైన పతనాన్ని నమోదు చేసింది. ఉదయం 10.25 గంటల ప్రాంతంలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఎంసిఎక్స్ ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.98 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,51,552కి చేరుకుంది. అదే సమయంలో, ఎంసిఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ 8.39 శాతం పడిపోయి కిలోకు రూ.2,46,283కి చేరింది. ఉదయం ప్రారంభ ట్రేడింగ్‌లో బంగారం, వెండి ధరలు సుమారు 6 శాతం పెరిగినప్పటికీ, ఆ స్థాయిలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాయి.. కొత్త ఫెడ్ చైర్మన్‌గా కెవిన్ వార్ష్ నామినేషన్‌ను మార్కెట్లు చాలా వరకు స్వీకరించడంతో, వారం ప్రారంభంలో బంగారం, వెండి ధరలలో పతనం అదుపులోకి వచ్చిందని విశ్లేషకులు తెలిపారు. అమెరికా బలగాలు ఇరాన్ డ్రోన్‌ను కూల్చివేయడంతో ఉద్రిక్తతలుపెరిగినప్పటికీ సురక్షి త పెట్టుబడులకొనుగోళ్లు ఇంకా కొనసాగుతున్నాయి.

## రేపు మలేసియాకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు మలేషియాలో పర్యటించనున్నారు. వాణిజ్యం, శక్తి, సముద్ర భద్రత, పెట్టుబడులు తదితర అంశాలపై ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అక్కడ నివసిస్తున్న భారతీయులు, వాణిజ్య, వ్యాపారవేత్తలతో సమావేశమవుతారని అధికార వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రధాని మోడీ మలేషియాను సందర్శించడం ఇది మూడోసారి.

## బొగ్గు గనిలో పేలుడు: 16 మంది దుర్మరణం

### మేఘాలయలో దుర్ఘటన

**షిల్లాంగ్, ఫిబ్రవరి 5:** మేఘాలయలో ఓ బొగ్గు గనిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 16మంది కార్మికులు మృతి చెందారు. శిథిలాల కింద మరికొంత మంది కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కార్మికుల కోసం రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపడుతోంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, మేఘాలయలోని తూర్పు జైంటియా హిల్స్ జిల్లాలోని థాంగ్స్కు ప్రాంతంలో అనుమానిత అక్రమ బొగ్గు గనిలో భారీ పేలుడు జరిగింది. అప్రమత్తమైన అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. 16 మంది కార్మికుల మృత దేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయని



తూర్పు జైంటియా హిల్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికాష్ కుమార్ తెలిపారు. చిక్కుకుపోయిన కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందన్నారు. గని లోపల బొగ్గు తవ్వకాల సమయంలో పేలుడు సంభవించిందని అనుమానిస్తున్నారు, దీని ఫలితంగా అనేక మంది కార్మికులు భూగర్భంలో చిక్కుకున్నట్లు కూలిపోయింది. పేలుడుకు ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడలేదు, కాగా ఈ సంఘటన నుండి ఒక కార్మికుడు గాయాలతో బయటపడ్డాడు. స్థానిక పోలీసులకు, అధికారులకు సహాయక చర్యల్లో సహాయం చేయడానికి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్ఎఫ్) బృందాలను ఆ ప్రాంతానికి తరలించినట్లు కుమార్ చెప్పారు. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తుకు మేఘాలయ ప్రభుత్వం ఆదేశించింది.

### 'రాజస్థాన్‌లో హనీమూన్ హత్య' తరహా ఘటన
## భర్తను వాకింగ్‌కు తీసుకెళ్లి ప్రియుడితో చంపించిన భార్య



**షిల్లాంగ్, ఫిబ్రవరి 5:** పెళ్లయిన మూడు నెలలకే భర్తను హత్య చేయించిందో యువతి. వాకింగ్‌కు వెళదామని తీసుకెళ్లి ప్రియుడితో కొట్టి చంపించింది. ఆపై రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. మేఘాలయ 'హనమూన్ హత్య'ను గుర్తుచేస్తున్న ఈ దారుణ ఘటన రాజస్థాన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన ఆశిష్‌కు మూడు నెలల కిందట అదే ప్రాంతానికి చెందిన అంజూతో వివాహమైంది. అయితే కొన్ని రోజులకే వీరి మధ్య మనస్పర్థలు రావడంతో అంజూ పుట్టింటికి చేరుకుంది. ఆ తర్వాత పెద్దల సమక్షంలో సమస్య పరిష్కారమవడంతో మళ్లీ అత్తింటికి చేరుకుంది. జనవరి 30న రాత్రి 9 గంటల సమయంలో వీరిద్దరూ రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉండగా అటుగా వెళుతున్న కొందరు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆశిష్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని వాహనం తమను ఢీకొట్టిందని, ఆ తర్వాత అందులో నుంచి కొందరు వ్యక్తులు దిగి తనను బెదిరించి నగలు దోచెకెళ్లినట్లు అంజూ విచారణలో పేర్కొంది. అయితే ఆమె చెప్పిన సమాధానానికి, ఘటనా స్థలంలోని పరిస్థితులకు పొంతన లేకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. అంతేగాక, అంజూకు ఎలాంటి గాయాలు కాకపోవడం, ఆశిష్ ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు ఆమెను గట్టిగా విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అంజూ పెళ్లికి ముందు తన ఇంటి సమీపంలో నివసించే సంజూని ప్రేమించినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. వివాహం తర్వాత కూడా అతడితో ఫోన్‌లో టచ్‌లో ఉన్నట్లు తెలిపారు. పుట్టింటికి వెళ్లిన సమయంలో బాయ్‌ఫ్రెండ్‌ను కలిసిన ఆమె భర్త హత్యకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన రాత్రి ఆశిష్‌ను తీసుకుని అంజూ నిర్మానుష్య రహదారిపై వాకింగ్‌కు వెళ్లిందని అప్పటికే అక్కడ సంజూ తన స్నేహితులతో కలిసి మాటు వేసినట్లు తెలిపారు. వారంతా ఆశిష్‌పై దాడి చేసి చంపినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ తర్వాత అంజూ ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

### పుచ్చకాయల వాహనంలో పేలుడు పదార్థాలు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 5:** పుచ్చకాయల లోడ్‌తో వెళుతున్న మినీ లారీలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేశారు. పుచ్చకాయలను తొలగించారు. వాటికింద దాచిన బాక్సుల్లో భారీగా పేలుడుపదార్థాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమిళనాడుకు చెందిన మినీ లారీలో పుచ్చకాయలమాటున పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్నట్లు కేరళ పోలీసులకు సమాచారం అందింది. కాగా ఫిబ్రవరి 3న రాత్రి 9 గంటల సమయంలో వాలాయర్, వడక్కెంచేరి జాతీయ రహదారిలోని పాలక్కాడ్ ప్రభుత్వమెడికల్ కాలేజీసమీపంలో ఆ మినీలారీని పోలీసులు అడ్డుకున్నారు. పుచ్చకాయలను బయటకు తీసి వందకు పైగా పెట్టెల్లో పేలుడు పదార్థాలు ఉండటం చూసి పోలీసులు అవాక్కయ్యారు. లక్షల విలువైన 4,000 జిలెటిన్ స్టిక్స్, 17 డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు.

### మధ్యప్రదేశ్ ఆసుపత్రిలో కాల్పులు: నర్సు దారుణ హత్య



**భోపాల్, ఫిబ్రవరి 5:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే నర్సును ఒక వ్యక్తి హత్య చేశాడు. గన్‌తో ఆమెపై కాల్పులు జరిపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. నర్సు హత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షాగఢ్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 25ఏళ్ల దీప్‌శిఖా చదర్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్నది. నైట్ డ్యూటీకి ఆసుపత్రికి చేరుకున్న నర్సు దీప్‌శిఖా ప్రధాన ద్వారం వద్ద ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై దాడి చేశాడు. నర్సును కిందకు తోసి గన్‌తో మూడురౌండ్లు కాల్పులు జరిపి పారిపోయాడు. రక్తపు మడుగులో ఉన్న ఆమె అక్కడికక్కడే మరణించింది. ఇది చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు.

### వందేళ్ల వృద్ధుడికి హత్య కేసు నుంచి విముక్తి

**అలహాబాద్, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లో 100 సంవత్సరాల వృద్ధుడికి దాదాపు నాలుగున్నర దశాబ్దాల తర్వాత న్యాయం దక్కింది. 1982 నాటి హత్య కేసులో ఈ వృద్ధుడిని అలహాబాద్ హైకోర్టు నిర్దోషిగా తీర్పు చెప్పింది. నాడు ఒక భూవివాదం గొడవ ఒకరి హత్యకు దారితీసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హమీన్‌పూర్‌లో 1982లో జరిగిన ఈ హత్య ఘటనలో మైకు అనే వ్యక్తి ప్రధాన నిందితుడు కాగా, ధనీరామ్, సత్తిదిన్ ప్రేరేపించినట్లు అభియోగాలు నమోదయ్యాయి.ఈ కేసును విచారించిన హమీన్‌పూర్ సెషన్స్ కోర్టు 1984లో ధనీరామ్, సత్తిదిన్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. సెషన్స్ కోర్టు తీర్పుపై 40 ఏళ్ల క్రితం వారు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. పిటిషన్ విచారణ దశలో ఉండగా, వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మైకు అరెస్టు కాలేదు.ఈ కేసును హైకోర్టు తాజాగా విచారణ జరిపింది. ప్రధాన నిందితుడు మైకును అరెస్టు చేయకపోవడాన్ని ప్రశ్నించింది. అనంతరం ధనీరామ్ అప్పీలుపై నిర్ణయంలో జాప్యం, ప్రాసిక్యూషన్‌లో లోపాలను ఎత్తి చూపిన న్యాయస్థానం అతడిని నిర్దోషిగా తేల్చింది. అతడి వయస్సును కూడా పరిగణనలోకి తీసుకుని నిర్దోషిగా తేల్చింది.

6-2Pg6exHMNWJQE.qxd:6-2Pg6exHMNWJQE.qxd 1/2/02 6:58 AM Page 1



# ఆదివాసీల దశాబ్దాల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## గుర్తేడు మండలం ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే శిరీషాదేవి



గుర్తేడు తాశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్

**గుర్తేడు(చింతూరు) ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** పోలవరం జిల్లా గుర్తేడు మండలాన్ని గురువారం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ దినేష్‌కుమార్, రంప చోడవరం యంయల్ఎ మిరియాల శిరీషాదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. గుర్తేడులో ఉన్న ప్రభుత్వ భవనంలో తాత్కలిక తాశీల్దార్ కార్యాలయం,తాత్కలిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.2025 అక్టోబర్‌లోనే వై రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది.వై రామవరం మండలంలోని మొత్తం 17 పంచాయితీల్లో బుద్దగండి,పాతకోట, కానివాడ, ధారగడ్డ,గుర్తేడు 5 పంచాతీయిలలోని 59 రెవెన్యూ గ్రామాలను కలిపి గుర్తేడు మండలంగాను, మిగిలిన వె రామవరం, యార్లగడ్డ, చవిటిదిబ్బలు, పి.యర్ర గొండ, పనసలపాలెం, కోట,యర్రంరెడ్డిపాలెం, చింతల పూడి, దాలిపాడు,దేవరమడుగుల, చామగడ్డ,కె.ఎర్రగొండ 12పంచాయితీల్లో 78 రెవెన్యూ గ్రామాలను పాత వై.రామవరం మండలంగా ఉంచారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములో రంపచోడవరం యంయల్ఎ మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ ఆదివాసిల దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, రంపచోడవరాన్ని జిల్లాగా చేసిన ఘనత చంద్రబాబునాయుడుదే అని, ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జీవితాంతం ఋణపడి ఉండాలని ఆమె అన్నారు. ఆదివాసిలు, కొండరెడ్లపై ప్రత్యేక అభిమాన్ని ముఖ్యంత్రి చంద్రబాబునాయుడు మరో సారి చాటుకున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు.ఇప్పటికే రంపచోడవరం జిల్లాలోని 12 మండలాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చట్టామని,అనేక మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించటానికి నిధులు మంజూరు అయ్యాయని, ప్రభుత్వం ఇచ్చిన ఈ బృహత్తర అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.అదే వేదికపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాపరాయి ఘటన ఈ ప్రాంత చరిత్రను మార్చిందని,ఎటువంటి కమ్యూనికేషన్ లేని మారుమూల గ్రామాలకు నేడు మోబైల్ సేవలు అందుబాటులోకి వచ్చాయని,అనేక గ్రామాలకు రహదారుల నిర్మాణం జరుగు తుందని, త్వరలోనే మండలానికి అవసరమైన అన్ని భవనాలను నిర్మాణం చేపట్టి పూర్తి స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమములో రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి,ఇన్‌చార్జ్ చేసి స్మరణ్‌రాజ్, రంపచోడవరం సబ్‌కలెక్టర్, చింతూరు ఇన్‌చార్జ్ పివో శుభం నోక్వాల్ ,రాష్ట్ర యస్.టి.కమిషన్ సభ్యులు గొర్లె సునిత ఉన్నారు.

# జలపాతాల ఖిల్లా మన్యం జిల్లా



### - మహో లొద్ద జలపాతం ప్రారంభోత్సవంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

### - మరో ఆంధ్రా ఊటీలా జిల్లాను తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

**సాలూరుమ్రుక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా ) ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** సహజసిద్ధమైన సౌందర్యాలకు కేరాఫ్ అడ్రస్ మన్యం ప్రాంతమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. జలపాతాల ఖిల్లా మన్యం జిల్లా అని కితాబిచ్చారు. జిల్లాలో అనేక సహజ సౌందర్యాలు ఉన్నాయని, మరో ఆంధ్రా ఊటీలా జిల్లాను తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని అన్నారు. సాలూరు మండలం, కొదమ గిరిజన పంచాయతీ పరిధిలోని ప్రకృతి రమణీయమైన మహో లొద్ద జలపాతాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత, తొలిసారిగా లొద్ద జలపాతానికి శాశ్వత రహదారి సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మహో లొద్ద జలపాతానికి చేరుకునేందుకు వీలుగా 6 కిలోమీటర్ల మేర రహదారిని సుమారు రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ రోడ్డు మార్గం పూర్తయితే పర్యాటకుల తాకిడి పెరిగి, స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రకృతికి ఆలవాలమైన ఈ జలపాతం నుంచి అందాలను వీక్షించేలా పెద్ద గెస్ట్ హౌస్‌ను నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. డోలీ మోతలు లేని జిల్లాగా చేయాలని అన్ని రోడ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. సిరివరకు రూ. 14 కోట్లతో మరొక రోడ్డును మంజూరు చేశామని, త్వరలో అది కూడా పూర్తయితే, విద్య, వైద్యానికి ఇబ్బంది ఉండదని చెప్పారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనలు చేస్తున్నారని, ముస్తాబు, రెవిన్యూ క్లినిక్, జలపాతాలను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ జలపాతం వద్ద పిల్లలు ఆనందంగా గడపాలని, ట్రెక్కింగ్ కూడా చేయవచ్చని అన్నారు. ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకుల కోసం గైడ్ లను, ట్రెక్కింగ్ కొరకు బోయ్స్ ఉన్నారని, వారితో చుట్టుప్రక్కల అందాలను తిలకించవచ్చని అన్నారు. తమ నియోజకవర్గంలో మూడు నీటి ప్రాజెక్టులు ఉన్నాయని, వాటిని కూడా పర్యాటక కేంద్రాలుగా మార్చి, బోట్ షికారు ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ.... జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించడం జరిగిందన్నారు. మంత్రి ఆధ్వర్యంలో ఈ రోజు ఏడవ జలపాతాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. జిల్లాలో అనేక జలపాతాలు ఉన్నాయని, ఇప్పటివరకు ఇవి ప్రజలకు అందుబాటులో లేవన్నారు.

## అంతర్రాష్ట్ర బదలీలకు ఎపి ప్రభుత్వం సానుకూలం

### - టిజి రాష్ట్రానికి వెళ్లే వివరాలు కోరుతున్న పాఠశాల విద్యా శాఖ

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాత వార్తప్రతినిధి:**అంతర్రాష్ట్ర బదిలీల్లో భాగంగా గతంలో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లేందుకు సమ్మతి ఇచ్చిన ఉద్యోగుల నుంచి ఏపీ పాఠశాల విద్యా శాఖ దరఖాస్తులు ఆహ్వానించింది. విద్యా శాఖలో పని చేస్తున్న 229మంది అంతర్రాష్ట్ర బదిలీలకు ఐచ్ఛికాలు ఇచ్చారు. వీరిలో సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసి స్టెంట్లు, ఎంఈవోలు, సహాయ సంచాలకులు ఉన్నారు. స్పౌజ్, వ్యక్తిగత, మెడికల్, లోకల్ కేటగిరీల కింద బదిలీల్లో వెళ్లేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ ప్రక్రి యలో కొంత జాప్యం జరిగినందున కొంతమంది ఉద్యో గులు పదవీ విరమణ చేయడం, పదోన్నతి పొందడం, తెలంగాణకు వెళ్లేందుకు ఇష్టపడకపోవడంలాంటి కార ణాలు ఉన్నందున మొదటి జాబితాను నవీకరించేందుకు పాఠశాల విద్యాశాఖ వివరాలు సేకరిస్తోంది. వివ రాలను తక్షణమే పంపించాలని సూచించింది. ప్రత్యేక ఫార్మెట్లు ఇచ్చింది. వివరాల సేకరణ అనంతరం తుది జాబితాను రెండు, మూడు రోజుల్లో తెలంగాణకు రాష్ట్ర ప్రభుత్వం పంపించనుంది. ఇప్పుడు కొత్తగా ఎవ్వరినీ అనుమతించరాదని జిల్లా స్థాయి అధికారులకు సూచిం చింది. కొత్త వారికి సైతం అవకాశం కల్పించాలని ఏపీ టీఎఫ్ అమరావతి అధ్యక్షుడు సీవీ ప్రసాద్ కోరారు.

# ఎసిబి వలలో మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్

### - రూ 20,000 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారులు

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** ఆత్మకూరు మున్సిపాలిటీలో రెండోసారి ఏసీబీ అధికారులు దాడులు చేసి మున్సిపల్ అధికారులను అదుపులోకి తీసుకొని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన సంఘటన ఆత్మకూరు పట్టణంలో సంచలనంగా మారింది గురువారం ఆత్మకూరు మున్సిపాలిటీలో కమిషనర్ రమేష్ బాబును అధికారితోపాటు బిల్ కలెక్టర్ భాస్కర్లను ఏసీబీ అధికారులు నగదు 20,000 పట్టుకొని విచారణ ఆత్మకూరు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర మ్యారేజ్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సర్టిఫికెట్ ఇచ్చేందుకు 20. వేల రూపాయలు లంచం ఏసీబీ వాళ్లకు చిక్కినట్లు ఎసిబీ డిఎస్పి సోమన్న, సీఐ బిఆర్ కృష్ణయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణానికి కొత్తపేటకు చెందిన నాయబ్ సయ్యద్ సజ్జత్ అలీ మ్యారేజ్ ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వీఎల్టి సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ను సంప్రదించడం జరిగిందన్నారు. దీనికోసం మున్సిపల్ కమిషనర్ 20. వేలు ఖర్చు అవుతుందని తెలిపారని ఫిర్యాదుదారుడు నిన్నటి దినం అనగా బుధవారం ఏసీబీ కార్యాలయాన్ని సంప్రదించారని తెలిపారు. 20 వేల రూపాయలను మున్సిపల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిల్ కలెక్టర్ అయిన భాస్కర్ కి ఇవ్వాల్సిందిగా కమిషనర్ చెప్పినట్లు తెలిపారు. ఫిర్యాదు దారుని సమాచారం మేరకు రూ 20. వేలులంచం బిల్ కలెక్టర్ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. బిల్ కలెక్టర్ ను విచారించగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకే 20వేల రూపాయలను తీసుకున్నట్లు తెలిపారు అన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, బిల్ కలెక్టర్ భాస్కర్ ఆయన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు ప్రాంతంలో అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారులపై తక్షణమే బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని పలువురు బాధితులు వాపోతున్నారు ఆత్మకూరు పట్టణంలో మరో నాలుగు శాఖల అధికారులపై ఏసీబీ నిగా ఉన్నట్లు విశ్వసనీయమైన సమాచారం .

# ఏజెంట్ చేతిలో మోసపోయిన ఆంధ్రా మహిళ

### - ఒమన్‌లో ప్రాణాపాయ స్థితి నుండి స్వస్థలానికి చేర్చిన ఎన్నారై టిడిపి

**గుంటూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల అనంతపురం జిల్లా, ధర్మవరానికి చెందిన షేక్ అబిదా అనే ఓ మహిళ తన కుటుంబ పోషణ కొరకు ఒమాన్ దేశం వెళ్ళటం జరిగింది. తను వర్క్ వీసాకు బదులుగా ఏజెంట్ ద్వారా విజిట్ వీసాపై ఆదేశానికి వెళ్ళింది. నెల రోజుల క్రితం ఒమన్‌కు వెళ్లిన షేక్ అబీదా, ప్రయాణం సమయంలోనే అస్వస్థతకు గురికాగా వెంటనే స్పందించిన విమానాశ్రయ అధికారులు మరియు క్లినిక్ సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలించారు.సుమారు 15 రోజుల చికిత్స అనంతరం ఆమె ఆరోగ్యం మెరుగుపడింది.అదే సమయంలో ఈ విషయం తెలుసుకున్న విశ్వ గిదీశ ప్లీ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యం ను సంప్రదించారు. వెంటనే తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోని విశ్వగిదీశ సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ మరియు స్థానిక డెక్కన్ వింగ్‌తో కలిసి పూర్తి సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా ట్రీట్మెంట్ కి సంబంధించిన బిల్లులు మరియు తన తిరుగు ప్రయాణానికి అవసరమైనటు వంటి విమాన టికెట్టు కొరకు ఆర్థిక సహాయం అబిదా బేగంకు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.కాగా, నిన్న ఫిబ్రవరి 4న ఆమె హైదరాబాద్‌కు బయలుదేరగా, అక్కడి నుంచి స్వస్థలం అనంతపురం జిల్లా ధర్మవరం చేరుకునేందుకు విశ్వగిదీశ సెల్ సహాయం కూడా చేయడం జరిగింది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పిన ఒక ఏజెంట్ ఆమెను విజిట్ వీసాపై ఒమన్‌కు పంపగా, ఆరోగ్య సమస్యల వల్ల పని చేయలేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఆమె, చివరకు స్వదేశానికి తిరిగి రావాల్సి వచ్చింది. సకాలంలో తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ టిడిపి సెల్, విశ్వగిదీశ ఒమన్ మరియు డెక్కన్ వింగ్ టీం మెంబెర్స్ జోక్యం చేసుకోవడంతో ఆమె సురక్షితంగా భారత్‌కు చేరుకోగలిగింది.ఆమె తన అనుభవాన్ని పంచుకుంటూ, మహిళలు ఎజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా తిశివిళిగి, లేదా మీ ప్రాంతంలోనే తెలుగుదేశం చెందిన నాయకులను లేదా ఎన్నారై టిడిపి సెల్ వారిని లేదా నిర్ధారిత అధికారిక వర్గాలను మాత్రమే సంప్రదించాలని అబిదా బేగం విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా తనకు ఎంతో ఆదరణ ఇచ్చినటు వంటి తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు ఇలాంటి టీం ని అందించి తనకు ప్రాణ రక్షణ కల్పించినందుకు కన్నీటి పర్యంతమవుతూ ఆమె తన తరపున తన కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో పాఠశాల విద్యాశాఖ కీలక మార్పులకు శ్రీకారం

### - ఇన్విజిలేటర్లను మాన్యువల్గా కేటాయించే విధానానికి స్వస్తి

**విజయవాడ.జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:**పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో పాఠశాల విద్యాశాఖ కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇన్విజిలేషన్ అంశాల్లో ముఖ్యమైన మార్పులు తీసుకొస్తోంది. దీనిలో భాగంగా ఇన్విజిలేటర్లను మాన్యువల్గా కేటాయించే విధానానికి స్వస్తి పలకనుంది. ఈ స్థానంలో ఆటోమేషన్ విధానాన్ని తీసుకురానున్నారు. ఈ మేరకు విద్యా శాఖ కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసిందిజ మంత్రి నారా లోకేశ్ వద్ద అంశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు తొలి నుంచీ మాన్యువల్ విధానంలోనే ఇన్వి జిలేటర్లను కేటాయిస్తున్నారు. డీఈవో, ఎంఈవోల విచక్షణాధికారంతో ఇన్విజిలేటర్లను పరీక్షా కేంద్రా లకు పంపుతున్నారు. అయితే, ఇక నుంచి మాన్యువల్ స్థానంలో ఆటోమేషన్ విధానం తీసకొస్తున్నారు. దీనికిగాను సాఫ్ట్వేర్ కూడా రూపొం దించారు. ఏ టీచర్ను ఎక్కడకు పంపాలనేది ఆటోమేషన్లో భాగంగా సాఫ్ట్వేరే నిర్ణయిస్తుంది. ఈ విధానంలో 8 నుంచి 10 కిలోమీటర్ల పరిధిని పెట్టనున్నారు. టీచర్ ప్రస్తుత పాఠశాల నుంచి అ దూరంలోని పరీక్ష కేంద్రానికే కేటాయిస్తారు. అలాగే ప్రస్తుత విధానంలో ఏదైనా ఒక సబ్జెక్టు పరీక్ష జరిగే సమయంలో ఆ సబ్జెక్టు టీచర్లకు ఇన్విజిలేషన్ డ్యూటీ వేయరు. ఇకపై గణితం, సైన్స్, సోషల్(గ్రూపు సబ్జెక్టులు) పరీక్షలు జరిగేటప్పుడు భాషా సబ్జెక్టుల టీచర్లను.. భాషా పరీ క్షలు జరిగే సమయంలో గ్రూపు సబ్జెక్టుల టీచ ర్లను ఇన్విజిలేటర్లుగా నియమించాలని నిర్ణయించారు. అలాగే అనారోగ్య సమస్యలున్న టీచర్లకు కొన్ని మినహాయింపులుంటాయి. ఈ నిబంధనల ప్రామాణికంగానే టీచర్లకు సాఫ్ట్వేర్ ఇన్విజిలేటర్ బాధ్యతలు కేటాయిస్తుంది. ఫలితంగా ఇన్విజిలేషన్ కేటాయింపు విషయంలో టీచర్లు, అధికారులు జోక్యం, నిబంధనల ఉల్లంఘనలు ఉండవని పాఠ శాల విద్యాశాఖ భావిస్తోంది.

ఇక, ఇన్విజిలేషన్కు ప్రైవేటు టీచర్లను కూడా వినియోగించాలని పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదించింది. టెన్త్ పరీక్షల నిర్వహణకు 33వేల మంది టీచర్లు అవసరమవు తారు. ప్రైవేటు బడుల్లోనూ ప్రభుత్వ టీచర్లే ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తున్నారు.

# శివయ్య సేవలో సంకట హార చతుర్థి హోమాలు



సంకట హార చతుర్థి పూజలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో గురువారం సంకటహార చతుర్థి పూజలు,హోమాలు నిర్వహించారు.ఆలయంలోని పలు ప్రాంతాలు శాంతికి చిహ్నంగా ఉంది.ముఖ్యంగా మహిమాన్వితమైన అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థి పూజలు నిర్వహిస్తున్నారు. వరాలివ్వటానికి మూలమైన కన్యామూల గణపతి ఆలయం వద్ద హోమాలు ఏర్పాటు చేసారు. ఆలయానికి చెందిన ఎస్ఎంకె శ్రీనివాసు గురుకుల్ సారధ్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి హోమాలు ఏర్పాటు చేసారు. శ్రీనివాసు గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు పూర్ణాహుతి గావించారు. గతంలో సంకటహార చతుర్థి పూజలను ఆలయం తరపునే నిర్వహించేవారు.అయితే దీనిని ఒకూడా సేవగా మార్చారు. భక్తులకు అవకాశం కల్పించారు. ప్రతి నెల భక్తులు ఈ పూజలు,హోమాలు జరుపుకుంటున్నారు.కన్యామూల గణపతి ఆలయం వద్ద కలశ స్థాపనగావించారు. హోమాలు వెలిగించారు. ఆలయం తరఫున డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ సంకల్పంతో పూజలు నిర్వహించారు.పూర్ణాహుతితో పూజలు ముగిసాయి. దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తికి గురువారం ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఆలయం ప్రవేశ ద్వారం ఎదురుగా దక్షిణాభిముఖంగా మొదటి దర్శనం ఇచ్చే దక్షిణామూర్తిని ఇక్కడ క్షేత్రపాలకుడుగా చెబుతారు.ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో గురువుకు ప్రత్యేక అలంకరణలు జరిపారు.ఈ కార్యక్రమాలకు పట్టణం నుంచే కాకుండా కర్నాటక నుంచి కూడా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి దొంగ దీక్షలు : మంత్రి జనార్ధన్ రెడ్డి

**సచివాలయం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** ఐదేళ్ళు రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్ నేడు దీక్షల పేరుతో డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు.రాయలసీమకు మీ ప్రభుత్వంలో మీరు చేసింది,మా ప్రభుత్వంలో మేం ఏం చేశామో చర్చకు సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే వైసీపీ నేతలు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.ఈమేరకు ఆయన గురువారం ఆయన టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్‌రెడ్డి రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో పెడితే ..అందులో కనీసం రూ.2వేల కోట్లు కూడా రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదు.వర్షాభావం తక్కువగా ఉన్న రాయలసీమలో చంద్రబాబు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్‌కు శ్రీకారం చుడితే..రైతులకు ఎంతో ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్‌ను జగన్ అధికారంలోనికి రాగానే రద్దుచేశారు. జగన్ నిజంగా రాయలసీమ వాడే అయితే రాయలసీమ అభివృద్ధిపై సాగునీటి ప్రాజెక్టులకు చర్చకు మేం సిద్దంగా ఉన్నాం.దమ్ముంటే జగన్‌రెడ్డి,వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చకు రావలి మేం సిద్ధం,ఈనెల 11వ తేదిన జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11మంది వైసీపీ ఎమ్మెల్యేలతో రండి...చర్చించేందకు మేం సిద్ధంగా ఉన్నాం ప్రజలకు వాస్తవాలు ఏమిటో కూడా తెలుస్తాయి

# ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించండి

### - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఉద్యోగ సంఘం నాయకులు



ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ నాయకులు

**విజయవాడ.ఫిబ్రవరి5, ప్రభాత వార్తప్రతినిధి:** ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, తాజా బడ్జెట్ ఇందుకు నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ (అమరావతి) నాయకులు డిమాండ్ చేసారు.సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గారిని కలిసి రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలపైన, 2023 జూలై1 నుంచి రావాల్సిన 12 వేతన సవరణ కమీషన్ ను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్ సమావేశాల్లో చర్చించి,పీఆర్సీ కమీషన్ ఏర్పాటు చేయాలని, ఈలోగా ఉద్యోగులకు ఐఆర్ ప్రకటన చేసేవిధంగా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ,కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయ లకు, విశ్రాంతి ఉద్యోగులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు కృషి చేయాలని, రాష్ట్రంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులకు డిసిప్లినరి ప్రొసిడింగ్ లపై వన్ టైం సెటిల్మెంట్ చేసేవిధంగా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

## కేంద్ర పురావస్తు శాఖలో పనిచేస్తున్న రోజువారీ వేతన కార్మికుల వేతనాల నిలిపివేతపై కీలక పరిణామాలు

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్ర పురావస్తు శాఖలో పనిచేస్తున్న రోజువారీ వేతన కార్మికుల వేతనాల నిలిపివేతపై కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ అంశంపై సహాయ కార్మిక కమిషనర్ (సెంట్రల్) రవీంద్ర కార్యాలయంలో సమావేశం జరిగింది. సమావేశానికి కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ యాజమాన్యం ప్రతినిధులు ఎం.సాంబ శివ కుమార్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్, ఎన్.ప్రసన్న కుమార్, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్. అమరావతి సర్కిల్‌లోని అన్ని సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్లు, కార్మిక సంఘ ప్రతినిధులు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, అమరావతి సర్కిల్ కేంద్ర పురావస్తు శాఖ క్యాజువల్ లేబర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి వెంకటరత్నం, ఉపాధ్యక్షులు గజ్జలయ్య, చూడామణి, అమృత్, భార్గవ్, ధర్మారావు, వీరేంద్ర,రమేష్,ప్రసాద్, యూనియన్ సభ్యులు హాజరయ్యారు. యాజమాన్య తరఫున సహాయక సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ ఎన్. ప్రసన్న కుమార్ హాజరై, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజువారీ వేతన కార్మికుల సేవలను కొనసాగించలేమని స్పష్టం చేశారు. డైరెక్టర్ జనరల్, ఏఎస్ఐ, న్యూఢిల్లీ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, జనరల్ ఫైనాన్షియల్ రూల్స్-2017కు అనుగుణంగా ఇకపై మానవ వనరుల నియామకాలు పూర్తిగా అవుట్‌సోర్సింగ్ విధానంలోనే జరగాలని తెలిపారు. ఈ కారణంగానే అమరావతి సర్కిల్ పరిధిలోని రోజువారీ వేతన కార్మికుల నియామకాలను 2025 ఏప్రిల్ 1 నుంచి నిలిపివేశామని వివరించారు. అయితే కార్మిక సంఘం తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. 150 మంది కార్మికులు పదేళ్లకు పైగా నిరంతర సేవలు అందించినప్పటికీ, వారి వేతనాలను అకస్మాత్తుగా నిలిపివేయడం అన్యాయమని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. వెంటనే కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకొని, బకాయి వేతనాలు మరియు అన్ని సేవా ప్రయోజనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సెంట్రల్ రవీంద్ర కార్మికుల వేతనాలు నిలిపివేయడానికి ఆదేశాలు జారీ చేసిన పీఏఓ, హైదరాబాద్, కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ ను సమావేశానికి రావాలని వచ్చేటప్పుడు స్పష్టమైన వివరణ తీసుకురావాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. అలాగే 1/30వ స్థితి మంజూరు చేసిన కార్మికుల ఉత్తర్వులు, సంబంధిత జాబితాను తదుపరి సమావేశానికి సమర్పించాలని సూచించారు. ఈ వివాదాన్ని సఖ్యతతో పరిష్కరించేందుకు,

ఇరు పక్షాల మధ్య చర్చలు కొనసాగించాలని నిర్ణయించారు. తదుపరి సమావేశాన్ని ఫిబ్రవరి 12న ఉదయం 11:30 గంటలకు విజయవాడలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయంలో నిర్వహించనున్నారు.

## ఉద్యోగుల సమస్య పరిష్కారానికి'బాకీకి భూమి' అమలు చేయండి

### వేతన సవరణ, 4విడతల డిఎల బకాయిలపై శాసనసభలో ప్రస్తావించండి ఎమ్మెల్యేబొజ్జల సుధీర్‌రెడ్డికి ఉద్యోగ సంఘాల వినతి



ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డికి విన్నవిస్తున్న ఉద్యోగ సంఘాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 2 సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై స్పందన లేదని త్వరలో జరగబోవు శాసనసభ సమావేశాల్లో చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు గురువారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతిజిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీలకు విన్నవించారు. ఆర్థిక భారం నుంచి ప్రభుత్వం బయటపడటానికి పరిష్కారంగ 'బాకీకి భూమి'ని అందించాలని ఓ ప్రతిపాదనను ప్రజా ప్రతినిధులకు విన్నవించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు వారి సమస్యలను వివరిస్తూ ఉద్యోగ,ఉపాధ్యా,పెన్షనర్లకు హక్కుగా సంక్రమించి వి విధ రకాల ఆర్థిక ప్రయోజనాలు సుమారు రూ.35 వేల కోట్లకు సంబంధించి పెండింగ్‌లో ఉందని వివరించారు. ఇక వేతన సవరణ, 4విడతల డిఏ బకాయి.సరెండర్ లీవ్ వెరసి వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.ప్రభుత్వానికి ఆసాధ్యంగా మారిన నేపధ్యంలో ప్రత్యామ్నాయ పరిష్కార మార్గంగా 'బాకీకి భూమి' అనే ప్రతిపాదనను శాసనసభలో చర్చించాలన్నారు.ఇటు 'రండీ-టీ తాగుతూ మాట్లాడుకుందాం' అనే కార్యక్రమం ద్వారా చర్చలు జరుగుతున్నాయని నాయకుల దృష్టికి తెచ్చారు.ఈ పరిస్థితుల్లో ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లకు తీవ్ర గందరగోళం, అయోమయ పరిస్థితి నెలకొందని తమ బాధలను మొరబెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన బకాయిలు,ఇంకనూ మంజూరు కావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, వేతన సవరణ కమిషన్‌ను ముగ్గురు సభ్యుల కమిటిగా ఏర్పాటు చేయాలని కోరారు. మధ్యంతర భృతి తదితర అర్థికపరమైన అంశాలలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టే రాష్ట్రబడ్జెట్‌లో తగిన కేటాయింపులు ప్రతిపాదించాలని అభ్యర్థించారు. సిపిఎస్ రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలలన్న ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం, జనసేన రాజకీయ పార్టీల ఉమ్మడి ఎన్నికల మెనిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్,జిపిఎస్ విధానాలను పున: సమీక్షించి ఏడాది లోగా ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపించుటకు శాసనసభలో ప్రస్తావించాలని కోరారు.ఈ బడ్జెట్ సమావేశంలోనే ప్రభుత్వం తన విధానాన్ని,నిర్ణయాన్ని ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘాల అభ్యర్థనను తాను తప్పక శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తానని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు.

## రాష్ట్రంలో రూ.34,680 కోట్ల విలువైన 16 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో ఇప్పటి వరకు రూ.12,967 కోట్ల విలువైన 10 రైల్వే ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రూ.34,680 కోట్ల విలువైన మరో 16 ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతుంది. లోక్‌సభలో టీడీపీ ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పుట్టా మహేష్ కుమార్‌లు అడిగిన వేర్వేరు ప్రశ్నలకు రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.గత 4 ఏళ్లలో 15 కొత్త లైన్లు, 50 డబ్లింగ్ లైన్ల కోసం సర్వే పనులు చేపట్టామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.వీటి మొత్తం పొడవు 6,985 కిలోమీటర్లని వెల్లడించారు. 2025 ఏప్రిల్ 1 నాటికి ఏపీకి 4,499 కిలోమీటర్ల పొడవైన 12 కొత్త లైన్లు, 27 డబ్లింగ్ పనులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. వాటి విలువ రూ.70,232 కోట్లని ఆయన వెల్లడించారు. అందులో 1,178 లైన్లు ప్రారంభం అయ్యాయని, అందుకోసం రూ.28,039 కోట్లు ఖర్చు చేసినట్లు రైల్వేమంత్రి తెలిపారు. అమరావతి లైన్ కోసం భూ సేకరణ ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. గుంటూరు- బీబీనగర్ డబ్లింగ్ పనులు కూడా కొనసాగుతున్నాయని అన్నారు. రూ.3,796 కోట్ల విలువైన భద్రాచలం- కొవ్వూరు (119 కి.మీ.) కొత్త లైన్ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో వ్యయాన్ని పంచుకొనే పద్ధతిలో మంజూరు చేశామని, అందులో ఇప్పటి వరకు భద్రాచలం- సత్తుపల్లి (56 కి.మీ.) మధ్య లైన్ నిర్మాణం పూర్తి అవుతుందని వివరించారు. గుంటూరు డివిజన్‌లో రవాణా సౌకర్యాలను సులభతరం చేయడానికి గుంటూరు- గుంతకల్లు (401 కి.మీ.), గుంటూరు- బీబీనగర్ (239 కి.మీ.) డబ్లింగ్ పనులు, గుంటూరు యార్డ్‌కు మల్టీ ట్రాకింగ్, ఎర్రుపాలెం- అమరావతి-నంబూరు మధ్య 57 కిలో మీటర్ల పొడవైన కొత్తలైన్ల నిర్మాణ పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు.

## నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో నిత్యాన్నదానం

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ- హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారికి సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో సద్గురు శ్రీ బోదానంధ స్వామి ఆశ్రమం ఆద్వర్యంలో గత మూడు నెలలు నుండి నిర్వహిస్తున్న నిత్య అన్నదానం అందిస్తున్నారు, దాదాపు ఏపీ,టీజీ రాష్ట్రాల గ్రామీణులు ఆస్పత్రికి వందల సంఖ్యలో వైద్యసేవల కోసం వస్తారు.ఆస్పత్రికి వివిధ ప్రాంతాల నుండి వైద్యసేవలకు వచ్చేవారికి ఈ కార్యక్రమంలో మంచి సదుపాయంగా ఉంది.గురువారం పెద్ద ఎత్తున ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఆశ్రమ కమిటీ ఛైర్మన్ బొగ్గవరపు రామకృష్ణ, కార్యదర్శి ఆత్మకూరు రమేష్, ఉపాధ్యక్షులు బుజ్జి, రాధాకృష్ణ, జనార్ధన్ తదితరులు నిత్యము రోగులకు, స్థానికులకు, దూర ప్రాంతాల నుండి రోగుల బంధువులకు ఉచితంగానే అన్నదానం నిర్వహిస్తున్నారు. ఎపి ప్రభుత్వ విప్, నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా సత్య నారాయణ పర్యవేక్షణలో ప్రతి రోజు నిత్య అన్నదానం చేస్తుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సభ్యులు, ఆశ్రమ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు అన్నదానం నిర్వహిస్తున్నారు.



# కూటమి ప్రభుత్వంలో తరలి వస్తున్న పెట్టుబడులు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

దేశంలో ఎక్కడ చూసినా ఆంధ్రప్రదేశ్ నాయకత్వం, కూటమి ప్రభుత్వంలో తరలి వస్తున్న పెట్టుబడులు గురించే చర్చించుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ సర్వేల ప్రకారం చూసినా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు సుమారు 25.3 శాతంతో దేశంలోనే నెం.1 గా నిలిచిందన్నారు. ముంబాయి, మహారాష్ట్ర కంటే కూడా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 15 నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలను తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ దే అన్నారు. జగన్ ప్రభుత్వంలో తలసరి ఆదాయం కంటే కూటమి ప్రభుత్వంలో తలసరి ఆదాయం 12 శాతం ఎక్కువ గా ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గాజువాకలో స్టీల్ ప్లాంట్ కి నిధులు విడుదల చేయించి అక్కడ కూడా తలసరి ఆదాయాన్ని పెంచారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు, కుతంత్రాలతోనే గడిపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను కించపరచాలంటే భయపడే పరిస్థితి కల్పించిందని హెచ్చరించారు. గతంలో క్రైమ్ రేటుతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో క్రైమ్ రేట్ చాలా తగ్గింది అని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధానిగా అమరావతి కావాలనే ఉద్యమాలు, పోరుబాటల నుంచి విడుదల కలిగించి సుందరమైన ప్రదేశంగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దే అని ఆయన తెలియజేశారు. చంద్రబాబు రాష్ట్రానికి ఎంత అవసరమో ప్రజలు గుర్తించారని తెలుగువారు ఉన్నంతకాలం చంద్రబాబును మర్చిపోలేరని ఆయన తెలిపారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26

## ఎట్టకేలకు సైతార్ పెట్ రోడ్డుకు మోక్షం...

- 50 లక్షల రూపాయలు వ్యయంతో పనుల ప్రారంభం..
- పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



గాజువాక బైపాస్ రోడ్డు నుండి ఎలమంచిలి పట్టణంలో నిత్యం వేలాదిగా వాహనాలు రాకపోకలు సాగుతూ ఉంటాయి. గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు గోతులు మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా పట్టణంలోకి వచ్చే ఈ రోడ్డు నిత్యం రద్దీగానే ఉంటుంది. ఈ రోడ్డును వెడల్పు చేసి తారు రోడ్డు నిర్మాణం చేస్తామంటూ ఇప్పటివరకు చెప్పుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తారు రోడ్డు నిర్మాణం తక్షణమే జరిగేలా చర్యలు తీసుకోవడంతో గురువారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మిగతా 8..లో

## నర్సీపట్నం ఆయుష్ ఆసుపత్రిలో త్వరలో పంచకర్మ సేవలు

- స్పీకర్ సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం
- కమిటీ చైర్‌పర్సన్ చింతకాయల పద్మావతి

**నర్సీపట్నం : ప్రభాతవార్త**



నర్సీపట్నం ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి, ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం మరియు రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం వంటి అంశాలపై కమిటీ సభ్యులు ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి సిహెచ్. పద్మావతి మాట్లాడుతూ... ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు, గౌరవనీయులైన స్పీకర్ గారి సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, రోగుల వ్యాధులను అనుసరించి వారికి ప్రత్యేకంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు.

మిగతా 8..లో

## శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ దంపతులు

**సింహాచలం, ఫిబ్రవరి 5: ప్రభాతవార్త**



విశాఖపట్నం ఆధ్యాత్మిక కేంద్రం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ తన సతీమణితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి పూసపాటి సునీల్ కుమార్, జూనియర్ సహాయకులు వరాహ నరసింహం స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ఆలయ పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలను అనుసరించి స్వామివారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులు సింహాచల క్షేత్రంలోని అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా 8..లో

## పారదర్శకంగా 27 మద్యం బార్లకు లైసెన్సుల మంజూరు

- లాటరీ ప్రక్రియను పర్యవేక్షించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**





విశాఖపట్నం డివిజన్ పరిధిలోని నోటిఫైడ్ బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించిన లైసెన్సుల ఎంపిక ప్రక్రియను సోమవారం పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించారు. లాటరీ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి స్వయంగా పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో మొత్తం 52 నోటిఫైడ్ బార్లకు గాను 27 బార్లకు దరఖాస్తులు అందాయని వాటిలో మూడు బార్లకు ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు రాగా, మిగిలిన బార్లకు సింగిల్ అప్లికెంట్లు మాత్రమే ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. బహుల దరఖాస్తులు వచ్చిన బార్లకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడంతో పాటు, ప్రతి బార్‌కు ఆర్1, ఆర్2 రిజర్వ్ అభ్యర్థులను కూడా ఖరారు చేశామన్నారు. డ్రాలో ఎంపికైన అభ్యర్థులు రూ.18.5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిపాజిట్ చెల్లించిన వెంటనే ప్రొవిజనల్ లైసెన్స్ జారీ చేసి, తక్షణమే వ్యాపార కార్యకలాపాలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పూర్తి లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాలలో చెల్లించే వెసులుబాటు కల్పించగా, రెండు, మూడో సంవత్సరాల్లో లైసెన్స్ ఫీజుపై ఏటా 10 శాతం పెంపు ఉంటుందని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, చట్టాలకు కట్టుబడి, నిర్ణీత ప్రాంగణాల్లోనే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విక్రయాలు, నిబంధనల అమలుపై నిశిత పర్యవేక్షణ చేపడతామని, ఉల్లంఘనలు జరిగితే కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని జేసీ ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీసీ రామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, ఇతర అధికారులు, ఆశావహులు పాల్గొన్నారు.

# విశాఖను కుదిపేస్తున్న బాంబు బెదిరింపులు!

- ఏయూ, కోర్టు లక్ష్యంగా అజ్ఞాత హెచ్చరికలు
- ఐఎస్ఆర్‌వేళ అప్రమత్తమైన భద్రతావ్యవస్థ
- బాంబ్ స్క్వాడ్ తనిఖీలతో ఊపిరి పీల్చుకున్న నగరం

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

విశాఖ నగరాన్ని వరుస బాంబు బెదిరింపులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల కోర్టు ఆవరణలో బాంబు పెట్టామంటూ వచ్చిన బెదిరింపు కాల్ మరిచిపోకముందే, ఇప్పుడు ప్రతిష్టాత్మకమైన ఆంధ్రా యూనివర్సిటీలో బాంబు పెట్టామని అజ్ఞాత వ్యక్తి పంపిన ఈమెయిల్ నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. గురువారం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల విభాగానికి వచ్చిన ఈమెయిల్‌తో అధికారులు అప్రమత్తమై త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో ఈస్ట్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో త్రీటౌన్ సీఐ పైడయ్య ,బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ఏయూ ప్రాంగణాన్ని అణువణువూ తనిఖీ చేశాయి. విస్తృత పరిశీలన అనంతరం ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించడంతో అధికారులు, విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఈమెయిల్ పంపిన వ్యక్తి ఆచూకీపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం





చేశారు. ఇదిలా ఉండగా, తాటిచెట్లపాలెం ప్రాంతంలో చెత్తకుప్పలో పడేసిన స్కూల్ బ్యాగ్‌లో వెలుగులు కనిపించడంతో అది బాంబేమోనన్న అనుమానంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టగా, అది పిల్లలు



ఆడుకునే లైటింగ్ బొమ్మగా తేలింది. ప్రమాదం లేదని నిర్ధారించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వరుస సంఘటనల నేపథ్యంలో నగరవ్యాప్తంగా భద్రతా చర్యలను పోలీసులు మరింత కఠినతరం చేశారు. ఈ నెల 15 నుంచి విశాఖలో ఐఎస్ఆర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేశారు.

## ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ త్వరితగతిన పూర్తి చేయాలి

- క్రైసిస్ గ్రూప్ మేనేజ్మెంట్ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



జిల్లా ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసేలా సంబంధిత శాఖలు, పరిశ్రమల యాజమాన్యాలు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పాతబడిన, పనికిరాని యంత్రాలు, స్క్రాప్, నిరుపయోగ సామగ్రిని తొలగించి, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన క్రైసిస్ గ్రూప్ జిల్లా స్థాయి సమావేశంలో వివిధ అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ నెల 17 నుంచి విశాఖపట్నంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ నేపథ్యంలో అన్ని పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేయాలని, ఉద్గారాలు.. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణంగా అనుమతించిన స్థాయిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలకు సంబంధించిన వివరాలను క్రైసిస్ గ్రూప్ మెంబర్ సెక్రటరీ, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేశ్ వివరించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ భద్రతా విభాగ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సివిల్ డిఫెన్స్ డిప్యూటీ కమాండెంట్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో ప్రదర్శన చేస్తున్నారు

: రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



**(అడ్డ రోడ్డు, ప్రభాతవార్త)**


మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శలు పేరుమీద రోడ్లపై ప్రదర్శనలు చేస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవ చేశారు గురువారం సాయంత్రం మంత్రి నివాసం వద్ద నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజా స్వామ్యంలో అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రజల్లోకి రావచ్చని ఆమె స్పష్టం చేశారు. జగన్ పరామర్శల పేరుతో ప్రదర్శనలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. పరామర్శలకా లేక విధ్వంసానికా అన్నది జగన్‌కే తెలియడం లేదని విమర్శించారు. మిర్చి యార్డుల్లో వైసీపీ నాయకులు “రప్పా, రప్పా” అంటూ ఉద్రిక్తత సృష్టించారని, రైతుల కలల్లో కారం కొట్టారని అనిత మండిపడ్డారు. గంజాయి నిందితులు, రౌడీషీటర్లను పరామర్శల పేరుతో జగన్ ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. అనంతపురం సమీపంలో జరిగిన హెలికాప్టర్ డ్రామా ప్రజలందరికీ తెలిసిందేనని, పల్నాడు జిల్లాలో బెట్టింగ్ ఘటనల్లో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించే క్రమంలో ఇద్దరు సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు.

మిగతా 8..లో

## ఉపమాకలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం..

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**

మండలం లోని ఉపమాకలోని శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి



కోటేశ్వరరావు ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భారీ సంఖ్యలో హాజరైన భక్తులు ఆయన ప్రవచనాలకు ముగ్ధుల య్యారు. ఈ కార్యక్రమానికి ముందుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి



వార్షిక కళ్యాణానికి సంబంధించిన పోస్టర్‌ను చాగంటి కోటేశ్వరరావు, హోంమంత్రి అనిత కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి వారి వార్షిక కళ్యాణానికి తప్పక హాజరుకావాలని

మిగతా 8..లో

## ప్రజా జీవితానికే మొదటి ప్రాధాన్యత

- దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్
- పోటెత్తిన అభిమానులు కార్యకర్తలతో వంశీకృష్ణ జన్మదిన వేడుకలు
- నగర నలుమూలల నుంచి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

భారీ గజమాలలు, కేకులతో సందడిగా మారిన వాతావరణం ప్రజా జీవితానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. నియోజవర్గ అభివృద్ధి పాటు ప్రజల ఉన్నతకి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్యాంప్ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నియోజవర్గానికి చెందిన అన్ని వార్డుల కూటమి నాయకులు, నాయకులు, అధికారులు, అనధికారులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై వంశీకృష్ణ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కనకమహాలక్ష్మి దేవస్థానం వేద పండితుల చే ఆశీర్వాదం అందుకున్నారు. తదుపరి వార్డు అధ్యక్షులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భారీ సంఖ్యలో హాజరై సందడి వాతావరణాన్ని తలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదహారేళ్లుగా రాజకీయ రంగంలో ఉన్నానని ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ప్రజలకు సేవ చేయడంలో మాత్రం ముందుండేవాడినని తెలియజేశారు. రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ ఓటమి చెందానని అయితే మూడోసారి భారీ మెజారిటీతో దక్షిణ నియోజకవర్గం ప్రజలు తనను ఆశీర్వదించారు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మరింత కష్టపడి పనిచేసి నియోజవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. తన జన్మదిన పురస్కరించుకొని ప్రత్యక్షంగా వేలాది సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.







మొదటి పేజీ తరువాయిలు

## ఉపమాకలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం..



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ని మంత్రి అనిత ఆహ్వానించారు. చాగంటి కోటేశ్వరరావు ని మంత్రి అనిత ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో చాగంటి ప్రవచన కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని, సంతోషాన్ని ఇచ్చిందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఈ అద్భుతమైన ప్రవచనానికి చాగంటి కోటేశ్వరరావు కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఉపమాక శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తి పరవశంతో మార్మోగింది. ప్రవచన వర్షిని చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను వినేందుకు సామాన్య భక్తులు మాదిరిగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మంత్రివర్యులో ఉండి కూడా మెట్లు మీద ఉండి ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కొండబాబు, బుజ్జి, గింజల లక్ష్మణరావు,అమలకంటి అబద్ధం, చించెలుపు ప్రదీప్, గోసల శ్రీకాంత్, కురం దాసు నూక రాజు, దేవర సత్యనారాయణ, వెలగా శ్రీనివాసరావు, సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (సింకుల రాజు) ,మీగడ సత్యనారాయణమూర్తి ,కట్రీ వెంకట సత్యనారాయణ( కేవీ), తోటేటి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, అయినంపూడి అప్పలరాజు, గుర్రం రామకృష్ణ, వినోద్ రాజు, వైబోయిన వెంకటరమణ ఉన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి పరామర్శల పేరుతో ప్రదర్శనచేస్తున్నారు

ఈ సంఘటనలన్నీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగమే అని అన్నారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలను తొక్కించుకుని వెళ్లడం ఎన్నైనా చూశారా అని ప్రశ్నించారు. మళ్లీ పోలీసులపై నిందలు వేయడం వైఎస్సీపీ నేతల అలవాటుగా మారిందన్నారు. మాజీ సీఎం జగన్‌కు భద్రత కల్పిస్తామని, కానీ వైసీపీ నేతలు అనుమతి తీసుకోకుండా కార్యక్రమాలు నిర్వహించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. పోలీసులు క్రమశిక్షణగా వేస్తే వారిపైనే తిరగబడుతున్నారని విమర్శించారు. వారానికోసారి బెంగళూరు నుంచి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబుపై కూడా హోంమంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిత్యం బూతులు మాట్లాడే నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబుపై కన్నీరు పెట్టించి ప్రజలే ఎన్నికల్లో కేవలం 11 సీట్లు ఇచ్చారని వ్యాఖ్యానించారు. జగన్ అంబటి రాంబాబును పరామర్శించేందుకు ఉదయం 10:40కి బయలుదేరి సాయంత్రం 4:40కి చేరుకున్నారని, తిరుగు ప్రయాణంలో మాత్రం 30 నిమిషాల్లో ఇంటికి చేరుకున్నారని వివరించారు. కావాలనే 6–7 గంటలు రోడ్లపై ప్రదర్శన చేశారని ఆరోపించారు. గత ఏడాదిన్నర కాలంలో వైసీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశామా అని ప్రశ్నించారు. తిరుమల అంశంపై కూడా హోంమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి ప్రసాదంలో నెయ్యి లేకుండా లడ్డూ తయారీ జరిగిందని, అదే లడ్డూను అయోధ్యకు పంపించామని తెలిపారు. గత ఐదేళ్లలో తిరుమల కొండపై మహా పాపం జరిగిందని, సిట్ నివేదికలో కల్తీ జరిగినట్లు తేలిందన్నారు.చంద్రబాబు నాయకత్వంలో నైతిక విలువలతో రాజకీయాలు చేస్తున్నామని,కక్ష సాధింపు తమకు తెలియదని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని అంతం చేసినది చంద్రబాబు నాయుడే నని, మత కలహాలను కూడా ఆయన నియంత్రించారని గుర్తు చేశారు. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తోందని, రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, పరిశ్రమలు కూడా ఏర్పడుతున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ దంపతులు



ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి దివ్య రూపం, క్షేత్ర ప్రాశస్త్యం గురించి వివరించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ఆశీర్వచనంతో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. స్వామివారి జ్ఞాపిక (చిత్రపటం) మరియు పవిత్ర ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఆయుష్ ఆసుపత్రిలో త్వరలో పంచకర్మ సేవలు

అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా యోగాలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి తక్కువ సమయంలో ఉపశమనం కలిగించే కీళ్లనొప్పుల సేవలను ఆయుర్వేదం ద్వారా అందుబాటులోకి తీసుకురానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో పంచకర్మ థియేటర్ ఏర్పాటు అవశ్యకతను స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి దృష్టికి తీసుకువెళ్లామని వారు పేర్కొన్నారు. మహాశివరాత్రికి ఉచిత వైద్య శిబిరం: ఈ నెల 16వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, బలిఘట్టం శివాలయం ఆవరణలో ప్రజల సౌకర్యార్థం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.ఎస్. యశోదా దేవి, కమిటీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్. సీతా చంద్రిక, పి. దేవానంద్, కె. మోనిక పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సైతార్ పేట్ రోడ్డుకు మోక్షం...

ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి వేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. 50 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, జనసేన నాయకులు ఊటకూరి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి రూప్సీ, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, లాలం సోమునాయుడు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఆర్ అండ్ బి ఈ ఈ ఎన్ సాంబశివరావు, జేఈ సత్యవాణి, మున్సిపల్ ఏఈ నానాజీ, సానిటరి ఇన్స్పెక్టర్ వల్లా శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ చిరంజీవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మత్తు క్షణికం.. భవిష్యత్ శాశ్వతం

- మాదకద్రవ్యాలపై అవగాహనతోనే భవిష్యత్ రక్షణ
- డ్రగ్స్‌కు దూరంగా యువత - విశాఖలో అవగాహన సదస్సు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



మాదకద్రవ్యాల వినియోగం వల్ల శరీర, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, యువత తమ భవిష్యత్తును స్వయంగా నాశనం చేసుకునే ప్రమాదం ఉందని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి సూచించారు. ఆయన ఆదేశాల మేరకు విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి సి ఎస్ సి) ,యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ సంయుక్తంగా విశాఖపట్నంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీఎస్సి అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రీ నాయకత్వం వహించారు. ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శరీరం, మనస్సు, ఆరోగ్యం మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితం , కుటుంబంపై పడే దుష్ప్రభావాలను వివరించారు. అలాగే మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద ఘటనలను సంబంధిత అధికారులకు తెలియజేయాల్సిన ఫిర్యాదు విధానాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సు ముగింపులో యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ పవన్ కార్తీక్ మాట్లాడుతూ, హోటల్ మరియు హాస్పిటాలిటీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలు, కెరీర్ అభివృద్ధి మార్గాలపై విలువైన సూచనలు అందించారు. ఆయన మాటలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సహకరించి అనుమతినిచ్చిన ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు మిస్టర్ పార్థసారథికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. యువతను చైతన్యవంతులను చేస్తూ మాదకద్రవ్య రహిత, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



## అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం

- పంచాయతీరాజ్ రిటైర్డ్ ఎస్‌ఈ ఆస్తుల వెనుక రహస్యాలు..!
- విశాఖ కేంద్రంగా నాలుగు జిల్లాల్లో ఏకకాల సోదాలు
- పంచాయతీరాజ్ శాఖలో ఏళ్లుగా నడిచిన అక్రమాలపై దృష్టి
- రిటైర్మెంట్ తర్వాత కూడా వదలని ఏసీబీ వేట
- భారీ అక్రమాస్తులు, కీలక పత్రాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

పంచాయతీరాజ్ శాఖలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న అవినీతిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో పంచాయతీరాజ్ శాఖకు చెందిన విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావుపై విశాఖపట్నం కేంద్రంగా నాలుగు జిల్లాల్లో ఏకకాల సోదాలు నిర్వహించడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గురువారం ఉదయం నుంచే విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు, అలాగే హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి ప్రాంతాల్లో ఉన్న శ్రీనివాసరావు నివాసాలు, బంధువులు, సన్నిహితుల ఇళ్లలో ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముందస్తు సమాచారం, పక్కా ఆధారాల మేరకే ఈ దాడులు నిర్వహించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పంచాయతీరాజ్ శాఖే కేంద్రం శ్రీనివాసరావు తన సేవాకాలంలో పంచాయతీరాజ్ శాఖలో కీలక పదవుల్లో పనిచేశారు. గ్రామీణ రహదారులు, భవనాల నిర్మాణాలు, మౌలిక వసతుల పనుల్లో పెద్ద మొత్తంలో నిధుల వినియోగం ఉండటంతో, ఈ శాఖలో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే శ్రీనివాసరావు ఆస్తులపై ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. బంధువుల పేర్లపై ఆస్తుల అనుమానం సోదాల్లో శ్రీనివాసరావు పేరుతో పాటు ఆయన బంధువులు, సన్నిహితుల పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు, భూ లావాదేవీల రికార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా కూడబెట్టిన ఆస్తులను బంధువుల పేర్లపై మళ్లించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా పెరిగే అవకాశమున్న ఆస్తుల విలువ ప్రాథమిక అంచనాల ప్రకారం గుర్తించిన ఆస్తుల విలువ భారీగానే ఉండొచ్చని ఏసీబీ వర్గాలు భావిస్తున్నాయి. స్వాధీనం చేసిన పత్రాలు, డిజిటల్ డేటా పూర్తిగా పరిశీలించిన తర్వాత మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు. రిటైర్మెంట్‌తో తప్పించుకోలేరు! ఇటీవల రిటైర్డ్ అధికారులపైనా ఏసీబీ చర్యలు పెరుగుతున్నాయి. పదవీ విరమణ అవినీతి నుంచి విముక్తి కాదన్న సంకేతంగా ఈ దాడులను అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఘటనతో పంచాయతీరాజ్ శాఖలో అవినీతికి పాల్పడిన ఉద్యోగుల్లో భయం నెలకొనడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.

## డ్రైవర్ నిజాయితీ.. వెతికి మరీ బ్యాగ్ అప్పగింత

గాజువాక, ఫిబ్రవరి 5: ప్రభాతవార్త



నేటి స్వార్థపూరిత సమాజంలో ఇంకా మానవత్వం వెల్లివిరుస్తూనే ఉంది. తోటి వ్యక్తి కష్టాన్ని తన కష్టంగా భావించిన ఒక ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నారు. ఆటోలో మర్చి పోయిన బ్యాగ్‌ను ప్రయాణికుడికి క్షేమంగా అప్పగించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అసలేం జరిగిందంటే.. గురువారం ఉదయం గాజువాక నుంచి అనకాపల్లికి ఒక ప్రయాణికుడు ఆటోలో వెళ్లారు. గమ్యస్థానం చేరుకున్నాక ఆ ప్రయాణికుడు తన వెంట తెచ్చుకున్న బ్యాగ్‌ను ఆటోలోనే మర్చిపోయి దిగిపోయారు. ఆటో డ్రైవర్ యథావిధిగా అనకాపల్లి నుంచి తిరిగి గాజువాక వస్తుండగా, లంకెలపాలెం సమీపంలో ఆటో సీటు వెనుక ఉన్న బ్యాగ్‌ను గమనించారు. దీనిని గుర్తించిన వెంటనే ఏమాత్రం ఆలోచించకుండా, ఆ డ్రైవర్ మళ్లీ వెనక్కి అనకాపల్లికి వెళ్లి, ఆ ప్రయాణికుడిని వెతికి పట్టుకుని బ్యాగ్‌ను భద్రంగా అప్పగించారు. బ్యాగ్‌లో విలువైన వస్తువులు, పత్రాలు ఉన్నట్లు సమాచారం. తన బ్యాగ్ తిరిగి దొరకడంతో ఆ ప్రయాణికుడు డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలుపగా, డ్రైవర్ చూపిన ఈ నిజాయితీని చూసి స్థానికులు ఖిహ్యాట్సాఫ్ఖి చెబుతున్నారు.

## అక్షరాంధ్ర సెంటరును సందర్శించిన జిల్లా కలెక్టర్

- బోధన విధానం, స్వచ్ఛంద ఉపాధ్యాయులు, కమిటీల పనితీరుపై ఆరా

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



వయోజనుల్లో నిరక్షరాస్యతను తగ్గించి అక్షరాస్యతను పెంపొందించడం, ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అక్షరాంధ్ర నిర్వహణ కేంద్రం పనితీరును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. గురువారం రాత్రి యూసీడీ పీడీ సరోజినితో కలిసి సౌత్ జోన్ పరిధిలోని దండుబజార్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ చదువుకుంటున్న వయోజనులు, స్వచ్ఛంద ఉపాధ్యాయులతో మాట్లాడారు. బోధన విధానం, స్వచ్ఛంద ఉపాధ్యాయుల సేవలు, నిర్వహణ కమిటీల పనితీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఉద్దేశాలను సరిగా అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా కల్పిస్తున్న అవకాశాన్ని 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా అక్కడి లబ్ధిదారులతో మాట్లాడి, వివిధ అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## పదో తరగతి పరీక్షలకు సమర్థవంతమైన సన్నద్ధత అవసరం

- జీవీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం. గర్ల్ప్ హైస్కూళ్ల సందర్శనలో జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రైల్వే న్యూ కాలనీ పరిధిలో ఉన్న జీవీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం. గర్ల్స్ హైస్కూళ్లను ఆయన సందర్శించి, పదో తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ అధ్యయన విధానం, సిలబస్ కవరేజ్, ప్రిపరేషన్ ప్లాన్, స్లిప్ టెస్టుల నిర్వహణ, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రశ్నించారు. స్లిప్ టెస్టులు విద్యార్థుల బలాబలాలను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడతాయని, వాటి ద్వారా లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను కచ్చితంగా అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి, వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్థులతో సంభాషించిన ఆయన రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో అధ్యయనం చేయాలని, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు ఆయన వెంట ఉన్నారు.

## నారాయణ సేవలో ఏడువాక దంపతులు

ఆరిలోవ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు, సెక్టార్4, వెర్నిదుర్గానగర్ లో గల శ్రీ వరసిద్ధి వినాయక, సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత శిరిడీసాయి దేవాలయంలో ప్రతి గురువారం జరిగే నారాయణ సేవలో భాగంగా ఈ గురువారం వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు శ్రీమహాలక్ష్మీ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏడువాక దంపతులకు ఘనస్వాగతం పలికి సాలువతో సత్కరించి ఆలయ పురోహితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వెర్నిదుర్గానగర్ సేవా సంఘం సభ్యులతో కలిసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాస రావు, వెర్నిదుర్గా నగర్ సేవా సంఘం అధ్యక్షులు పి ఐ బాలరాజు, ఉపాధ్యక్షులు ఓశెట్టి గురు మూర్తి, సెక్రటరీ చిమ్మిటి కిరణ్ తో పాటు సాయి సేవకులు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇంటి స్వాధీన పత్రాలు అందజేత

ఆరిలోవ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పైనాపిల్ కాలనీ సచివాలయం 12 పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు స్వాధీన పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు హాజరై వారి చేతుల మీదుగా ఇల్లు స్వాధీన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, అర్హులైన వారు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను తో పాటు పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా చిటికెల రాజబాబు

గాజువాక,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



విశాఖ నగర భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా చిటికెల రాజబాబు నియామకం. అఫీషియల్ కాలనీ మహారాణిపేట ఆవరణలో జరిగిన రాజబాబు అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ ముందుగా రాజబాబును పూలమాలవేసి, దుశ్శాలువా కప్పి అభినందించారు. వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి మైనార్టీ మోర్చా కీలకమని అన్నారు ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వము మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు ఓ ఆల్బర్ట్, బిజెపి నేతలు చొక్కాకుల రాంబాబు, అత్తిలి శంకర్రావు, దేవర చంద్రశేఖర్, రామ్ కుమార్ , వర జాకప్, రజియా, వర్మ, వాసుపల్లి రామారావు, సిహెచ్ మంజుల కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వంశీ కృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, ప్రభాతవార్త



విశాఖపట్నం జనసేన పార్టీ మహా విశాఖ నగరపార్టీ అధ్యక్షులు,దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు 29వ వార్డు జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో అమెరికన్ ఓల్డేజీ హోమ్ లో ఘనంగా జరిగాయి ముఖ్యంగా ఓల్డ్ ఏజ్ హోమ్ లో కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మంచి మనిషి ప్రజానాయకుడు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ దక్షిణ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో శాసనసభకు ఎన్నికై ప్రజలందరి మనల్ని పొందిన మనసున్న నాయకుడు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారని దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఒకవైపు పార్టీని మరోవైపు కార్యకర్తలని ఇంకొక వైపు నియోజకవర్గాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్న మన అందరి అభిమాన నాయకుడికి మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ స్వామివారి ఆశీస్సులతో ఎల్లప్పుడూ శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## స్పర్శ లెప్రసీ నివారణ...

విపక్షతను అంతం చేద్దాం, గౌరవాన్ని కాపాడుదాం

గాజువాక,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త




:66వ వార్డులో స్పర్శ లెప్రసీ (కుష్టు వ్యాధి) నివారణ – విపక్షతను అంతం చేద్దాం, గౌరవాన్ని కాపాడుదాం అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు నవాబ్‌నగర్–అజీమాబాద్ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66వ వార్డు మాజీ కార్పొరేటర్, టీడీపీ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వచ్చే వ్యాధి కాదని, దీనికి పూర్తిస్థాయి మందులు అందుబాటులో ఉన్నాయని, వ్యాధి నయం అవుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా స్నేహపూర్వకంగా మెలగాలని, ఐక్యతతో ఉన్నప్పుడే ప్రాంతం, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, మైనార్టీ నాయకులు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 2/6/2026 12:55 AM Page 1



## రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు

**- ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజలను భయపెట్టిన జగన్: గంటా**

**పద్మనాభం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎలాంటి తప్పుల్లేని పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో అందజేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలియజేశారు. పద్మనాభం మండలం పెంట గ్రామంలో గురువారం జరిగిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారం పిచ్చితో జగన్మోహన్ రెడ్డి ప్రజల పాస్ పుస్తకాల పైనా.. సర్వే రాళ్ల పైనా.. ఫోటో ముద్రించుకున్నారని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో భయపెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమం.. మరో వైపు అభివృద్ధితో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నదన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. దశాబ్దాలుగా ఈ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతుల నుంచి భూములను స్వాధీనం చేసుకునే పరిస్థితి లేదని, మధ్యే మార్గంగా రెండు వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీఒ సంగీత్ మాధుర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమున రామస్వామి నాయుడు, ఎమ్మార్వో ఆనంద్, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, సర్పంచ్ పావని, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, కె. దామోదరరావు, కళ్ల నగేష్ కుమార్, కోరాడ రమణ, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కురుమున లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**మాధవధార :ఫిబ్రవరి 05:ప్రభాతవార్త**



ప్రజలకు రవాణా శాఖ సేవలు మరింత సులభంగా అందించాలనే ఉద్దేశంతో విశాఖ జిల్లా రవాణా కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్టు ఉప రవాణా కమిషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్ లో అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ హెల్ప్ డెస్క్ ద్వారా రవాణా శాఖ కార్యాలయానికి వచ్చే ప్రజలకు డ్రైవింగ్ లైసెన్స్, లెర్నర్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, వాహన బదిలీ, చిరునామా మార్పు, డూప్లికేట్ సర్టిఫికెట్, పర్మిట్లు వంటి సేవలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ హెల్ప్ డెస్క్ పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారు, ఆన్లైన్ విధానంపై అవగాహన లేని వారికి ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి వ్యక్తి మొదట హెల్ప్ డెస్కును సంప్రదించి, తరువాత సంబంధిత కౌంటర్ కి వెళితే పనులు వేగంగా అవుతాయని ప్రజలు గమనించాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. వాహన రిజిస్ట్రేషన్కు సంబంధించిన సేవల కోసం హెచ్ టి టి పి ఎస్ :వాహన్.పరివాహన్.జీ.ఓ.వి.ఇన్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ సేవల కోసం హెచ్ టి టి పి ఎస్://సారథి.పరివాహన్.జీ.ఓ.వి.ఇన్ వెబ్ సైట్ల ద్వారా అన్ని సేవలను స్వయంగా ఆన్లైన్ లో పొందవచ్చన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కార్యాలయాల్లో నిర్లోని సమయాన్ని వృధా చేసుకోకుండా ఆన్లైన్ సేవలను ఉపయోగించుకోవాలని ఉప రవాణా కమిషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు.

## మత్తు క్షణికం.. భవిష్యత్ శాశ్వతం

**- మాదకద్రవ్యాలపై అవగాహనతోనే భవిష్యత్ రక్షణ డ్రగ్స్కు దూరంగా యువత - విశాఖలో అవగాహన సదస్సు**

**(విశాఖ క్రైమ్ ప్రభాత వార్త)**




మాదకద్రవ్యాల వినియోగం వల్ల శరీర, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, యువత తమ భవిష్యత్తును స్వయంగా నాశనం చేసుకునే ప్రమాదం ఉందని నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి సూచించారు. ఆయన ఆదేశాల మేరకు విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి సి ఎస్ సి) ,యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ సంయుక్తంగా విశాఖపట్నంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్లో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీఎస్సి అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రీ నాయకత్వం వహించారు. ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శరీరం, మనస్సు, ఆరోగ్యం మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితం , కుటుంబంపై పడే దుష్ప్రభావాలను వివరించారు. అలాగే మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద ఘటనలను సంబంధిత అధికారులకు తెలియజేయాల్సిన ఫిర్యాదు విధానాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సు ముగింపులో యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ పవన్ కార్తీక్ మాట్లాడుతూ, హోటల్ మరియు హాస్పిటాలిటీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలు, కెరీర్ అభివృద్ధి మార్గాలపై విలువైన సూచనలు అందించారు. ఆయన మాటలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సహకరించి అనుమతినిచ్చిన ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు మిస్టర్ పార్థసారథికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. యువతను చైతన్యవంతులను చేస్తూ మాదకద్రవ్య రహిత, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## తిరుమల లడ్డూ అంశంపై తప్పుడు ప్రచారాలు ఆపాలి

**- తిరుమలలో కొబ్బరికాయలు కొట్టిన వైఎస్ఆర్టీయూసీ నేత పిట్టా రెడ్డి**

**గాజువాక,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**



పవిత్రమైన తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్తో పాటు కూటమి నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించిన సిట్ చార్జ్షీట్లో స్పష్టమైందని వైఎస్ఆర్టీయూసీ గాజువాక నియోజకవర్గం అధ్యక్షులు పిట్టా రెడ్డి అన్నారు. ఈ అంశంపై హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా కూటమి నేతలు వ్యవహరించారని విమర్శించారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని పలు పట్టణ కేంద్రాల్లో నెయ్యి కల్తీ అంశాన్ని వక్రీకరిస్తూ, సిట్ చార్జ్షీట్కు విరుద్ధంగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, వై.వి. సుబ్బా రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిల ఫోటోలతో తప్పుడు, అపవాదుల పోస్టర్లు ఏర్పాటు చేసి వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొంటూ, బాధ్యులైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో కొబ్బరికాయలు కొట్టి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇకనైనా నీచమైన రాజకీయ ప్రచారాలు మానేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై దాడులు చేయడం ఆపి, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిట్టా రెడ్డి కోరారు.

## వేసవిలో కరెంటు కొరత లేకుండా ముందస్తు చర్యలు

**గాజువాక,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**



ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు, వేసవి కాలంలో కరెంటు కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలుగా పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డులో విద్యుత్ పనులను గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, ఎ పి ఇ పి డి సి ఎల్ మల్కాపురం సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ కలిసి పర్యటించి, పలు గ్రామాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పాడైపోయిన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు సన్నటి లక్ష్మితో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గంటల్లోనే భారీ చోరీ ఛేదన - ఇద్దరు మహిళా నేరస్తుల అరెస్ట్

**- 280 గ్రాముల బంగారం స్వాధీనం**

**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన క్రైమ్ డిసిపి లత మాధురి**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**






నగదు, బంగారు ఆభరణాల చోరీ కేసును విశాఖ నగర నాల్గవ పట్టణ క్రైమ్ పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఈ ఘటనలో ఇద్దరు మహిళా నేరస్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువైన 280 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి (క్రైమ్స్) కె. లతా మాధురి వివరాలను వెల్లడించారు. బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురానికి చెందిన వోల్లా జ్యోతి (35) ఫిబ్రవరి 3న తన తల్లితో కలిసి రత్నాచల్ ఎక్స్ప్రెస్లో విశాఖపట్నం చేరుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్కు ఆటోలో వెళ్తుండగా, ఆమె బ్యాగులో ఉన్న బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. మరుసటి రోజు నగలు కనిపించకపోవడంతో బాధితురాలు "డయల్ 112" ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ , డిసిపి (క్రైమ్స్) కె. లతా మాధురి ఆదేశాల మేరకు ఇంచార్జి ఎసిపి (క్రైమ్స్) ఎ. నరసింహమూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం రైల్వే న్యూ కాలనీ జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. వారు పాత నేరస్తులు కొత్తవలస, విజయనగరం జిల్లాకు చెందిన మేకల గంగ (50), గొట్లం, అనకాపల్లి జిల్లాకు చెందిన రావుల ఎల్లారమ్మ (44) లుగా గుర్తించారు..వారి వద్ద నుంచి రెండు బంగారు నెక్లెస్లు, ఆరు గాజులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించినందుకు ఇన్స్పెక్టర్ కె. రామారావు, డీఎస్ఐ గణపతిరావు, ఏఎస్ఐ రామకృష్ణ, హెచ్సీ గోపికృష్ణతో పాటు పలువురు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజా రవాణాలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే "డయల్ 112"కు సమాచారం ఇవ్వాలని క్రైమ్ డిసిపి లతా మాధురి సూచించారు.

## వైశ్యుల శ్మశాన వాటికిలకి స్థలాలు కేటాయించాలి

**పద్మనాభం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**




మండలంలో అనంతవరం గ్రామాలలో ఉన్న వైశ్యులకు శ్మశాన వాటికలకి స్థలాలు కేటాయించాలని గందవరం వాసవీ క్లబ్ సభ్యులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినత పత్రంను అందజేసారు. గురువారం పెంట గ్రామంను సందర్శించిన ఎమ్మెల్యే గంటాతో వాసవీ క్లబ్ ప్రతినిధులు పి సత్యనారాయణ, రామారావు, వెంకట్రావు, లక్ష్మణరావు, అప్పలరాజు మాట్లాడుతూ వాసవీ క్లబ్ ద్వారా మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న పేదలకు, పేదవిద్యార్థులకు అనేక రకాలగా వేలాది రూపాయల వ్యయంతో సేవలను అందిస్తున్నారని వివరించారు అయితే ఈ గ్రామాలలో ఉన్న వైశ్యులకు శ్మశాన వాటికలు లేక నానా అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా తమ కులానికి ప్రత్యేక శ్మశాన వాటికలకి స్థలాలు కేటాయించాలని కోరారు.

## మద్యపాన బానిసకు పోలీసుల మానవీయ చేయూత

**- డీఅడిక్షన్ సెంటర్కు తరలింపు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



మద్యపానానికి బానిసై కుటుంబ జీవితాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిని మార్గదర్శనం చేసి, పునరావాస కేంద్రానికి చేర్పించడంలో పెందుర్తి పోలీసులు మానవీయ దృక్పథంతో వ్యవహరించారు. పెందుర్తి మండలం పెనుగాడి గ్రామానికి చెందిన అంగటి సంతోషి (35) తన భర్త అంగటి సూరిబాబు మద్యానికి బానిసై కుటుంబాన్ని వేధిస్తున్నాడని పెందుర్తి పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. తన భర్తను శిక్షించకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మార్చేందుకు డీఅడిక్షన్ సెంటర్కు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ వెంటనే స్పందించి, మానవీయ దృక్పథంతో చర్యలు చేపట్టారు. తన సిబ్బంది సహకారంతో పెందుర్తి చినముషిడివాడలోని "న్యూ లైఫ్ డ్రగ్ రిహ్యాబిలిటేషన్ సెంటర్"లో సదరు వ్యక్తిని చేర్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పోలీసుల తక్షణ స్పందన, కుటుంబానికి చూపిన సహకారంపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పెందుర్తి పోలీసులను హృదయపూర్వకంగా అభినందించారు. ఇలాంటి సందర్భాల్లో శిక్ష కంటే మార్గదర్శనమే ముఖ్యమని, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకురావడమే పోలీసుల లక్ష్యమని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు.

## కానిస్టేబుల్ పై బీరు సీసాతో దాడికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ పై పగిలిన బీరు సీసాతో దాడికి ప్రయత్నించిన వ్యక్తిని కంచరపాలెం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ నెల 3న సాయంత్రం కంచరపాలెంలోని కప్పరాడ ప్రాంతంలో కొంతమంది యువకులు బహిరంగంగా మద్యం సేవించి న్యూ సెన్స్ చేస్తూ ఉండగా విధుల్లో ఉన్న కానిస్టేబుల్ నారాయణ అక్కడికి చేరుకొని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించరాదని, ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని వారికి సూచించారు. దీంతో అక్కడ ఉన్న బంగారు రాజేష్ (31) అనే వ్యక్తి మద్యం సేవించిన బీరు సీసాను పగలగొట్టి కానిస్టేబుల్ నారాయణపై దాడి చేయడానికి ప్రయత్నించడమే కాకుండా హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడ ఉన్న యువకులు రాజేష్ ను అడ్డుకోవడంతో వెంటనే కానిస్టేబుల్ నారాయణ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోగా దాడికి ప్రయత్నించిన రాజేష్ పలాయనం చిత్తగించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా గురువారం రాజేష్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ కే రవి కుమార్నేతృత్వంలో కంచరపాలెం ఎస్సై భాస్కరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## రైతుల భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**పద్మనాభం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



ఆరుగాల కష్టపడి పంటలు పండించి ప్రజల ఆకలి తీరుస్తున్న రైతుల సమస్యలను భూసమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం పెండ గ్రామంలో సర్పంచ్ బోదల పావని ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన పట్టాదారు పాసపుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిధిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం వలె సి ఎం బొమ్మలు వేసుకొనేలా కాకుండా తమ కూటమి ప్రభుత్వం రాజు ముద్రతో పాసపుస్తకాలను అందిస్తుందని అన్నారు. పాసపుస్తకాలు రాని వారు కూడా ఎటువంటి ఆంధోళన పడనవసరం లేదని, త్వరలోనే అందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా మీ భూమి మీహక్కు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న 458 మంది రైతులకు పట్టాదారు పుస్తకాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఒ సంగీత్ మాధూర్, తహాశీల్దారు ఆనందరావు, మండల టీడీపీ అధ్యక్షుడు రమణ ,ఎఎంసి చైర్మన్ రామస్వామినాయుడు, ఎంపిటీసీలు లక్ష్మి,రమణరాజు, నాయకులు దాము, లీలావతి,నందీష్, ఎర్రిబాబు గంగరాజు,కృష్ణంరాజు, రామరాజు, బార్నాల శ్రీను, పాల్గొన్నారు.

## స్వతంత్ర నగర్ కాలనీ పేదలకు న్యాయం

**- స్థానిక అసోసియేషన్లకు జీవీఎంసీ పార్కుల నిర్వహణ: గంటా**

**మధురవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



స్వతంత్ర నగర్ కాలనీలో అనేక ఏళ్లుగా నివాసాలు ఏర్పరచుకున్న పేదలకు న్యాయం చేసేలా శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. స్వతంత్ర నగర్ పార్కును.. దాన్ని ఆనుకున్న ప్రభుత్వ స్థలంలోని ఇళ్లను గురువారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 201419 మధ్యలో తాను మంత్రిగా ఉన్నప్పుడు 30 మందికి ఇళ్ల పట్టాలిచ్చినట్టు చెప్పారని పేర్కొన్నారు. మిగిలిన వారికి కూడా ఇళ్ల పట్టాలివ్వాలని అడుగుతున్న నేపథ్యంలో సాధ్యాసాధ్యాలపై జోనల్ కమిషనర్ ను నివేదిక అందజేయాలని ఆదేశించానన్నారు. చాలా ఏళ్లుగా నివాసాలు ఏర్పరుచుకుని, కరెంట్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించామని, వారిని ఖాళీ చేయించడం కూడా సాధ్యం కాదన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటామని తెలిపారు. 6 వ వార్డులోని యోగా థీమ్ పార్కును స్థానిక అసోసియేషన్ సమర్థంగా నిర్వహిస్తోందని ప్రశంసిస్తూ.. అదే బాటలో 5, 6, 7, 8 వార్డుల్లోని జీవీఎంసీ పార్కుల నిర్వహణ కూడా స్థానికంగా ఉన్న అసోసియేషన్లకు అప్పగించనున్నట్టు చెప్పారు. అన్ని పార్కులలోనూ విధిగా ప్రాథమిక వసతులు సమకూర్చాలన్నారు. జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, ఏసీపీ శాస్త్రి, కూటమి నాయకులు క్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్, కె.అచ్యుతరావు, చెట్టిపల్లి సన్యాసిరావు, వాండ్రాసి అప్పలరాజు, బోయి రమాదేవి, దొరబాబు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు లాభాలు,భూమికి సంరక్షణ

**పద్మనాభం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయ పద్దతులను అవలంబించడం వల్ల రైతులు ఆర్ధికంగా లాభాలు పొందడమే కాకుండా భూమిని సంరక్షించ వచ్చునని మోదల మండల బృందం ప్రతినిధి గణేష అన్నారు. గురువారం మండల వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం, సెర్ప్ సమన్వయంతో వి ఎ ఒ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంను అన్నిశాఖల సమన్వయంతో ముందుకు తీసుకెళ్లవచ్చునని ఆయన అన్నారు. ఈ వ్యవసాయ పద్దతుల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, ALLU SIVALA BHAGAVATHI W/O ALLU SIVALA GOVINDA RAO, previously called ALLU BHAGAVATHI R/O 4-147/5, PNO.14, AJANTHA PARK, RRV PURAM, VIZAG, now changed my name from ALLU BHAGAVATHI to ALLU SIVALA BHAGAVATHI. Henceforth I will be called as ALLU SIVALA BHAGAVATHI for all purposes. (Ro.No.41770)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

यूनियन बैंक ఆఫ్ ఇండియా | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**UMFB-గాజువాక బ్రాంచ్**
పంతులుగారి మేడ ఎదురుగా, గాజువాక-530026, విశాఖపట్నం.
ఫోన్: 9372510511. ఇ-మెయిల్: ubin0810517@unionbankofindia.com

**స్వాధీనత ప్రకటన** [రూల్ 8(1)] (స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB-గాజువాక బ్రాంచ్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **24.10.2025 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు** మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.31,04,789.63 (అక్షరాల ముప్పై ఒక్క లక్షల నాలుగు వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయల మరియు అరవై మూడు పైసలు మాత్రమే)** మరియు ఛార్జీలతో కలిపి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా <u>ఋణగ్రహీతలు/హామీదారులు</u> : **1) M/s శ్రీ దుర్గా జగదాంబ హాస్పిటాలిటీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీ ఆదారి గిరి గోవర్ధన రవిశంకర్,** డి నెం.12-68, గ్రౌండ్ ఫ్లోర్, ప్రశాంతినగర్, రెవెన్యూ వార్డు-71, పులగానిపాలెం రోడ్, పెందుర్తి మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530046. **2) M/s శ్రీ దుర్గా జగదాంబ హాస్పిటాలిటీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీ ఆదారి గిరి గోవర్ధన రవిశంకర్,** డి నెం. 17-134/6, సర్వే నెం.141/3, మెయిన్ రోడ్, వార్డు-71, పెందుర్తి మండలం, సత్యం నాయుడు కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531173. **3) శ్రీ ఆదారి గిరి గోవర్ధన రవి శంకర్, తండ్రి : ఆదారి రామ కృష్ణ,** హెచ్ నెం.17-134/6, పెందుర్తి మండలం, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531173. **4) శ్రీమతి ఆదారి జగదాంబ, భర్త : ఆదారి రామకృష్ణ,** హెచ్ నెం.17-134/6, సత్యం నాయుడు కాలనీ, పెందుర్తి మండలం, సుజాత నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531173. **5) ఆదారి జగదాంబ, భర్త : ఆదారి రామకృష్ణ,** డి నెం.19-4, గాయత్రీ నిలయం, వెలం పేట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531173 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **31.01.2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** UMFB-**గాజువాక బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ.31,04,789.63 (అక్షరాల ముప్పై ఒక్క లక్షల నాలుగు వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయల మరియు అరవై మూడు పైసలు మాత్రమే)** వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

**<u>స్థిరాస్తి వివరములు:</u>**

<u>షెడ్యూల్-ఎ</u> : విశాఖపట్నం, పెందుర్తి రిజిస్ట్రేషన్ సబ్-రిజిస్ట్రార్, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, పెందుర్తి గ్రామం, సర్వే నెం.141/3 భాగం నందు విస్తీర్ణం 218 చ॥గ॥లు లేదా 123.916 చ॥మీ॥లు స్థలం నందు నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఒక్కొక్క అంతస్తు విస్తీర్ణం 580 చ॥అ॥లుతో గల ఆర్సిసి రెసిడెన్షియల్ భవనం, డోర్ నెం.17-134/6, అసెస్మెంట్ నెం.1086437044 తో కలదు. <u>**హద్దులు:**</u> **ఉత్తరం:** 3 అ॥ల కాలువ, **తూర్పు:** మల్లా సుబ్బారావు గారికి చెందిన ఇల్లు, **దక్షిణం:** 10 అ॥ల రోడ్డు, **పడమర:** 3 అ॥ల వెడల్పు గల డ్రైనేజీ.

**(డాక్యుమెంట్ నెం.6245/1980, తేది.26/09/1980,** జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విశాఖపట్నం ప్రకారం శ్రీమతి ఆదారి జగదాంబ గారి పేరున కలదు)

తేది : **31.01.2026** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**
డి.నెం.50-40-1/1, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.
ఫోన్ నెం. 0891-2573432, E-mail: acub.sdbr@gmail.com

**స్వాధీనత ప్రకటన** (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

**<u>Seethammadhara Branch - MORTLN A/c No.58</u>**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీమతి తాసుబిల్లి పద్మావతి,** భర్త : తాసుబిల్లి కనకరాజు(లేటు), డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **2. శ్రీ తాసుబిల్లి రవి కుమార్,** తండ్రి : తాసుబిల్లి కనకరాజు(లేటు), డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **3. శ్రీ తాసుబిల్లి సాగర్ కుమార్,** తండ్రి : తాసుబిల్లి కనకరాజు(లేటు), డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **4. తమడపు శ్రీనివాసరావు,** తండ్రి : టి. ముత్యాలు, డి.నెం.40-1-24/186, కైలాసపురం, మధుసూదన్ నగర్, బస్టాప్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.06.10.2025** నాటికి **రూ.10,18,000/-** (అక్షరాల పది లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) + **తేది.07.10.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **09-10-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది & **సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.14-10-2025**న **వార్త & ది న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్** దినపత్రికలలో ప్రచురించబడినది..

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.04-02-2026**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.06.10.2025** నాటికి **రూ.10,18,000/-**(అక్షరాల పది లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) + **తేది.07.10.2025** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును.

<u>స్థిరాస్తి వివరములు</u>

విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్ఆర్ఓ, జీవిఎమ్సి పరిధిలో, కాపరాడ గ్రామం, పట్టా నెం.3, ఎస్.నెం.60/15, తుమ్మాడపాలెం లోని 122 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో తూర్పు వైపునన 40.44 చ॥గ॥లు లేదా 33.813 చ॥మీ॥ల భూమి అందు డోర్ నెం.57-25-8/1, అసెస్మెంట్ నెం.1086251 మరియు ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.53864 మరియు 364 చ॥అ॥లతో గల ఆర్సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** 3 అ॥ల ఉమ్మడి దారి, ఆ తరువాత స్వర్ణలత గారి ఇల్లు, **దక్షిణం :** 9 అ॥ల ఉమ్మడి దారి, ఆ తరువాత గోవిందమ్మ గారి ఇల్లు, **పడమర :** ఈ ఆస్తికి మరియు హక్కుదారుల ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ, **ఉత్తరం :** జామి జగ్గారావు గారి ఇల్లు. **కొలతలు : తూర్పు నుండి పడమర :** 14" లేదా 4.26 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 26" లేదా 7.92 మీ॥లు.,

తేది : **04-02-2026** సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

## తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా దాడి రమేష్ ప్రమాణస్వీకారం...



ఎలమంచిలి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన దాడి రమేష్ తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. అనకాపల్లిలో జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో దాడి రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దాడి రమేష్‌ను ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ప్రగడ రాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన గొర్లె బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, ఆర్ఎస్ నాగేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు, కరెడ్ల మల్లికార్జునరావు, అశోక్, నమ్మి రమణ, బొద్దపు రమణ, రాజేష్, ప్రవీణ్, సుబ్బయ్య నాయుడు, రాజు, తదితరులు అభినందించారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం..

ఎలమంచిలి ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొనవలసిందిగా కోరారు.

## పోతిరెడ్డి పాలెం జంక్షన్ వద్ద లైట్లకు పనులు ప్రారంభం

### సర్పంచ్ సన్యాసినాయుడు అభ్యర్ధనతో హైవే అధికారులు లైట్లు ఏర్పాటు అంగీకారం

ఎలమంచిలి, ఫిబ్రవరి05, ప్రభాతవార్త



మండలంలోని పోతిరెడ్డి పాలెం జంక్షన్ వద్ద లైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాల నివారించడానికి జంక్షన్ వద్ద లైట్లు ఏర్పాటు చేయమని నేషనల్ హైవే యాజమాన్యాన్ని సర్పంచ్ ఇత్తం శెట్టి సన్యాసినాయుడు గత నెలలో కోరగా, గురువారం రూరల్ ఎస్సై ఉపేంద్ర పర్యవేక్షణలో నేషనల్ హైవే సిబ్బంది లైట్లు ఏర్పాటు చేసే విధంగా పనులను ప్రారంభించారు. దీంతో పోతిరెడ్డి పాలెం జంక్షన్ వద్ద లైట్లు ఏర్పాటు చేసే విధంగా కృషిచేసిన సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూకాంబిక ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గురువారం పరిశీలించారు. త్వరలోనే పునః ప్రారంభం కానున్న అమ్మవారి దేవాలయంనకు మిగిలి ఉన్న పనులను, త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం తో పాటు కొత్త అమావాస్య జాతర జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కార్యవర్గం, సిబ్బంది పూర్ణకుంభం తో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవి కుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పెట్టివేత.. ఇద్దరు నిందితుల అరెస్టు

అనకాపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త):



అక్రమంగా తరలిస్తున్న 100 కేజీల గంజాయిని అనకాపల్లి జిల్లా కోటపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు అందిన సమాచారం మేరకు ఈ నెల 4 తేదీన వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయితో టాటా సఫారీ కారు పట్టుబడింది. ఈ మేరకు అనకాపల్లి డి.ఎస్.పి ఎం శ్రావణి తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించి వివరాలు తెలియజేశారు. కోటపాడు చల్ల వారి కల్లాల వద్ద పోలీసులు ఈనెల 4 తేదీ సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా 100 కేజీల గంజాయి రెండు బస్తాలుగా ఏర్పాటు చేసి కార్లో తరలిస్తున్నట్టు తెలిపారు. కర్ణాటక ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు కారు సంబంధించిన రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు హైదరాబాద్ నుంచి ఒడిస్సా ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి తిరిగి హైదరాబాద్ వస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి ఎం శ్రావణి తెలిపారు.

## జిల్లాలో ఇంటి పన్నులు హోసూర్లో నక్కపల్లి మండలానికి మొదటి స్థానం.. శభాష్ పీవీపీ రాజశేఖర్

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



గ్రామపంచాయతీ ఇంటి పన్నులు వసూలు విషయం లో మండలంలోని ఎన్. నరసాపురం గ్రామ పంచాయతీ తోపాటు బుచ్చిరాజు పేట ,నక్కపల్లి,చిన దొడ్డిగల్లు, చందనాడ గ్రామ పంచాయతీల నుంచి 85 లక్షలకు గాను 70 లక్షలు వసూలు చేసిన నేపథ్యంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ను శభాష్ అంటూ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అభినందించారు. పన్నులు వసూలు విషయంలో అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి మండలంను మొదటి స్థానం దక్కించుకున్న నేపథ్యంలో వారిని ఆ గ్రామ పంచాయతీల సర్పంచులను డిపిఓ సందీప్ ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ మూర్తి ల సమక్షంలో పంచాయతీ రాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ చేతుల మీదుగా రాజశేఖర్ అవార్డ్ అందుకున్నారు. ఇటువంటి స్ఫూర్తి ప్రతి గ్రామ పంచాయతీలో ఉండాలని కృష్ణ తేజ అన్నారు. నక్కపల్లి స్థానంలో నిలబెట్టడం పట్ల ఎంపీడీవో చైతన్య, ఏవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు రాజశేఖర్ అభినందించారు.


## వయోవృద్ధులు అంటే ప్రభుత్వాలకి చిన్న చూపు

అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)



వయోవృద్ధులు అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్న చూపుగా కనిపిస్తుందని వారి పట్ల నిర్లక్ష్య భావంతో ఉన్నారని అనకాపల్లి రోటరీ కంటి ఆసుపత్రి అధ్యక్షులు బుద్ధ రమణాజీ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వి. వి. రమణ రైతు భారతి కళ్యమండపం నందు అనకాపల్లి జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుద్ధ రమణాజీ మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్నవారు అందరూ వృద్ధులేననని కానీ వయోవృద్ధులకు చేసిన ఉపకారం శూన్యం అని అన్నారు. రైల్వే టికెట్స్ లో రాయితీలు ఇవ్వాలని అన్నారు. అధ్యక్షులు కెప్టెన్ అప్పారావు మాట్లాడుతూ వృద్ధులు కు ప్రభుత్వ ఖాళీ స్థలం లో విశ్రాంతి భవనం నిర్మించాలన్నారు. కాండ్రేగుల దుర్గా ప్రసాదరావు కార్యదర్శి మాట్లాడుతూ కాశీ, రామేశ్వరం వంటి పుణ్య క్షేత్రాలు వృద్ధులు దర్శించడానికి రైలు చార్జీలు లో రాయితీలు ఇవ్వాలన్నారు. బొద్దేడ అప్పారావు మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ వృద్ధులు ఓట్లు కావాలి కానీ వారి సంక్షేమం చూడడం లేదన్నారు. సాంభమూర్తి రాజు మాట్లాడుతూ వృద్ధులు ఉద్యమం చేయాలన్నారు. శరగడం నూకరాజు, లక్ష్మి, మద్దాల అప్పారావు కృష్ణప్పారావులు పాల్గొన్నారు. మార్చి నెలలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

## ఉపాధి నిధులు కేంద్రమే భరించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు



గొలుగొండ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంకు కేటాయిస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా ఖర్చు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలం తాహీశీల్దార్ కార్యలయం ఎదుట నిర్వహించిన ఆందోళన లో ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కేంద్ర నిదులు కేంద్ర ప్రభుత్వం బరించాలి, 200 రోజుల పని కల్పించాలి,రోజుకు 600 కూలీ ఇవ్వాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు పట్టిన అన్నం పెట్టే ఉపాధి పథకాన్ని వేరు చేయడానికి బిజెపి పూనుకుందన్నారు. ప్రపంచ ఖ్యాతి పొందిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి సమాజం అంగీకరించదన్నారు. పేర్లు మార్చినంత మాత్రాన పేదల బ్రతుకులు మారవన్నారు, కోట్లాది రూపాయలు కార్పొరేట్లకు రాయితీ కల్పించి రుణాల రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే ఉపాధి పథకానికి సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయలు కేటాయించడానికి ఇబ్బందిగా ఉందన్నట్లు వ్యవహరిస్తుందన్నారు. ఉపాధి పథకాన్ని కాపాడుకోవడానికి పేద ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకలు సాపిరెడ్డి నారాయణమూర్తి,వి. కన్నబాబు,లక్షణ్‌రావు,బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

## లాలంను సత్కరించిన టిడిపి నాయకులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, లాలం కాశి నాయుడు ను పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. కాశీ నాయుడును సత్కరించిన వారిలో మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా 2 మద్యం బార్లకు లైసెన్సుల మంజూరు

### డి.అర్వో. వై.సత్యన్నారాయణ రావు



అనకాపల్లి , ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా పరిధిలోని నోటిఫైడ్ బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించిన లైసెన్సుల ఎంపిక ప్రక్రియను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించారు. లాటరీ ప్రక్రియను జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా పరిధిలో మొత్తం 2 నోటిఫైడ్ బార్లకు గాను 10 దరఖాస్తులు అందాయని, లాటరీ నిర్వహించి ఇద్దరు విజేతలను ఎంపిక చేసి ప్రతి బార్‌కు ఆర్1, ఆర్2 రిజర్వ్ అభ్యర్థులను కూడా ఖరారు చేశామన్నారు. డ్రాలో ఎంపికైన అభ్యర్థులు రూ.13.75 లక్షలు ఒకక్కరు ఎఆర్ఈటి చెల్లించి తాత్కాలిక లైసెన్సును పొంది వున్నారు. పూర్తి లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాలలో చెల్లించే వెసులుబాటు కల్పించగా, రెండు, మూడో సంవత్సరాల్లో లైసెన్స్ ఫీజుపై ఏటా 10 శాతం పెంపు ఉంటుందని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, చట్టాలకు కట్టుబడి, నిర్ణీత ప్రాంగణాల్లోనే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విక్రయాలు, నిబంధనల అమలుపై నిశిత పర్యవేక్షణ చేపడతామని, ఉల్లంఘనలు జరిగితే కఠినమైన శాఖా పరమైన చర్యలు తప్పవని డి.అర్వో ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.సుదీర్, ఎ ఈ ఎస్ ఇతర అధికారులు, ఆశావహులు పాల్గొన్నారు.

## బలవంతంగా ఇల్లు ఖాళీ చేయడం దుర్మార్గం: సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం



(నక్కపల్లి రూరల్ /అడ్డురోడ్, ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టాన్ని పూర్తిగా అమలు చేయకుండా నిర్వాసితుల హక్కులను కాలరాస్తూ అధికారులు బలవంతంగా ఇల్లులు కూల్చివేతకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం అన్నారు. గురువారం ఆయా గ్రామాల్లో కూల్చివేతకు గురైన ప్రాంతాలను లోకనాథం సిపిఎం నాయకులు సత్యనారాయణ, మనబాల రాజేష్, మహేష్ లతో కలిసి వెళ్లి పరిశీలించి ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. నిర్వాసితు కాలనీలో పర్యటించి, రోడ్డున పడ్డ బాధిత కుటుంబాల దుస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన సిపిఎం నేతలు, ప్రభుత్వం చేపడుతున్న బుల్డోజర్ రాజకీయాలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన పరిహారం, పునరావాసం కల్పించకుండా, బలవంతంగా ఇళ్లు కూల్చివేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు భూమి, ఇల్లు, జీవనాధారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని పక్కనపెట్టి, పేదలపై అణచివేతకు పాల్పడుతోందని సిపిఎం తీవ్రంగా విమర్శించింది. ప్రత్యేకంగా నిర్వాసిత కుటుంబాల్లోని ఆడపిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధానాలను సిపిఎం ఖండించింది. నిర్వాసిత కుటుంబాల ఆడపిల్లలకు తప్పనిసరిగా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, కనీసం 18 సంవత్సరాల వరకూ విద్య,ఉపాధి భద్రత కల్పించే స్పష్టమైన పునరావాస ప్యాకేజీని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, వారిని రోడ్డున పడేసి భయభ్రాంతులకు గురి చేయడం అమానుషమని సిపిఎం ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని అమలు చేయకుండా బలవంతపు చర్యలకు పాల్పడితే, నిర్వాసితుల తరఫున సిపిఎం పార్టీ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదలు, నిర్వాసితుల హక్కుల కోసం చివరి వరకు పోరాడేది సిపిఎం పార్టీయేనని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు ఆర్ కార్డులు ఇవ్వాలని పూర్తిస్థాయిలో ప్యాకేజీ అమలు చేయాలని ,వివాహం అయిన ఆడపిల్లలకు వెంటనే జీవో జారీ చేసి ప్యాకేజీ ఇవ్వాలని పూర్తిస్థాయిలో పునరావసం పునర్నిర్మాణం అయ్యేవరకు బలవంతంగా నిర్వాసితులను ఖాళీ చేయించకూడదని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. నిర్వాసితులు ఆడపిల్లలు వాళ్ళ ప్యాకేజీ కోసము పోరాడుతున్నటువంటి వాళ్లను పోలీసులు గ్రామాల్లోకి ప్రవేశించి బెదిరించి మిమ్మల్ని కూడా జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు. ఇటువంటి బెదిరింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

## కొరుప్రోలు విద్యుత్ సబ్స్టేషన్‌లో మరమ్మత్తు పనులు

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాయకరావుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం కొరుప్రోలులో ఏర్పాటుచేసిన 132 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మత్తు పనుల కారణంగా నేడు (శుక్రవారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆ సబ్ స్టేషన్ పరిధిలో అక్కడక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే వీలున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ఈ సబ్ స్టేషన్ లో మూడు 33 కెవి సిటి లను మార్పు చేసే కార్యక్రమంలో భాగంగా 5 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే వీలున్నందున విద్యుత్ వినియోదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడి సబ్స్టేషన్ మరమ్మతు నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో అక్కడక్కడ విద్యుత్ సరఫరా నిలచి పోనున్నందున మండల కేంద్రం పాయకరావుపేటలో గల విద్యుత్ సబ్స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా చేస్తారని ఏపీ ఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో దేశం దళిత నేత బీలా లక్ష్మణ రావు దుర్మరణం



అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మునగపాక నివాసి తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత నేత బీలా లక్ష్మణరావు (40) దుర్మరణం చెందారు. మధ్యాహ్నం 12 గంటలకు మునగపాక గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి బోర్డు డైరెక్టర్ స్రవంతి భర్త లక్ష్మణరావు అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద అనకాపల్లి నుంచి రావికమతం వెళ్లే బస్సు నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర నుంచి శారదా నది వైపు వెళుతున్న సందర్భంలో నడుచుకుంటూ వస్తున్న లక్ష్మణరావు ని ఢీకొట్టడం ద్వారా అతని నడుము మీద నుంచి బస్సు వెళ్లిపోవడంతో వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు తీసుకురాగా హాస్పిటల్‌లో మృతి చెందారు. ఇటీవల కాలం ఇదే కూడలిలో సంభవించిన వేరు వేరు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మణరావు భౌతికాయాన్ని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించి మృతుడు సతీమణి శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బీలా శ్రవంతి వారు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్టీసి డిపో మేనేజర్ అనుమ శ్రీ సంఘటన స్థలానికి చేరుకొని సంతాపం తెలియ జేశారు. లక్ష్మణరావు మృతితో మునగపాకలో విషాదచాయలు అలముకున్నాయి. లక్ష్మణరావు అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మునగపాకలో శుక్రవారం ఉదయం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు, సర్వేలు.. అడ్డుకున్న రైతులు ..ఇది దారుణం : అడ్డూరి లోవరాజు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



రైతులకు సంబంధం లేకుండా రైతు భూముల్లో గుర్తుచప్పుడు కాకుండా సర్వే పేరుతో తవ్వకాలు చేపట్టడం రైతులను భయభ్రాంతులకు గురి చేయడం సరైన పని కాదని టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న రైతులు భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా సర్వే పేరుతో భారీ ఎత్తున శబ్దం వచ్చే పేలుడు వచ్చే విధంగా వ్యవహరిస్తున్న తీరు తెలుసుకున్న ఆ రైతులు లోవరాజు ఆధ్వర్యంలో గురువారం అడ్డుకున్నారు. ఎవరి అనుమతితో ఇటువంటి సర్వేలు చేస్తున్నారు.. ఇటువంటి సంఘటనలకు పాల్పడుతున్నారు.. అంటూ లోవరాజు వారిని నిలదీశారు. ఈ భూమిలో పేల్చిన పేలుళ్లకు చుట్టుపక్కల రైతులు భయాందోళన గురై వారి పొలాలకు చేరుకున్నారు. తక్షణమే ఈ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. సొంత భూముల్లో ఈ విధంగా ఎటువంటి అనుమతులు లేకుండా వ్యవహరించడం సరైనది కాదని, మరొకసారి భూముల్లోకొస్తే చూస్తూ ఊరుకునేది లేదని రైతుల హెచ్చరించారు. ఈ విధంగా వీరు చేస్తున్న ఈ గుట్టు చప్పుడు సర్వేలు కారణంగా మండల ప్రజలంతా వారి వారి భూముల్లో ఏం జరుగుతుందనే ఆందోళన చెందుతున్నారని లోవరాజు స్థానిక విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ విషయంలో జిల్లా కలెక్టర్, స్థానిక తాసిల్దార్ స్పందించాలని, ఈ సర్వేలు తక్షణమే నిలుపుదల చేయాలని ఇటువంటి చర్యలు పాల్పడే వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని లోవరాజు కోరారు. తక్షణమే ఈ సర్వేల ఆపకపోతే రైతులంతా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

(అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు సోమవారం రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అని తమ్మ స్వగృహం నందు అనిత ఆదేశాల మేరకు పాయక రావుపేట నియోజవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని రాజయ్యపేట లో గల పిక్కి హేమకు 17541, పిక్కి రాజేష్‌కు 38662, పిక్కి లలితకు 23000,కోవర చిన్న మసేనుకు 27376రూపాయలు, 16 మందికు 13,44,600 రూపాయలు చెక్కులను అందజేశారు. మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, గోసల శ్రీకాంత్, వేంపాడు ఎంపిటిసి కుంచె మధు, దార్ల కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి దేముడు, యూనిట్ ఇంచార్జ్ వాసపల్లి శివాజీ, సిరిపల్లి అప్పలరాజు, టీటీడీపీ జిల్లా కమిటీ సభ్యులు రాంబాబు, ఐటీడీపీ అధికార ప్రతినిధి మైలపల్లి ప్రసాద్, బొంది దార్ల, పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలపై దృష్టి - మండలంలో పాఠశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

(రాంబిల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త)



మండలంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరచాలని లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కొత్తూరు, మూలజంప, పంచదారల ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థులు హాజరు, ఉపాధ్యాయులు బోధన విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను పరిశీలించారు, పాఠశాల గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతుల పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించబడుతున్నాయ అనే అంశంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, కొన్ని పాఠశాలల్లో కనిపించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిగా మారిన ఎమ్మెల్యే విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి చదువుపై ఆసక్తిని అడిగి తెలుసుకున్నారు, విద్యార్థి దశ నుండే సమాజం, దేశం, తమ భవిష్యత్తుపై బాధ్యతలను అల వరచుకోవాల న్నారు, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అందరూ సతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యా ప్రమాణాలు పెరగాలంటే ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని విద్యార్థులకు న్యాయమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎమ్మెల్యే భోజనం శుభ్రంగా మరియు పోషకాహార విలువలతో ఉండాలని సూచించారు, పిల్లల ఆరోగ్య భద్రత విషయాలు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వం ఉద్దేశం అని ఆయన అన్నారు, మండలంలో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంఈఓ -1 మల్ల సూర్యారావు, ఎంఈఓ 2 వంటాకుల. సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధిలో కృషి విజ్ఞాన కేంద్రం పాత్ర - ఒక సమీక్ష

(రాంబిల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త)




భాగవతుల చారిటబుల్ ట్రస్ట్-కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం విశ్రాంత ఐఏఎస్ అధికారి మరియు ప్రస్తుత బీసీటీ అధ్యక్షులు ఎల్.వి సుబ్రమణ్యం సందర్శించారు, ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు తో కలిసి కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిం చారు. ఆహార భద్రతకే పరిమితం కాకుండా పోషకాహార భద్రత ద్వారా గ్రామీణ జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఆయన అన్నారు, దత్తత గ్రామాల ద్వారా గ్రామాల్లో క్లస్టర్‌గా విభజించి రాబోయే మూడేళ్లలో వ్యవసాయ సాంకేతికతను నూటికి నూరు శాతం రైతులకు చేరవేయాలని సూచించారు, డ్రాగన్ ఫ్రూట్స్ ప్రపంచంలో వియత్నం, చైనా, ఇండోనేషియా దేశాలలో అత్యధికంగా పండించే ఈ పంటను మన దేశంలో గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో పండిస్తున్నారు,ఈ పంటను మనం కూడా ప్రోత్సహించాలని కోరారు, పాడి మరియు కోళ్ల పెంపకంపై తగు జాగ్రత్తలు తీసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందవచ్చు అన్నారు, టెలివిజన్, యూట్యూబ్, రేడియో వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వ్యవసాయ సాగు పద్ధతులను విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలన్నారు, గిరిజన సాగు పద్ధతుల పరిరక్షణకు "ట్రైబల్ క్రాఫ్ట్ మ్యూజియం" ఏర్పాటు చేయాలని సూచించారు, ఆచార్య ఎన్.జి.రంగా, వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా.జి.శివ నారాయణ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

గొలుగొండ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

గురుకులంలో ప్రవేశాలకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు. గురుకుల పాఠశాల మరియు కళాశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి నూతన ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసలో 40 సీట్లు చొప్పున ఖాళీలు, ఐదో తరగతిలో పూర్తిస్థాయి భర్తీ ఉన్నాయన్నారు. అలాగే 6, 7, 8, 9,10 తరగతిల్లో మిగిలి ఉన్న స్వీట్లు భర్తీకి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. మూడు నాలుగు ఐదు తరగతులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉండాలని అన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ఫిబ్రవరి 19 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి ఒకటి రెండు తేదీల్లో ప్రవేశ పరీక్షలు ఉంటాయని అన్నారు.

## 7న చలో గుంటూరు కు తరలి వెళ్దాం: వైకాపా రాష్ట్ర నేత వీసం

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



కాపు నేత మాజీమంత్రి అంబటి రాంబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ కాపునేతలు ఇచ్చిన పిలుపుమేరకు అంబటి కుటుంబా నికి సంఘీభావంగా ఈనెల ఏడో తేదీన చేపట్టిన చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. టీడీపీ అక్రమ అరెస్ట్ ఖండిద్దాం, కూటమి ప్రభుత్వం కాపులపై మొదటినుండి కాపులను అణగదొక్కి అణిచివేసే కార్యక్రమమే టీడీపీ ఎజెండా అనడానికి నిదర్శనమని అన్నారు. చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయొద్దు పేదల పొట్ట కొట్టొద్దు



దుంబ్రిగూడ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతనంగా తెచ్చిన బివిజిఆర్ఎం జి.కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.పోతురాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం దుంబ్రిగూడ మండలం సాగర పంచాయతీ బలియాగూడ గ్రామంలో ప్రజలతో కలిసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలంతా ఐక్య ఉద్యమాల ద్వారా కాపాడుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. పోతురాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధ్యాయుని పథకాన్ని రద్దు చేయవద్దు. పేదల పొట్ట కొట్టొద్దని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణం మాఫీ చేస్తూ పేదలపై భారాలు మోపు తుందని, ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇవ్వవలసి ఉండగా 40 శాతం నిధులు రాష్ట్రాల మీద మోపడం దుర్మార్గమని పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఉపాధిహామీ చట్టని ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందనీ కేంద్ర ప్రభుత్వం భూస్వాములు పెత్తందారుల ఒత్తిళ్లకు తలొగ్గి ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కుతుందనీ ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధత చేయాలని వ్యవసాయ పనులు సమయంలో 60 రోజులు ఉపాధి పని నిలుపుదల చేయడం దుర్మార్గమని 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి 600 వరకు వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయనడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుంబ్రిగూడ మండల నాయకులు తామర్ల సూర్యనారాయణ పాంగి సత్యనారాయణ బలియ గుడా గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన భర్త.. ఆత్మహత్య చేసుకున్న భార్య

దుంబ్రిగూడ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రోజు వారి పూటగా మద్యానికి బానిసైన భర్తతో మనస్తాపం చెందిన భార్య పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అరమ పంచాయతీ పనసపుట్టు గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అరమ పనసపుట్టు గ్రామంలోని కిల్లో. పులమోతి (60) భర్త దొసా రోజు వారిగా మద్యం సేవిస్తూ ఇంటికి వచ్చేవారని, మద్యం మానేయ్యాలని పలుమార్లు మందలించినప్పటికీ ఆయనలో ఎటువంటి మార్పు రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుందన్నారు. అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఆమెను కుటుంబీకులు అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆమె ఆసుపత్రిలో మృతి చెందిందన్నారు. ఈ విషయంపై బాధితురాలి కుటుంబీకులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన ఎస్సై పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి పాత పేరే కొనసాగించాలి : సిపిఎం

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త




ఉపాది హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకొని వచ్చిన జీ.రామ్‌జీ పేరును తొల గించి, 2006లో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాది హామీ పేరునే కొనసాగించాలని, సిపిఎం దాని అనుబంధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట వారు నిరసన తెలిపారు. అనంతర వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు ఎపిఒ కొండబాబుకు అందజేశారు. ఎంపిపి కారం లక్ష్మీ, సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్‌లు మాట్లాడారు. ఉపాది హామీ పనుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ విధానం, పథకాన్ని నీరుగార్చే విధంగా ఉందని ఆరోపించారు. మారుమూల గ్రామాల్లో ఉపాది పనులు జరిగేచోట నెట్‌వర్క్ సమస్య తీవ్రగా ఉంటుందన్నారు. ఇటువంటి చోట కూలీలు రెండు పూటల ఫేస్ యాప్ డిజిటల్ అంటెండెన్స్ ఎలా వేయగలరని వారు ప్రశ్నించారు. ఈ విధానం వల్ల కూలీలు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ కొత్త చట్టాన్ని రద్దుచేసి, పాత చట్టాన్నే అమలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, రైతు సంఘ నాయకులు వద్దాది రమేష్, గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, పూనెం ప్రదీఫ్ కుమార్, ఆత్మకూరు కాంతారావు, కుంజా కన్నయ్య, సోడి మల్లయ్య, చీరపు తాతబాబు, కమ్మిచిచ్చు సత్యనారాయణ, చిక్కాల రామారావు, గుండిపూడి లక్ష్మణరావు, పిసా కమిటీ సభ్యులు సారా పాండురాజు, వీర్ల నాగేశ్వరరావు, నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా డా.కొలిపాకుల శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

పాడేరు,ఫిబ్రవరి5, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో మెడికల్ సూపరిం టెండెంట్‌గా డాక్టర్ కొలిపాకుల శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సిబ్బంది వైద్యులు హాజరై పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జూన్ 2025 నుండి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ జనరల్ సర్జరీగా పనిచేస్తున్నట్లు డా.శ్రీనివాసరావు తెలిపారు. హాస్పటల్లో సదుపాయాలు విస్తరణ, ఆధునిక వైద్య పరికరాలు సమీకరణ మరియు రోగుల సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన తెలియజేశారు. గిరిజన ప్రాంతంలో పనిచేయడం మరియు గిరిజన ప్రజలకు సేవ చేయడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని డా.శ్రీనివాసరావు తెలిపారు.

## బిజెపి స్టేట్ గిరిజన మోర్చా కార్యదర్శిగా చల్లంగి అచ్యుత్

గూడెం కొత్త వీధి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం బిజెపి మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, బిజెపి ఎంపీటీసీ రిమల రాజేశ్వరి ఆధ్వర్యంలో గూడెం కొత్తవీధి మండలం నుండి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శిగా నియమితులైన చల్లంగి అచ్యుత్‌ని బీజెపి మండల నాయకులు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. గూడెం కొత్త వీధి మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు పొందుతూ స్టేట్ గిరిజన మోర్చా కార్యదర్శిగా నియమితులవడం హర్షించదగిన విషయమని బిజెపి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, స్టేట్ ట్రైబల్ డైరెక్టర్ కృష్ణారావు, స్టేట్ గిరిజన మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి వి.ఎన్ మాధవ్ అభినందనలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు బొండ్ల చిరంజీవి, ఎం.లక్ష్మణరావు, లకే రాము, పాంగి పాల్, లకే ప్రసాద్, కిముడు ముంది, బొడు నరేష్ దొర, కె.భాస్కర్, వనపాల లక్ష్మణరావు మరియు బాబు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనా సేకరణపై శిక్షణ కార్యక్రమం

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం (ఎన్.ఎం.ఎన్.ఎఫ్)లో భాగంగా వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాలు సేకరణ మరియు ఆన్లైన్ రిజిస్ట్రేషన్‌పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భానికి మండలంలో 1705 మట్టి నమూనాలు సేకరించిన పరీక్ష నిమిత్తం భూసార పరీక్షా కేంద్రానికి పంపించడం జరిగింది. తదుపరి భూసార పరీక్షా ఫలితాలు ఆధారంగా ఏ ఏ పంటలు పండించాలో, ఎంత మొత్తంలో ఎరువులు వేయాలో తెలుసుకోవడం మరియు భూసారాన్ని కాపాడాలని భూసార పరీక్షల ఆవశ్యకత గురించి వివరించారు. ఏ.పీ.సీ.ఎన్.ఎఫ్ డివిజన్ ఇంచార్జి జవ్వాది వెంకట్ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ భూమిలో మట్టి నమూనా పరీక్షలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త



ప్రకృతి వ్యవసాయ కొమరాపురం యూనిట్ వాతంగి గ్రామానికి చెందిన బి.రామలక్ష్మి అనే గిరిజన రైతు ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తుంది. ఈపొలంలో గురువారం భూసార పరీక్షలకు మట్టి నమూనాను సేకరించి పరీక్షలకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వి.పి.ఎ రాజు, ఎఫ్ యంఏ. కొసూరి అప్పలరాజు, ఐ. సి. ఆర్. పీలు లోకేష్, సత్యనారాయణ, రైతు పాల్గొన్నారు.

## పాలవలసలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

పాడేరు,ఫిబ్రవరి5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పెదబయలు మండలం పాలవలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఏ విధమైన తప్పులు లేకుండా, అధికారిక రాజముద్రతో సిద్ధం చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను 57 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీ. ఎంపీడీఓ లోకేశ్వరరావు రైతులకు పుస్తకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పారదర్శకమైన రికార్డుల వల్ల రైతులకు భూమిపై పూర్తి హక్కులు ఉంటాయని పేర్కొన్నారు. పాసు పుస్తకాల పంపిణీ అనంతరం, లబ్ధిదారులైన రైతులందరికీ గ్రామ సభలోనే ప్రక్రియను పూర్తి చేశారు. దీనివల్ల రైతులకు ప్రభుత్వ పథకాలు మరియు ఇతర సేవలు పొందడంలో ఎటువంటి జాప్యం ఉండదని అధికారులు వెల్లడించారు. తమ భూములకు పక్కాగా సర్వే జరిగి, చేతికి పాసు పుస్తకాలు అందడం పట్ల పాలవలస గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెదబయలు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, గ్రామ సర్పంచ్.ఎ,మండల ఉప తహసిల్దార్ రంగారావు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అరకు వ్యాలీ ఐటిఐ కళాశాలలో మెగా జాబ్ మేళా



పాడేరు,ఫిబ్రవరి5, ప్రభాతవార్త

అరకు వ్యాలీ రెసిడెన్షియల్ ఐటిఐ కళాశాలలో మెగా జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు 10 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా పి.రోహిణి గురువారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, ఫ్లిప్కార్ట్, వరుణ్ మోటార్స్ ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయన్నారు. ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని వారు తెలిపారు. ఇంటర్వ్యూకు ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10 వేల నుండి 20 వెలరుపాయలు వరకు జీతం ఇవ్వటం జరుగుతుందన్నారు.. ఈ సదవకాశాన్ని జిల్లా లోని ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,డా. రోహిణీ కోరారు.

## ప్రకృతి వ్యవసాయం మెలకువ పద్ధతి సాగుతో మరింత ఆర్థిక పురోగతి

### సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ డైరెక్టర్ ఎస్సి శ్రీనివాస్

దుంబ్రిగూడ, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం మెళుకువ పద్ధతితో సాగు చేస్తే రైతు మరింత ఆర్థిక పురోగతి సాధించగలరని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ డైరెక్టర్ ఎస్సి శ్రీనివాస్ చెప్పారు. ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం గ్రామీణ రైతుల సాధికారత లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఈనెల 4 5 రెండు రోజులపాటు అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని పర్యటించి ప్రకృతి వ్యవసాయ విధానాలపై పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. అల్లూరి జిల్లాలోని దుంబ్రిగూడ, హుకుంపేట, అరకు వ్యాలీ మండలాల్లో గల పలు గ్రామాల్లో రైతులతో ప్రత్యేకంగా మమేకమై గిరి రైతులు ఎటువంటి పద్ధతుల్లో కాఫీ మిరియాలు వివిధ రకాల కూరగాయల పంటలను పండిస్తున్నారో అన్న దానితో పాటు మార్కెటింగ్ అంశాలపై రైతుల ద్వారా క్షుణ్ణంగా తెలుసు కున్నారు. పరిశీలన విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ ఫారెస్ట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మర్రిపుట్టు గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి..

### వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా నాయకులు జేవివి ఎన్ మూర్తి



ముంచంగిపుట్టు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయతీ మర్రిపుట్టు గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు, జెవివిఎన్ మూర్తి పేర్కొన్నారు. మర్రిపుట్టు గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గతంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లపల్లి సుభద్ర మంజూరు చేసిన సిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. గ్రామంలో కల్వర్టు, డ్రైనేజ్ నిర్మాణానికి సహకరించాలని వారంతా అభ్యర్థించారు. ఈ విషయంపై జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర తో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడ యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. గ్రామంలో ప్రతి వీధికి వెళ్లి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చాలా మంది ఇంటి నిర్మాణం లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేశారు. కొత్త పెన్షన్ల మంజూరు చేయడం లేదని వారు పేర్కొన్నారు. వాటన్నిటిని ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జి. సన్యాసిరావు, చెండా పాపారావు, మధు, పీసా కమిటీ చైర్మన్.కే. జయరాం, వార్డ్ మెంబర్ కే. లైకోన్, పాంగి ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరి యువత ప్రభుత్వ ఉద్యోగ కల నెరవేర్చడమే లక్ష్యం :ఎస్పి అమిత్ బర్దర్

అరకులోయ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త




గిరిజన యువతీ, యువకుల ప్రభుత్వ ఉద్యోగ కలను నెరవేర్చడంలో భాగంగా, అరకులోయ మండలంలోని గిరి విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు వీలుగా కాకినాడకు చెందిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఉచిత ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. పోలీస్ శాఖ ప్రారంభించిన ఉచిత ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమం గిరిజన యువతలో విద్యా అవగాహన పెంచడం, పోటీ పరీక్షల్లో విజయం సాధించే అవకాశాలను మెరుగుపరచడం, సమాజంలో మెరుగైన భవిష్యత్ ను నిర్మించు కోవడానికి దోహదపడే లక్ష్యంతో ప్రారంభించబడింది. అలాగే ఈ శిక్షణ గిరిజన ప్రాంతాల్లోని యువతకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు, నిపుణులైన బోధన పరీక్ష సన్నద్ధత వంటివి అందుబాటులోకి వస్తాయి. దీనిలో భాగంగా గురువారం ఏ ఎస్ ఆర్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ ఉచిత ఆన్ లైన్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి అమిత్ బర్దర్ మాట్లాడుతూ గిరి యువతి, యువకులకు ప్రభుత్వ ఉద్యోగం ఒక కలని, ఆ కళ ను నెరవేర్చేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఉచిత ఆన్ లైన్ శిక్షణను ప్రారంభించామని, ఈ శిక్షణలో పాల్గొనడానికి అధిక సంఖ్యలో మహిళలు రావడం ఎంతో ఆనందదాయకమని, ప్రతి ఒక్క యువతీ యువకులు శత శాతం విజయం సాధించాలని ఆకాంక్షించారు. యువత పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. అలాంటి అద్భుతమైన సహకారాన్ని అందిస్తున్న శ్యామ్ ఇనిస్టిట్యూట్ కు ఎస్ పి ఈ సందర్భంగా తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. యువతి, యువకులకు కొన్ని మెలకువలను తెలియజేశారు. పాడేరు డి.ఎస్.పి అభిషేక్ మాట్లాడుతూ యువత చదువు పట్ల అనాసక్తి చూపకుండా, నిత్యం చదువుతూనే ఉంటే తప్పనిసరిగా విజయవంతం అవుతారని, కష్టపడి పట్టుదలగా ఉంటే ఏ లక్ష్యమైన సాధ్యమే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్యామ్ ఇనిస్టిట్యూట్ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన యువత పట్ల పోలీస్ శాఖ చూపుతున్న వాత్సల్యానికి, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పిల్లలందరికీ నాణ్యమైన, గుణాత్మకమైన కోచింగ్ ను అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ఉచిత ఆన్లైన్ కోచింగ్ కార్యక్రమం గిరిజన యువత భవిష్యత్ ను మెరుగుపరచడంలో మైలు రాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది పోలీస్ శాఖ మరియు శ్యామ్ ఇనిస్టిట్యూట్ మధ్య జరుగుతున్న సమాజసేవ భాగస్వామ్యానికి ఉదాహరణగా ఉంటుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బహిరంగ మద్యం సేవిస్తున్న నలుగురుపై కేసు నమోదు..ఎస్. ఐ శివకుమార్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త



గురువారం రాత్రి కింద్ర జంక్షన్ నుండి లబ్బర్తి వెళ్ళే రోడ్డులో పక్కన బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురిని పట్టుకొని వారిపై రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ శివకుమార్ తెలిపారు. ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరూ బహిరంగ మద్యం సేవించకూడదని తెలిపారు. ప్రభుత్వ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి ఇబ్బందులు కలుగజెస్తే ఫోన్ నెంబర్ 9440900765 కు తెలియజేయాలని ఎస్.ఐ శివకుమార్ అన్నారు.

## గిరిజన విద్యార్థులకు చేరువైన డిజిటల్ విద్య: జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి5, ప్రభాతవార్త

గిరిజన ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను మరింత చేరువ చేసే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. అల్లూరి జిల్లా పాడేరులోని గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో డిజిటల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్ ఘనంగా ప్రారం భించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోహణ ఎన్జీవో మరియు ఐఆర్‌సిటిసి వారి సిఎస్ఆర్ నిధుల సహకారంతో జిల్లాలోని నాలుగు ముఖ్యమైన ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లను అందజేసినట్లు తెలిపారు. లోచలిపుట్టు, గుత్తులపుట్టు, బొర్ర, టోకూరు ఆశ్రమ పాఠశాలలు ఒక్కో పాఠశాలకు 15 కంప్యూటర్ల చొప్పున కేటాయించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే డిజిటల్ విద్య ఎంతో అవసరం. ఎన్జీవోలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం శుభపరిణామం అని కలెక్టర్ కొనియాడారు. విద్యార్థులు ఈ డిజిటల్ క్లాస్ రూమ్స్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, విద్యార్థులకు కంప్యూటర్ వాడకంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరోహణ ఎన్జీవో ఫౌండర్ రాణి పాటిల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు పి.బి.కె.పరిమళ, రైల్వే ఉన్నతాధికారులు, ఏటీడబ్ల్యూ పాడేరు అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కేజీబీవీ బాలికల పాఠశాల దగ్గర ఏర్పాటు చేస్తున్న స్మశాన వాటిక తక్షణమే వేరే చోటికి మార్చాలి




### విద్యార్థి,ప్రజా సంఘాల డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:

పాడేరు మండలం లగిసిపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలకు అనుకుని కొత్త స్మశాన వాటికకు ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ 516 ఈ, హైవే రోడ్డు రావడంతో లగిసిపల్లి స్మశాన వాటిక పూర్తిగా లేకుండా పోతుంది. కనుక కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాల ఆనుకొని సర్వే నెంబర్ 47, ఐదు ఎకరాలు, మొత్తం 50 సెంట్లు భూమి కొత్త స్మశాన వాటిక ఏర్పాటు కోసం బాలికల స్కూల్ (హాస్టల్) ప్రహరీ గోడకు ఆనుకొని స్థలం కేటాయించడంతో విద్యార్థినిలు భయభ్రాంతులకు గురికావడం, విద్యార్థులు చదువుకి దూరం అయ్యే ప్రమాదం ఉందని, స్కూలు కనుక్కొని స్మశాన వాటిక ఉండటం వలన అనేక ఇబ్బందులు వస్తాయని వారన్నారు. విద్యార్థులను డ్రాప్ అవుట్స్ సంఖ్య పెరుగుతుందని, వేరే దగ్గర ప్రభుత్వ స్థలాల్లో, స్మశాన వాటిక కేటాయించాలి. ప్రభుత్వ స్థలాలు లేని పక్షంలో అధికారులు, ప్రభుత్వం వేరే చోట భూమి కొనుగోలు చేసి అయినా స్మశాన వాటిక స్థలం కేటాయించాలని అలా కాకుండా బాలికల పాఠశాలకు కానుకొని స్మశాన వాటిక పెట్టడం ఏంటని అధికారులకు సూటిగా ప్రశ్నించారు. అధికారులు తక్షణమే విరమించుకొని వేరే చోటికి మార్చాలి. లేనిపక్షంలో విద్యార్థినుల తల్లిదండ్రులతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రతీ అడుగు.. భవిష్యత్తుకు కావాలి ముందడుగు...!

### చేసే పనిపై ఏకాగ్రత, పట్టుదల, కృషి అవసరం- వ్యక్తిత్వ వికాస సదస్సులో యండమూరి వీరేంద్రనాథ్

కొయ్యూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



విద్యార్థులు వేసే ప్రతి అడుగు, తమ భవిష్యత్తుకు ఒక మంచి ముందడుగు అయ్యేలా అప్రమత్తతగా వ్యవహరించాలని ప్రముఖ నవల, సినీ కథా రచయిత, విద్యావేత్త యండమూరి వీరేంద్రనాథ్ హితబోధ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో నేను సైతం చారిటబుల్ ట్రస్ట్




ఆధ్వర్యంలో, అల్లూరి జిల్లా పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలతో 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిగత వికాస సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యసించారు. ప్రతి విద్యార్థి మనసు పెట్టి చదివితే విజయం మన వెంటే ఉంటుందని అన్నారు. విద్యార్థులు వారి విద్యాభ్యాస తీరుపై, భవిష్యత్తులో ఎంచుకోవలసిన రంగాలపై ఎలా అవగాహన కలిగి ఉండాలో చాకచక్యంగా, ఉదాహరణలతో హాస్యాస్పదంగా వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో కష్టపడి చదివి పైకి రావాలంటే మనసుపెట్టి పూర్తి ఏకాగ్రతతో చదవాలన్నారు. ప్రతి పని మీద అవగాహన, ఏకాగ్రత, పట్టుదల, కృషి ఎంతో అవసరమన్నారు. నేటి సమాజంలో ఉన్నత స్థాయిలో చదివితే ఎంతో ఎత్తుకు ఎదగొచ్చునన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో పాల్గొన్న కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ లు మాట్లాడుతూ– తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల పూర్తి ధ్యాస పెట్టాలన్నారు. మన విద్యార్థుల కోసం యండమూరి వీరేంద్రనాథ్ ఎంతో విలువైన సమయం కేటాయించారని కృతజ్ఞతలు తెలిపారు. అటు పై అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు మెమొంటోలు అందించారు. కార్యక్రమం ఆద్యంతం ఆసక్తిగా, విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడేలా ఉందని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, పలువురు ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాలల వారీగా యండమూరి వీరేంద్ర నాథ్‌ను సత్కరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్, చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ అంశాలపై పోస్టర్లను ఆవిష్కరించారు.

## విద్యాలయం వద్ద స్మశాన వాటిక నిర్మాణం మానుకోవాలి:ఏబీవీపీ జిల్లా కన్వీనర్ యోగి



పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త

విద్యాలయం పక్కన స్మశాన వాటిక నిర్మాణాన్ని మానుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తిరుపల్లి యోగి డిమాండ్ చేశారు, గురువారం పాడేరు మండలంలోని కస్తూరిబ గాంధీ బాలికల పాఠశాల వద్ద విలేకరులతో మాట్లాడారు. పాడేరు మండలం లగిసపల్లి పంచాయతీ పరిధిలోనీ కెజిబీవీ పాఠశాల లో చదువు మధ్యలో వదిలేసిన విద్యార్థులు కస్తూరిబాగాంధీ పాఠశాలలో చదువుతున్నారని ఆయన అన్నారు, సహజ సిద్ధంగా సున్నిత మనస్కులు అయినా బాలికల పాఠశాల వద్ద స్మశాన వాటిక నిర్మిస్తే బాలికలు భయం తో పాఠశాల నుంచి బయటకు వెళ్లి పోయే పరిస్థితి ఉంటుందనీ ఆవేదన వ్యక్తం చేశారు, పాడేరు జిల్లా పరిధిలో చాలా వరకు ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిలో స్మశానవాటికీ నిర్మించుకోవాలని పేర్కొన్నారు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే స్మశాన వాటిక నిర్మాణ పనులు మానుకోవాలని హితవు పలికారు, లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు వారి తల్లి తండ్రులతో కలసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మజ్జి సాగర్, వండలం వెంకట్ పాల్గొన్నారు.

## 12న పర్యాటక ప్రాంతాల బంద్

అరకులోయ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త




నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మిక, రైతు సంఘాల సంయు క్తంగా దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెను జయ ప్రదంకై అల్లూరి జిల్లా అరకులోయ ప్రాంతం లో ఉన్న ఐటీడీఏ పర్యటక ప్రాంతాల కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని, ఈ మేరకు స్థానిక యూనిట్ మేనేజర్లకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దాడి రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె భగత్ రాం తెలిపారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12 వ తేదీన పర్యాటక ప్రాంతాలు ఒక రోజు మూతపడతాయని, దీనిని పర్యాటకులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె ప్రచారంలో భాగంగా పద్మావతి గార్డెన్, గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్ఎన్‌టిసి, చాపరాయి కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా కేంద్రంలో ఉన్న బిజెపి పాత చట్టాలన్నీ రద్దుచేసి కార్మికులకు నష్టం కలిగే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమని కేవలం కార్పొరేట్లకు మేలు చేసే విధంగా చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి సమ్మెలో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు తెలిపారు. ధరలు పెరుగుతున్నా వేతనాలు పెరగడం లేదని, కానీ లాభాల కోసం పని గంటలు పెంచి కార్మికులు శ్రమను దోచుకునేందుకు నిర్ణయాలు చేస్తున్నారని అన్నారు. ఫిబ్రవరి 12న కార్మికుల సత్తా చాటాలని కార్మికులు పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో. జగ్గారావు, శ్రీరామ్, వంతల రాజు, బృంద, ప్రశాంత్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాలను జిల్లా సంక్షేమ అధికారి తనిఖీలు




రాజవొమ్మంగి, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల బి.సి.బాలురు, బాలికల వసతి గృహాలను పోలవరం జిల్లా బి.సి. సంక్షేమాధికారి కృష్ణారావు గురువారం ఆకస్మికంగా తనిఖీలను చేశారు. ప్రభుత్వం మెనూను అమలు చేయాలని జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్ కృష్ణారావు ఇద్దరు సంక్షేమాధికారులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఆహారం మెనూను అందించడంలో వసతి గృహాల సంక్షేమాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కొయ్యూరు మండలంలో రెండు వసతి గృహాలను తనిఖీలు చేసామన్నారు. రాజవొమ్మంగి లో గల రెండు వసతి గృహాల్లో మెనూ అమలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమాధికారులు దుర్గా భవాని, విజయకుమార్, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పల్లి శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, ఎంపిపిలను సర్పంచులు పరామర్శ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రిపబ్లిక్ డే రాత్రి కింద్ర జంక్షన్ నుండి లబ్బర్తి వైపు కారులో ఎంపిపి వెంకటలక్ష్మితో కలిసి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు కారు ఆపి వెంకటేష్ రాజును తీవ్రంగా గాయపర్చిన విషయం తెలిసిందే. వైద్య సేవలు పొంది విశ్రాంతి తీసుకొంటున్న వెంకటేష్ రాజు, ఎంపిపి గోము వెంకటలక్ష్మి లను గురువారం సర్పంచులు పరామర్శించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కించు వెంకటలక్ష్మి, బీమిరెడ్డి శుభలక్ష్మి, కొర్రాబు పద్మావతి, తొంటా అదిరాజు, బొర్రా బుజ్జమ్మ. మిరియాల గణలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, వైసిపి నాయకులు మంప నరసింహ, వెంకట్రావు పాల్గొన్నారు.

### పరిపాలన సౌలభ్యం- ప్రజలకు అందుబాటులో

## నెరవేరిన గుర్తేడు వాసుల చిరకాల వాంఛ

### వెల్లివిరిసిన అభినందనలు, ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి

చింతూరు/రంపచోడవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పరిపాలనా, అభివృద్ధి వేగవంతంగా ఉండాలంటే సౌలభ్యం ప్రాముఖ్యమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గుర్తేడుమండల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, యంయల్ఏ మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా గుర్తెడు తాసిల్దార్ కార్యాలయాన్ని, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు.



అనంతరం గుర్తేడు సర్పంచ్ గొర్లె దుష్యంతుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంస్కరణలు చేయటంలో ముందంజలో ఉంటుందన్నారు. అలాగే ప్రజా సౌలభ్యంపై ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ప్రజా సంక్షేమ, అభివృద్ధి పై నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ పరిపాలన వికేంద్రీకరణలో కీలకంగా కృషి చేసారన్నారు. ఆయన కృషి ద్వారా మండలాల వ్యవస్థ ఏర్పడింద న్నారు. అప్పట్లో గుర్తేడు ప్రాంత గ్రామాలు వై.రామవరం మండలంలో ఉండటం ఈ ప్రాంత ప్రజలు మండల కేంద్రా నికి వెళ్లాలంటే చాలా దూరభారం, వ్యయప్రయాసలు పడేవారన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పునరాలోచన చేసి నూతనంగా గుర్తేడు మండలాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. నేటి నుండి మండల కేంద్రమైన గుర్తేడులోనే అన్ని శాఖల కార్యనిర్వహణ చేయటం జరుగుతుందన్నారు. దానిని ప్రజలు మంచిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇక్కడ నూతన గుర్తేడు మండలం అధికారులుగా నియమించబడిన యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో అత్యంత పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇక్కడ పని చేసే ప్రభుత్వ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియజేస్తే సమస్యలు లేకుండా చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇప్పటికే రహదారులు అను సంధానం మరియు ఆస్పత్రి అభివృద్ధి, ఇంటింటికీ తాగునీటి సరఫరా పథకం ,బహుళ ప్రయోజన కొరకు చేసిన అభివృద్ధి పై క్షుణ్ణంగా వివరించారు. అలాగే కార్యాలయాలకు వచ్చే ప్రజల వినతులపై సక్రమంగా స్పందిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా మంచిగా సేవలు అందించాలని కోరారు.

### ఎమ్మెల్యే, కలెక్టర్, తదితర అధికారులకు హారతులతో బ్రహ్మరథం పట్టిన ఆదివాసీలు

గుర్తేడు ప్రాంత ఆదివాసీలు రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, తదితర యంత్రాంగానికి గిరిజన సంప్రదాయాల మధ్య ఘన స్వాగతం పలికారు. హారతులతో స్వాగతం పలుకుతూ గిరిజన నృత్యశీ థింసా, కోలాటలతో స్వాగతం పలికారు. అంరగంగ వైభవంగా సాంప్రదాయ బద్దంగా నిర్వహించిన ఆహ్వానం ఆకట్టుకుంది. ఆమెను గజమాలతో సత్కరించారు. సుదీర్ఘకాలంగా వెంటాడుతున్న గుర్తేడు మండలం కావాలనే వాంఛ నెరవేరటంతో సహకరించిన వారికి తమ కృతజ్ఞతను ఘనంగా వెల్లడి పరిచారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీరినవేళ ఆనందోత్సవాల వేడుక అంబరాన్నంటాయి. అలాగే తమ చిరకాల వాంఛ తీర్చిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. నూతనంగా గుర్తేడు మండలం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించి వైద్యసేవలు మంచిగా చేయాలని సూచించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల వార్డును పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ మరియు పీవో బచ్చు స్మరణ రాజు, చింతూరు ఓఎస్డీ శుభం నొక్వల్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, ఎంపీపీ కడబాల ఆనంద్, జడ్పీటీసీ కె.వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, ఎంపీటీసీ, బీసీ విభాగం రాష్ట్ర నాయకులు కరక వెంకట రమణ, డైరెక్టర్ సలాది బాపిరాజు, సర్పంచ్ గొర్లె దుష్యంతుడు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, గురుకు శేషకుమార్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు రావడి పుష్ప రాజ్, మల్లా దుర్గ ప్రసాద్, బొడిరెడ్డి త్రిమూర్తులు, తెదేపా మారేడుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు దూడ సువర్ణ కర్ర కుమార్, వై.రామవరం వైస్ ఎంపీపీ పల్లాల విశ్వమ్మ, తెదేపా నాయకులు చెదల దినేష్ రెడ్డి, మరిగెల బంతిరాజు, కె.విజయ్ కుమార్ రెడ్డి, కె విజయ సాగర రెడ్డి, కె గోపీనాథ్, పి.వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, జి.చిరంజీవి, స్థానిక పెద్దలు పాలగెడ్డ కృపారత్నం, కురస దేవరత్నం, భోగి, అధిక సంఖ్యలో కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఆర్ అండ్ బి రహదారికి హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

వార్త ప్రభావం



గత నెల 26 తేదీన వార్తలో ప్రత్యేకంగా రూ.2 కోట్లుతో రోడ్డు వేశారు. హెచ్చరిక బోర్డులు మరిచారు అంటూ వెలువడిన వార్త అధికారులు స్పందించారు. గురువారం చెరుకుంపాలెం పంచాయతీ వెలుగొండపురం నుండి రోడ్డు మలుపుల్లో ప్రమాదకర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ గ్రామాన్ని తెలిపేలా బోర్డులు, కిలోమీటర్లు రాళ్లను ఏర్పాటు చేయాలని వార్తలో ప్రస్తావించడం జరిగింది. బొర్నగూడెం గ్రామసమీప అటవీప్రాంతంలో వంతెనపై భాగంలో నూతనంగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి రంగులను వేశారు.



రోడ్డు మలుపులను చూసించే బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్కూల్ జోన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, గ్రామాల బోర్డులు, రేడియంలు కలిపి 60 ఏర్పాటు చేయనున్నట్లు పనిచేస్తున్న వారు తెలిపారు. వెలుగొండపురం నుండి వైకుంఠపురం వరకూ సుమారు 12 కి. మీ పరిధిలో ఐదు ప్రాంతాల్లో కల్వర్టులు ఉన్నాయి. బొర్నగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల వద్ద ఉన్న వంతెన కు రంగులు వేయాల్సి ఉంది. వీటికి కూడా రంగులు వేయడం జరిగింది.

## పార్లమెంట్ వద్ద ఉపాధ్యాయుల భారీ ధర్నా

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పలు డిమాండ్ల తో చేపట్టిన ధర్నా విజయవంతంగా జరిగింది. పాఠశాల విద్యా రంగంలోని పలు జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంఘాలు తొలిసారిగా ఒకే వేదికపైకి గళం విప్పారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు, సిపిఎస్ రద్దు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ఎన్ ఇ పి 2020నం.విద్యా విధానం రద్దు చేయాలని, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని. పాఠశాలల కుదింపులను విరమించాలన్నారు. కేరళ తరహా విద్యా విధానాన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలన్నారు. పరిష్కారం కోసం ఉమ్మడి పోరాటాన్ని ప్రారంభించారు. ఈ ధర్నాకు సి.ఎస్. భారతి, కె. నరసింహారెడ్డి, బసవరాజ్ గురికార్ సి.ఎల్. రోజ్ లతో కూడిన విశిష్ట అధ్యక్షవర్గం అధ్యక్షతను వహించింది.ఈ కార్యక్రమానికి ఎంపీలు జాన్ బ్రిట్టాస్ (సిపిఐ(ఎం) ఫ్లోర్ లీడర్), సెల్వరాజ్ (సిపిఐ), వి.శివదాసన్ (సిపిఐఎం), కుమార్ నాయక్ (కాంగ్రెస్), రాజారామ్ సింగ్ (సిపిఐ(ఎంఎల్) వంటి ప్రముఖ అతిథులు, నాయకులు హాజరై తమ బలమైన సంఘీభావం తెలిపారు. వారు తమ మద్దతును ప్రకటించడంతో పాటు, పార్లమెంట్ లో ఈ సమస్యలను లేవనెత్తుతామని హామీ ఇచ్చారు. అలాగే సిపిఐ జాతీయ నాయకుడు కె. నారాయణ, ఆంధ్రప్రదేశ్ నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి, తెలంగాణ నుండి శ్రీపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొవ్వాల శ్రీను, మండల కోశాధికారి టి. వి ఎల్ ఎన్ మూర్తి, జిల్లా కార్యదర్శి పొట్టకోయిన రమణ, జిల్లా సహాధ్యక్షురాలు బీరపోయిన వెంకటలక్ష్మి, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ దాసరి పైడిమల్లి, జిల్లా కౌన్సిలర్ మిర్యాల రమేష్ బాబు, రాజవొమ్మంగి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూనవరం మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ చెక్ పవర్ రద్దు..!



కూనవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

కూనవరం మేజర్ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సర్పంచ్ నాగ సత్య హేమంత్ గాంధీ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు అల్లూరు జిల్లా పంచాయతీ అధికారి కె.పి చంద్రశేఖర్ ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో 2023 – 24 సంవత్సరంలో సాధారణ నిధుల నుండి 17,44,400 రూపాయలు, 15 వ ఆర్థిక సంఘం నిధులు 8,09,858 కలిపి మొత్తం 25,54,258 రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన ఎటువంటి బిల్లులు సమర్పించలేదని కూడా తెలిపారు. ఇందుకు సంబంధించి రంపచోడవరం పంచాయతీ అధికారి విచారణ నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై రంపచోడవరం జిల్లా అధికారి కోటేశ్వరరావును వివరణ కోరగా నిధుల దుర్వినియోగంపై రెండు పర్యాయాలు విచారణ జరిపారు. అలాగే ఆడిట్లో కూడా నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో సర్పంచ్ గా పనిచేసిన కట్టం రాజమ్మ మృతి చెందడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న హేమంత్ గాంధీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సర్పంచ్ గా విధులు నిర్వహించడం జరిగింది. అలాగే ప్రస్తుతం పంచాయతీ అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా డిప్యూటీ ఎంపీడీవో గా వ్యవహరిస్తున్న జగన్నాధ రావుకు చెక్ పవర్ ను ఇచ్చినట్లు జిల్లా అధికారి ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నకలులను మండల అభివృద్ధి అధికారికి, డివిజనల్ పంచాయతీ అధికారికి, ఐటీడీఏ చింతూరు ప్రాజెక్టు అధికారికి, సబ్ ట్రెజరర్ అధికారి చింతూరుకు, పంపినట్లు ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది.ఇదిలా ఉండగా నిధుల దుర్వినియోగ కాలంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసి బదిలీపై వెళ్లిన సురేష్ పై చర్యలు ఉండగలవని పలువురు అధికారులు సూత్రప్రాయంగా తెలిపారు.

## గుర్తేడు మండల మహిళా సమాఖ్య కార్యాలయం ప్రారంభం

### డ్వాక్రా రుణాలకు 140 కి. మీ ఒక వైపు ప్రయాణంకు స్వస్తి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



పోలవరం జిల్లాలో 12వ మండలంగా వై. రామవరం మండలంలో గల గుర్తేడును ప్రత్యేక మండలంగా గెజిట్ ప్రకటించడం జరిగిన విషయం తెలిసిందే. గురువారం గుర్తేడు మండలంలో తహసీల్దారు, ఎంపిడిఓ కార్యాలయాలను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌లు ప్రారంభించారు. వై.రామవరం ఏ.పి.యం ఆదినారాయణ అధ్యక్షతన గుర్తేడు మండల మహిళా సమాఖ్య కార్యాలయాన్ని మండల సమాఖ్య అధ్యక్షురాలు సాదల పద్మకుమారి ప్రారంభించారు. ఇప్పటి వరకూ గుర్తేడు పరిధిలో ఐదు పంచాయితీలకు చెందిన 59 గ్రామాలు పరిధిలో గల 26 గ్రామసమైఖ్య మహిళలు మారేడుమిల్లి మీదుగా 140కి.మీ దూరంలో గల వై.రామవరం మండల కేంద్రానికి రావాల్సి వచ్చేది. మండల మహిళా సమాఖ్య ఏర్పాటు పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏ.పి.డి. దేగలయ్య మండల సమాఖ్య అధ్యక్షురాలు సాదల.పద్మకుమారి, సెక్రటరీ మరిగేల బుజ్జమ్మ, ఏ.పి.యం. జె.ఆదినారాయణ, మారేడుమిల్లి ఏ. పి.యం కిషోర్, పి.హేమలత, యం.రాజబాబు, ఎన్ .శాంతిరాజు , పి.రవికుమార్, అకౌంటెంట్ విజయరాజు వి.ఓఏలు, మహిళలు పాల్గొన్నారు.

## చింతూరు తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శిగా మల్లెల వెంకటేశ్వరరావు



చింతూరు ఫిబ్రవరి 5 ప్రభాత వార్త

చింతూరు మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మల్లెల వెంకటేశ్వ రావు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియమించి నట్లు మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్ గురువారం తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లాల శ్రీనివాస రావు, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి సూచనలతో మండల ప్రధాన కార్యదర్శిగా మల్లెల వెంకటేశ్వరావు, ఎస్టీసెల్ మండల అధ్యక్షులుగా తుర్రం చిన్న ముత్తయ్య, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కరణం లక్ష్మయ్య, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలుగా నాగ మంగ వేణి, మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శిగా పోడియం సావిత్రి, బీసీ సెల్ మండల అధ్యక్షులుగా ముత్యాల శ్రీరామ్, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా జటపాటి అంజి, మండల తెలుగు యువత అధ్యక్షులుగా మహమ్మద్ రియాజ్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నాగ జగదీష్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా ఎస్కే జాఫర్, మండల మైనార్టీస్ సెల్ ప్రధాన కార్యదర్శిగా అజమ్ నియమించినట్లు ఆయన తెలిపారు.

## అమ్మ కంటే గొప్పవారు ఈ లోకంలో లేరు.. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 5 ప్రభాత వార్త



మండలంలో అడ్డరోడ్డు తిమ్మాపురం ఆదర్శ పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువల )బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన గురువారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ సీతారామరాజు చాగంటి కోటేశ్వరరావు. హోం మంత్రి అనిత కు ఘన స్వాగతం పలికారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హోం మంత్రి అనిత జ్యోతి ప్రజ్వల చేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. విద్యాదీప్తి– సంస్కార స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు.నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం పై అమ్మ కంటే గొప్పవారు ఈ లోకంలో లేరని. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు




విద్యార్థులకు తెలియజేశారు. పిల్లల కోసం తల్లి అవసరమైతే ప్రాణం కూడా త్యాగం చేస్తుందని. తల్లి రుణం తీర్చుకోవడం పిల్లలకు సాధ్యం కాదు. అమ్మను మోసం చేయడం మానవత్వానికి కలంకమని మనిషి ఎదగాలంటే కష్టపడాలి. రాయి ఎన్నో ఉలి దెబ్బలు తింటేనే దేవాలయంలో విగ్రహం అవుతుంది. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు మహాత్ముల జీవిత చరిత్రలను చదవాలని. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని. గురువును, తండ్రిని గౌరవించడం నేర్చుకోవాలి. సమయం చాలా విలువైంది, దానిని సద్వినియోగం చేసుకోవాలి. చదవడాన్ని బరువుగా కాకుండా అదృష్టంగా భావించాలి. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి" అని హితవు పలికారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం అనంతరం విద్యార్థులు చాగంటిని పలు ప్రశ్నలు అడగగా, చాగంటి కోటేశ్వరరావు విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు. చిన్నతనం నుండి పిల్లలకు ఆధ్యాత్మిక విలువలు ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యా సమపార్జుని ముఖ్యం అని,విద్యార్థులు బాగా చదువుకోవాలి అన్నారు. మీ కుటుంబంలో కూడా గురువుగారు సమానమే అన్నారు. జీవితాంతం మీ గురువుగారు కూడా మీ కుటుంబంలో ఒక సభ్యులే అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సుమారు 2000 మంది ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల తరఫున చాగంటి కోటేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు నేను ఎంతో అదృష్టవంతురాలినని భావిస్తున్నాను అన్నారు. విద్యార్థి లోకానికి నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోయే తరానికి బంగారు భవిష్యత్ అందించేందుకు పలు ప్రణాళికలతో ముందుకు వెళుతున్నారని చెప్పారు. గురువుగారి నోటి నుంచి వచ్చే ప్రతి మాట భవిష్యత్తుకు నాంది అని చెప్పారు. మంచి మనిషిగా సమాజంలో నిలబడేందుకు ఇలాంటి ప్రవచనాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పండితులు ఆధ్యాత్మిక గురువులు విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి ఆలయ వార్షికోత్సవం

( నక్కపల్లి, ప్రభాతవార్త )



నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గణపతి ఆలయ వార్షిక ఉత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు ప్రతి ఎత్తున ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అభిషేకం హోమం చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించి పట్టణంలో సాయంత్రం సారి ఊరేగింపు రాత్రి అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.



## గణపతి ఆలయంలో వీసం ప్రత్యేక పూజలు

నక్కపల్లి, ప్రభాతవార్త

పట్నంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న గణపతి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ గురువారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఆలయానికి వచ్చిన ఆయనను ఆలయ కమిటీ స్వాగతం పలికింది. ఆయనతో పాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడగట్ల పాపారావు, కొప్పిశెట్టి హరిబాబు తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## చాగంటి కోటేశ్వరావుకు స్వాగతం భక్తులు

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత, చాగంటి కోటేశ్వరరావు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఉపమాక వెంకటేశ్వర స్వామిని ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు ,రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితలు కలిసి గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ మర్యాద లతో వారికి ఆలయ ప్రధాన అర్చకులు గొట్టు ముక్కల ప్రసాదాచార్యులతో పాటు పలువురు కూటమి నాయకులు, అధికారులు వేదమంత్రాలు స్వాగతం పలికారు.



స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం పండితులు సత్కరించి అందజేశారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు పండితులు అందజే శారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం ఉపమాక ఆలయం ప్రాంగణంలో ప్రవచనాలు చాగంటి కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు హాజరయ్యారు. హాజరైన ప్రజలు ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరావును ఉపమాక వెంకన్న ఆలయానికి తీసుకొచ్చి మమ్మలను భాగస్వామ్యం చేసినందుకు హోం మంత్రి అనిత కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం యొక్క పోస్టర్ ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు.



ఉపమాక స్వామి వారి వార్షిక కళ్యాణానికి రావాలని చాగంటిని అష్ట హోం మంత్రి అనిత తో పాటు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులతో పాటు ఆలయ పండితులు, స్థానిక ప్రజాప్రతినిధులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి కొండబాబు, గింజల లక్ష్మణరావు కొప్పిశెట్టి బుజ్జి, అమలకంటి అబద్ధం, చించలకు ప్రదీప్, జగదీష్, గోసల శ్రీకాంత్, నియోజకవర్గానికి చెందిన నాయకులు ఆహ్వానించారు.

## ప్రతి మహిళ చదువు బాటలో నడవాలి : ఏపీడి డైజీ



(ఎస్ రాయవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త )

అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం తిమ్మాపురం రామాలయంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ పాల్గొన్నారు. గ్రామ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఐ బి లో గల అన్ని అంశములు గూర్చి లీడర్ మార్పులు సంఘాల పుస్తకాల నిర్వహణ. బ్యాంకు లోన్లు సభ్యుల పొదుపులు గూర్చి వివరించారు. అలాగే ఎస్సీ కమ్యూనిటీ వారికి జీరో వడ్డీతో ఉన్నత లోన్లు మండల మహిళ సభ్యులకి ఎం సి పి లోన్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే స్త్రీ నిధి లోన్లు రికవరీ పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మండల ఏ పి ఎం జీ శివప్రసాద్ క్లస్టర్ సీసీ తాతయ్యలు. 33 సంఘాల అధ్యక్షులు. వివోలు పాల్గొన్నారు.

## జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్కు కోచ్‌గా కృష్ణవేణి

నర్సీపట్నం,ఫిబ్రవరి 05,ప్రభాతవార్త



69వ జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్ కు ఆంధ్రప్రదేశ్ మహిళల అండర్–19 జట్టు కోచ్ గా కోలుకుల కృష్ణవేణిని ఎంపిక చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో ఆమె ఏపీ జట్టుకు నాయకత్వం వహించనున్నారు. ప్రస్తుతం ఒంగోలులో ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్గా విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణి జాతీయ స్థాయి టోర్నమెంట్కు కోచ్ గా వెళ్లడం గర్వకారణమని నింజాస్ అకాడమీ డైరెక్టర్ వెలగా నారాయణరావు, అకాడమీ సభ్యులు సుతాపల్లి శ్రీకాంత్, సుతాపల్లి శ్రావణ్, వెలగా జగన్నాద్ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మహిళా బాక్సింగ్ కు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో మహిళా కోచ్ను జాతీయ స్థాయి పోటీలకు పంపడం ప్రశంసనీయమని శాప్ కోచ్ అబ్బు, సీనియర్ కోచ్ శేఖర్, మాజీ ఆర్మీ కోచ్ సన్యాసిరావు పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు కూడా మహిళా కోచ్లు వెళ్లడం వల్ల తల్లిదండ్రుల్లో క్రీడలపై మరింత నమ్మకం, ఆసక్తి పెరుగుతోందని వారు తెలిపారు.

## ప్రభుత్వ ఆయుష్ అభివృద్ధి చేయడానికి కృషి కమిటీ చైర్ పర్సన్ చింతకాయల పద్మావతి




నర్సీపట్నం,ఫిబ్రవరి 05,ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి, ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం వంటి అంశాలపై కమిటీ సభ్యులు ప్రధానంగా చర్చించారు. కమిటీ చైర్పర్సన్ సిహెచ్. పద్మావతి మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు, స్పీకర్ సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, రోగుల వ్యాధులను అనుసరించి వారికి ప్రత్యేకంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా యోగాలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి తక్కువ సమయంలో ఉపశమనం కలిగించే పంచకర్మ సేవలను త్వరలోనే ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో పంచకర్మ థియేటర్ ఏర్పాటు ఆవశ్యకతను స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు దృష్టికి తీసుకువెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలిఘట్టం శివాలయం ఆవరణలో ప్రజల సౌకర్యార్థం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బిఎస్.యశోదా దేవి, కమిటీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్.సీతాచంద్రిక, పి.దేవానంద్, కె. మౌనిక పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో లారీ ఢీకొని ఇద్దరు మృతి

### రాంబిల్లి మండలం దిమిలి వాసులుగా గుర్తింపు

(రాంబిల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త)



జాతీయ రహదారిపై తాళ్లపాలెం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరూ మృత్యువాత పడ్డారు, రాంబిల్లి మండలం దిమిలి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు జనపరెడ్డి వెంకట తాతాజీ (52) జనపరెడ్డి వెంకటేశ్వరరావు (49) బైకుపై అనకాపల్లి వెళ్తుండగా ట్రాలీ లారీ డీ కొని చనిపోయారు అని గ్రామస్తులు చెప్పారు, మృతుడు తాతాజీకి (10) (8) వయస్సు గల పిల్లలు, వెంకటేశ్వరరావుకు భార్య ఎనిమిది సంవత్సరాల కుమారుడు ఉన్నారని, కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉన్న అన్నదమ్ములు ఇద్దరూ ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని గ్రామస్తులు వాపోయారు, వీరి కుటుంబాలకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

## దళిత రైతులకు న్యాయం చేయాలంటూ సిపిఎం డిమాండ్

(రాంబిల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం పంచదారల పంచాయతీలో దళితుల భూములు రెవెన్యూ అధికారులు బలవంతంగా తీసుకోరాదని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం పంచదారల పంచాయతీలో దళితులు సాగులో ఉన్న డి- పట్టా భూముల్లో దళిత రైతులతోపాటు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శంకర్రావు, సిపిఎం మండల కార్యదర్శి జి. దేవుడు నాయుడు, కమిటీ సభ్యులు చందక. రామకృష్ణ ఆ భూముల్లో పర్యటించారు, 17 మంది దళిత రైతులను వారు సాగు చేసుకుంటున్న భూములను పేదలుగా గుర్తించి 1978 లొ ఆనాటి ప్రభుత్వాలు సర్వే నంబర్ 2-1 నుండి 2-20 వరకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల 70 సెంట్లు చొప్పున సుమారు 50 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని అన్నారు, అప్పటినుండి వారు, వారి వారసులు ఆ భూములను సాగు చేసుకుని జీడిమామిడి యూక్లిప్టస్ ఇతరత్రా పండ్ల చెట్లను వేసుకొని జీవిస్తున్నారని ఇప్పటికి ఆ భూముల్లో చెట్లు కనిపిస్తున్నాయని ఫల సాయం ఆ రైతులే అనుభవిస్తున్నారని అన్నారు, వీరికి రైతు భరోసా కూడా వస్తుందని అన్నారు, ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలు దృష్ట్యా అవసరమైనచో 2013 భూ సేకరణ చట్ట ప్రకారం గ్రామ సభ పెట్టి రైతుల అభిప్రాయాలు తెలుసుకొని వారికి ఇవ్వవలసిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించి రైతుల ఇష్టాను ప్రకారం భూములు తీసుకోవాలే తప్ప రైతులపై తప్పుడు ఆరోపణలు చేసి రైతులను భయపెట్టి, భయభ్రాంతులకు గురిచేసి భూములు తీసుకునే చర్యలు దుర్మార్గమన్నారు, పేద రైతులు కూలి పనుల కోసం ఎక్కడికైనా వెళ్లి వస్తే వారు గ్రామంలో లేరని వారి భూముల్లో సాగు చేయట్లేదని తప్పుడు నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ అధికారులు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని దళిత రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దళిత రైతులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

## ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు శంకరరావు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పంజాబ్ రాజధాని చండీఘడ్‌లో ఈనెల 9వ తేదీ నుండి ఆరు రోజులపాటు జరగనున్న జాతీయస్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలకు నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన కాళ్ల శంకర్రావు ఎంపిక అయ్యాడు. జాతీయస్థాయి పోటీల్లో ఈయన ఆంధ్ర సివిల్ సర్వీస్ ఉద్యోగుల జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు. జాతీయస్థాయి సివిల్ సర్వీస్ పోటీలకు శంకరరావు ఎంపిక కావడం ఇది నాలుగవసారి. ఈయన ప్రస్తుతం మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామ సచివాల యంలో విద్యా, సంక్షేమ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జాతీయస్థాయి పోటీలకు శంకరరావు ఎంపిక కావడం పట్ల ఎంఎల్‌సి డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు, ఎంపీడీఓ కె.రామకృష్ణ రాజు, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులు, సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, మొయిద పంచాయితీ కార్యదర్శి మోహన్ రావు జరజాపుపేట, మొయిద గ్రామ పెద్దలు, జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ శంకరరావును అభినందించారు.

## జోనల్ స్పోర్ట్స్ మీట్ లో బొబ్బిలి శ్రీ చైతన్య విద్యార్థులు

బొబ్బిలి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ లో బొబ్బిలి శ్రీ చైత్యన్య విద్యార్థులు తమ సత్తా నిరూపించారు ఈ పోటీ లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం జిల్లాలు సంబందించిన చైతన్య విద్యార్థులు పాల్లున్నారు. జయ శెంకర్, ఏంజిల్ మరియు మోహిత్‌లు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు నుఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో- ఆర్డరేటర్ బాలరాజు, ప్రిన్స్ పాల్ మోహన్ బాబు, వైసు ప్రిన్స్ పాల్ గోనా చందు, వ్యాయామ ఉపాద్యాయులు శంకర్. చంద్రరావులు డీన్ దుర్గాప్రసాద్, పాధల నాయుడు పాల్గొన్నారు. బహుమతులు పొందిన విద్యర్ధులను ఏజి ఎం సురేష్ అభినందించారు

## జరజాపుపేటలో ఘనంగా శ్రీ రాజభంగారమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామదేవత శ్రీ రాజ బంగారమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాకంకణ ధారణ, ఋత్విక్ వరుణ, సర్వతోభద్ర మండపరాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ సంతోషిమాత ఆలయం నుండి మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, వేదమంత్రాలతో అమ్మవారి మకర తోరణం, వివిధ ఆభరణములు 108 కళశాలతో భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 11 గంటలకు పంచామృత అభిషేకం, 108 కళాశాలతో అభిషేకం, నేత్ర దర్శనం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు చండిహోమం,3 గంటలకు లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు పూర్ణహుతి, వేద స్వస్తి, పండిత ఆశీర్వచనం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలను ప్రముఖ వేద పండితుడు మల్లాజోష్యుల సన్యాసిరావు శర్మ పర్యవేక్షణలో, వేదుల కామేశ్వర శర్మ (వంశీ పంతులు) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, చిన్న మద్దిల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, పలు రాజకీయ పక్షాల నాయకులు, భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలి.. ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాత వార్త



చీపురుపల్లి పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనకమహ లక్ష్మి అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలను ఈ నెల 22, 23, మరియు 24 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసే జాతరను విజయవంతం చేయాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు అధికారులకు. సూచించారు. గురువారం నాడు చీపరుపల్లి కనకమాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో జాతర మహోత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పోలీస్, దేవాదాయ, పంచాయతీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, వైద్య, నీటిసరఫరా విభాగాల అధికారులతో ఏర్పాట్లపై కూలంకషంగా చర్చించారు. ప్రత్యేకించి ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడటం, తాగునీటి సరఫరా, పారిశుద్యం మరియు భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరలో బెల్టు షాపుల నిర్వహణ అక్రమ మద్యం అమ్మకాలు ఆకతాయిల ఆగడాల పైన రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో దృష్టి సారించాలని సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు, చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్, తాసిల్దార్ డి ధర్మరాజు, ఎంపీడీవో ఐ సురేష్ ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కము నాయుడు, దన్నాన రామచంద్రుడు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలి.. ఏఓ రవీంద్ర



శృంగవరపుకోట ఫిబ్రవరి5,ప్రభాతవార్త..

రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటల వివరాల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించామని ఏఓ రవీంద్ర తెలిపారు. రైతులే స్వయంగా తమ పంట వివరాలను నమోదు చేసుకునేలా ప్రభుత్వం ఈఏడాది కొత్తగా ఫార్మర్ రిజిస్ట్రీ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. యాప్ ను ఉపయోగించలేని రైతులు వీఏఏల ద్వారా పంట నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మండలంలో అగ్రికల్చర్, ఆర్టికల్చర్ కు సంబంధించి సుమారు పదివేల మంది రైతులు ఉన్నారని ప్రస్తుతం 50శాతం వరకు పంటల నమోదు కార్యక్రమం జరిగిందన్నారు. ఈనెల 20వ తేదీలోగా పంటల నమోదు చేయించుకోవాలని ఆయన రైతులకు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ పథకం కింద ఎవరికైనా ఇంకా నగదు జమ కాకపోతే ఎస్.కోట వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఏఓ రవీంద్ర రైతులకు సూచించారు.

## శ్రీజన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

పార్వతిపురం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త




సుచిరిండియా ఫౌండేసన్ ఆధ్వర్యంలో 33వ సర్.సి.వి. రామన్ యంగ్ జీనియస్ ఒలింపియాడ్ 2025-26లో శ్రీజన్ స్కూల్ విద్యార్థులు విజయ దంకా మోగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యు. శ్రీను తమ స్కూలు విద్యార్థులు సాధించిన ఈ విజయంపై హర్షం వ్యక్తపరిచారు. ఈ విజయంలో స్కూల్ బోధన సిబ్బంది, స్కూలు పరిస్థితులు, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యాబోధనల సమిష్టి కృషి అన్నారు. విజయధంకా మ్రోగించిన శ్రీజన్ స్కూల్ విద్యార్థులకు రవీంద్ర భారతి ఆడిటోరియం, హైదరాబాద్ లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గ యం.ఎల్.ఎ శ్రీ గంటా శ్రీనివాసరావు, సినీ నటుడు శ్రీకాంత్ , యం.ఎల్.ఏ చింతమనేని ప్రభాకర్, నటుడు శివాజీ రాజా చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు అని అన్నారు. విద్యార్థులలో పి.చందనశ్రీ, 4 వ తరగతి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి బంగారు పథకం ని సాధించగా, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని ముగ్గురు విద్యార్థులు యం.లాలిత్య (3 వ తరగతి), పి.మొక్షితాప్రియ (4 వ తరగతి), కె.పార్ధసారధి (5వ తరగతి) జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతులు ఇద్దరు విద్యార్థులు డి.రుత్ (4 వ తరగతి), వి.ఉమామహేష్ (7 వ తరగతి)సాధించి వాళ్ళ సత్తా చాటారు అని అన్నారు. వీరు సాధించిన విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ వి.నాగరాజు , ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన - ఎమ్మెల్యే బేబీ నాయన



రామభద్రపురం ఫిబ్రవరి5, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం సోంపురంలో బంకురు శ్రీదేవి లక్ష రూపాయలు రామభద్రపురంలో పూడి వినోద్ కు లక్ష ఇరవై మూడు వేలు చెక్కులను గురువారం ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు బొబ్బిలి నియోజకవర్గంలో ఎంతవరకు మూడు కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు నిరుపేదలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ఆయన అన్నారు గ్రామాల్లో తారు రోడ్ల నిర్మాణం చేయడానికి ప్రభుత్వం పెద్ద పేట వేస్తుందన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలో రోడ్లు కాలువలు రక్త మంచినీటి ట్యాంకులు పైప్ లైన్లు ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు బేబీ అని అన్నారు ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతిరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ రావు ప్రధాన కార్యదర్శి చింతల చినమ్మ తల్లి గ్రామ సర్పంచ్ రవా ఈశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వసంతుల సన్యాసినాయుడు తూముల దాలయ్య తూముల గోపాలకృష్ణ మూడడ్ల కృష్ణ కనిమేరక వెంకటి నాగేశ్వరరావు బి సీతారాం బి చెన్నారావు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల సబ్ డిపోను ప్రారంభించిన ప్రభుత్వవిప్



కురుపాం, ఫిబ్రవరి 5ప్రభాతవార్త

కురుపాం మండలం, గొటివాడ పంచాయతీ నేరేడువలస గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌరసరఫరాల సబ్‌డిపోను కురుపాం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్‌డిపో ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలకు రేషన్ సరుకులు మరింత సులభంగా, సకాలంలో అందుతాయనిన్నారు. దూర ప్రాంత ప్రజలు ఇకపై రేషన్ కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉండదని, ఈ చర్య ప్రజలకు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేస్తుందని అన్నారు. ప్రభుత్వం పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పౌరసరఫరాల వ్యవస్థను మరింత పటిష్టం చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయ,కురుపాం మండల పార్టీ అధ్యక్షులు కలిసెట్టి వెంకట కొండయ్య, గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నాయకులు మాసయ్య, రమేష్, ప్రసాద్, తమ్మయ్య, లోవరాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించండి

### పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఎమ్మెల్యే విజ్ఞప్తి

పార్వతీపురం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పంచాయితీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను కోరారు. పార్వతీపురం పర్యటనకు వచ్చిన కమిషనర్ ను ఎమ్మెల్యే కలిసి మొక్కను బహుకరించారు. పార్వతీపురం నియోజకవర్గం లోని గ్రామపంచాయతీల స్థితిగతులను కమిషనర్‌కు వివరించారు గ్రామపంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో అనేక గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో ఉన్నాయని ఆయా గ్రామాలకు రహదారులు, మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు దృష్టి సారించాలని కోరారు. పల్లెలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపు తున్నారని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల సమస్యల పరిష్కా రానికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన పంచాయితీరాజ్ కమిషనర్ అవసరమైన మేరకు నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వీణ కేంద్రానికి ప్రభుత్వం అందజేసిన కలప పరిశీలన



బొబ్బిలి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఇటీవల అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు ప్రశ్నోత్తరాలు సమయంలో బొబ్బిలి వీణ ఎంతో ప్రసిద్ధిగాంచింది దానికి కావలసిన ముడి సరుకు పనస కర్ర లభ్యం కాక వీణల తయారీ కార్మికులు ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వానికి ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ముడి సరుకుకైన పనస కర్ర జిల్లా ఫారెస్ట్ అధికారుల ద్వారా కొనుగోలు చేసి కార్మికులకు అందజేయడానికి కర్రను బొబ్బిలి రప్పించారు. దీనిని పరిశీలన చేయడానికి డిఎఫ్ఓ ఆర్ కొండలరావు ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ రామ్ నరేష్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాజగోపాల్ ఫారెస్ట్ గాడ్ స్వప్న షా మిషన్ వద్ద కలపను పరిశీలించారు. అనంతరం కార్మికులతో వీణ కేంద్రం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు అభివృద్ధి చేయాలంటే మీరే కీలకమని ఫారెస్ట్ అధికారులు అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో మన దేశానికి బొబ్బిలి కేంద్రంగా వెళుతున్న వీణలను ప్రపంచ ప్రసిద్ధిగాంచినవి. మీ యొక్క నైపుణ్యం మెరుగుపరుచుకొని ప్రభుత్వం ఇచ్చిన కలపతో మీ కుటుంబాలు మరింత ఉన్నత స్థాయికి వెళ్లే విధంగా నైపుణ్యాన్ని పెంచుకొని వీణ కేంద్రాన్ని దశ దిశల వ్యాప్తి చేయాలని మీ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని వారుకోరారు.

## అధిక ధరలు-అక్రమ బెల్టుషాపులు

### ఎంఆర్‌పిపై పది అదనం -చోద్యం చూస్తున్న అధికారులు

గరివిడి ఫిబ్రవరి,5 ప్రభాత వార్త

మద్యం దుకాణాల్లో అధిక ధరలు,ఆపై అక్రమ బెల్టు షాపులు నిర్వహణ యథేచ్ఛగా సాగుతోంది. అడుగడుగు నా బెల్టు షాపులు, సందు సందుల్లో అక్రమ మద్యం దుకాణాలు సాక్షాత్కరిస్తూనే ఉన్నాయి. లైసెన్సెడ్ షాపులు కంటే అధిక ధరలుకి మద్యం అమ్మకాలు ఆయా బెల్టు షాపుల్లో సాగుతున్నాయన్న ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా మద్యం షాపుల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పై అనేకఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బాటిల్ పై ఎం ఆర్ పి కంటే పది రూపాయలు అదనంగా అమ్మకాలు సాగిస్తున్నా అధికారులు కిమ్మనక పోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేతల అండదండలు,ఆమ్యామ్యాలకు అలవాటు పడి అధికారులు బెల్టు షాపులు నియంత్రించేందుకు ముందుకు వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని చోట్లా బెల్టు షాపులు యథేచ్ఛగా నడుస్తునే ఉన్నాయి. మద్యం షాపులనుండే మద్యం ఆయా బెల్టుషాపులు కి యథేచ్ఛగా రవాణా జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు మిన్నకుండి పోతుండటం తో అధికారులు, షాపు యజమానులు ఒక్కటై ఈ అక్రమానికి పాల్పడు తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి..కాసులకు కక్కుర్తి పడి అధికారులు మౌనం వహిస్తున్నారని ఆక్షేపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. అన్ని ప్రాంతాల్లోనూ,ఆయా షాపు యజమానులు తమకు అనుకున్నంత వ్యాపారం జరగడం కోసం బెల్టుషాపులు కి మద్యం అమ్మకాలు చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే షాపుల నిర్వహణ భారం పెరిగిందని,నష్టాల్లో షాపుల నడుస్తున్నాయని,లాభాల కోసం ఎం ఆర్ పి కంటే కొంత పెంచక తప్పదని షాపు యజమానులుపేర్కొంటూ అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని సిబ్బంది పేర్కొంటున్నారు. మద్యం షాపు యజమానులు అంతా సిండికేట్ గా ఏర్పడి అన్ని షాపుల్లో ను ఒకే మద్యం పాలసీ నడిపిస్తూ మద్యం ప్రియులను పిండేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అన్ని చోట్లా ఇదే విధానం ,అవే అదనపు ధరలు, అనుమతులు లేని బెల్టుషాపులు నిర్వహణ నిత్యకృత్యమైందన్నది జగద్వితం. ఆయా బెల్టుషాపుల్లో అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేయడం తో పేద మద్యం వ్యసనపరుల నుండి పైసలు గుంజే ప్రయత్నం జరుగుతుందని చెప్పక తప్పదు. అక్రమ బెల్టు షాపులు నిర్వహిస్తే సహించేది లేదు,అటువంటి వారిపై చర్యలు తప్పవు,లైసెన్స్ రద్దు చేస్తామనే నేతలు ప్రకటనలు వట్టి బూటకమన్నది క్షేత్ర స్థాయిలో పరిస్థితి చూస్తే ఇట్టే ద్యోతకమవుతోంది. అలాగే మద్యం బాటిల్ పై ఉన్న ధరలు కంటే పది రూపాయలు అధిక ధరలకు మద్యం అమ్మకాలు నిరాటంకంగా జరుగుతున్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోక పోవడం గర్హనీయం.ఎం ఆర్ .పి ధరలకు మద్యం అమ్మకాలు జరపాలన్న నిబంధన తుంగ లోకి తొక్కినా అధికారులు కిమ్మనక పోవడం లో ఆంతర్యమేమిటో అని మద్యం ప్రియులనుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్టు షాపులు నియంత్రణ కు ప్రయత్నిస్తారని ,ఎం ఆర్ పి ధరలకు మద్యం అమ్మకాలు జరిపిస్తారని మద్యం కొనుగోలు దారులు ఆశిస్తూ ఉన్నారు.

## విద్యార్థులు కంటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.. కౌన్సిలర్లు సంధ్యారాణి, అన్నపూర్ణ

నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ కంటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని నగర పంచాయతీ కౌన్సిలర్లు జన సంధ్యా రాణి, మజ్జి అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోని ఎం జె పి ఏపీ మత్స్యకార బాలురు గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులకు ప్రభుత్వ మంజూరు చేసిన కంటి అద్దాలను సంధ్యారాణి, అన్నపూర్ణ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంధ్యారాణి,అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా మంటి మంచి కంటి చూపును పొందాలని అన్నారు. టీవీలు, సెల్ ఫోన్లు అవసరానికి మించి వినియోగించడం వల్ల కళ్ళకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఈ విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని వారు సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పిన్సిపాల్ కవితతో పాటు ఏఎన్ఎం లు కేఎం గౌరీశ్వరి, జి సరస్వతి, ఆశ వర్కర్లు కొండేటి పద్మ, ఇ. సత్యవతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు వట్టి బూటకం - మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు



లక్కవరపుకోట ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)

కూటమి ప్రభుత్వము సూపర్ సిక్స్ పథకాలు హామీలు వట్టి బూటకంగానే మిగిలిపోయాయని మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలో నీ కల్లేపల్లి, జమ్మ దేవి పేట గ్రామాలలో నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కాదుబంటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కంటే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వము ఎక్కువ పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేయడమే తప్ప ఒరిగేది ఏమీ లేదని అన్నారు. గతంలో వచ్చిన నవరత్నాలు పథకాలు తీసేసిందని వాస్తవాలను వివరించారు. కూటమి ప్రభుత్వంలో చావుకి దగ్గరవుతున్న వృద్ధులు కు వృద్ధాప్య పింఛన్ లేక సతమతమవుతున్న వారు ఎందరో ఉన్నారని స్థానికులు వివరించారని ఆయన అన్నారు. పింఛన్ కొరకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కూటమి ప్రభుత్వం పార్టీ నాయకులు చుట్టూ కాళ్ల అరిగినట్టు తిరిగిన పట్టించుకునే దాఖలాలు లేవని స్థానికులు ఆయనతో మొరపెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమం వల్ల ప్రజలు యొక్క సమస్యలు తెలుస్తున్నాయని దానితోపాటు వైఎస్ఆర్సిపి పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం వైసిపి కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను, గ్రామ అనుబంధ కమిటీ నియామకారులను గ్రామ కార్యకర్తలు ప్రజల యొక్క అంగీకారంతో చేతులు ఎత్తి పద్ధతి ద్వారా ప్రజల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని కమిటీలు నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పిటిసి తూర్పాటి వరలక్ష్మి, వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల ఆకస్మిక తనిఖీ

బాడంగి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త



రెగ్యులర్‌గా జరిగే గ్రామ సచివాలయ ఆకస్మిక తనిఖీలలో భాగముగా డివిజనల్ పంచాయతీ అధికారి మరియు బాడంగి మండల ప్రత్యేక అధికారి వారు ఐన శ్రీ ఎం. కిరణ్ కుమార్ వారితో కలిసి రేజేరు మరియు వాడాడ, గూడుపు వలస, కోటిపల్లి గ్రామ సచివాలయము లను సందర్శించడము జరిగినది.. ఈ సందర్భం లో భాగంగా ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వే మరియు అక్షరాంధ్ర సర్వేలపై సచివాలయ ఉద్యోగుల తో పాటుగా క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించడం జరిగినది.. దీనితోపాటుగా సచివాలయ సిబ్బంది యొక్క హాజరు పనితీరు, హౌస్ టాక్స్ కలెక్షన్లపై నిర్వహించడం జరిగినది.. సమపాలన పాటించని మరియు ప్రజల వద్ద అమర్యాతగా ప్రవర్తించు ఉద్యోగులపై తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయి అని తెలపడము జరిగినది.

## వాడాడకి నూతన పశు వైద్యశాలని మంజూరు చేయండి

బాడంగి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త

వాడాడ పశు వైద్య శాల ను సందర్శించి స్పెషల్ ఆఫీసర్ ఝూఝా కిరణ్ కుమార్ పాడి అభివృద్ధి కొరకు కార్యాచరణ రూపొందించాలని పశువైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణకి ఆదేశించారు. పశు వైద్యశాలని సందర్శించినప్పుడు వాడాడ గ్రామ పెద్దలు పూడి సూర్యనారాయణ ఆర్నెపల్లి అచ్యుతరావు, పాడి అభివృద్ధి సంఘం కమిటీ చెందిన కొల్లి వెంకట నాయుడు మరియు వత్స రమేష్ శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి పశువైద్యశాలని చూపించి కొత్త నూతన భవనం మంజూరు కొరకు స్పెషల్ ఆఫీసర్‌కి, ఎంపీడీవోని కి విన్నపించారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ నంద నుండి లొద్ద వరకు బైక్ ర్యాలీ



మక్కువ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

నంద ప్రభుత్వ పాఠశాలను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి గురువారం సందర్శించారు. పాఠశాల విద్యార్థులను ముస్తాబు కార్యక్రమం గురించి అడిగి తెలుసుకుని పాఠశాల విద్యార్థుల ముస్తాబును పరిశీలించారు. కొంతమంది విద్యార్థులు సరిగా ముస్తాబు కాకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయులతో తప్పనిసరిగా ముస్తాబు అవ్వాలని ఆదేశించారు. అనంతరం సాలూరు మండలం కొడమ పంచాయతీలో మహా లొద్ద జలపాతాన్ని ప్రారంభించడానికి నంద గ్రామం నుండి అధిక సంఖ్యలో లొద్ద గ్రామం వరకు బైక్ ర్యాలీగా జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ లు ర్యాలీగా వెళ్లారు.

## 10వ తరగతి విద్యార్థుల చదువుపై రాత్రి సమీక్ష

నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుశర్ల కామేశ్వరి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బుధవారం రాత్రి 10వ తరగతి విద్యార్థుల ఇండ్లకు ప్రత్యేకంగా గృహసందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, వారు రాత్రివేళ చదువుతున్నారా లేదా అనే అంశాన్ని తల్లిదం డ్రులతో మాట్లాడి నిర్ధారించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో కూడా ఉపాధ్యాయులు మాట్లాడి, పిల్లల చదువుపై వారి అభిప్రాయా లను తెలుసుకున్నారు. చదువులో ఎదురవుతున్న సందేహాలు, సమస్యలను అక్కడికక్కడే నివృత్తి చేస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ గృహసందర్శన కార్యక్రమం బుధవారం రాత్రి 10:30 గంటల వరకు కొన సాగింది. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచడం, బాధ్యతాభావాన్ని కలిగించడం, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ విధమైన నిబద్ధతతో కూడిన చర్యలు విద్యార్థుల విద్యా ప్రగతికి దోహదపడతాయని, 10వ తరగతి ఫలితాలలో మెరుగైన విజయాలు సాధిస్తామని హెచ్.ఎం కామేశ్వరి, ఉపాధ్యాయులు శివుకు బంగారయ్య, రేవళ్ల ఆదినారాయణ, బుగత గంగాధర్, బాసిన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేసింది. చింతలపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మాత రామకృష్ణ కూడా పాల్గొన్నారు.

## వ్యక్తి ఉరివేసుకోవడంతో పోలీస్ ఇన్వెస్టిగేషన్ : టౌన్ ఎస్ఐ



సాలూరు పిబ్రవరి 5 ప్రభాతవార్త

సాలూరు పట్టణానికి చెందిన డబ్బివీధిలో నివాసం ఉంటున్న వ్యక్తి గత సాయంత్రం ఉరివేసుకోవడంతో టౌన్ ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి పోలీస్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. గురువారం ఆయన కాస్త ఆలస్యంగా తెలియజేసిన వివరాలు ప్రకారం బొబ్బిలి నాగరాజు(37) ఎప్పటినుండో మూర్ఛవ్యాధి కారణంగా బాధ పడుతున్నడని తెలిపారు. దీంతో మనస్థాపంతో నాగరాజు తన ఇంట్లో ఉరి వేసుకోవడం జరిగిందని క్లారిటీ ఇచ్చారు. అలాగే దీనిపై కేసు నమోదు చేసి పూర్తి ఎంక్వైరీ చేస్తున్నామని తెలియజేశారు. పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూనె గింజల రైతులు విజ్ఞాన యాత్ర

పాచిపెంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పాచిపెంట మరియుకొమరాడ సాలూరుకు చెందిన నూనె గింజలు పండించే గిరిజన రైతులను బొబ్బిలి గ్రోత్ సెంటర్లో ఉన్న మహి ఆయిల్ ఫ్యాక్టరీకి విజ్ఞాన యాత్ర కోసం రైతులను వ్యవసాయ అధికారి కోల్లి తిరుపతిలో తీసుకెళ్లారు. వేరుశనగ నువ్వులు మరియు పొద్దుతిరుగుడు పంటలకు జిల్లాలో అధిక డిమాండ్ ఉందని ఈ పంటలను విస్తృతంగా పండిస్తే మంచి మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రస్తుతం వేరుశనగ కోసం మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తుందని కంపెనీ ప్రతినిధి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. ఈ ఖరీఫ్ నుండి నూనె గింజల పంటల విత్తనాలను రాయితీపై రైతులు అందించడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించామని క్లస్టర్ గా ఏర్పాటు చేసి అన్ని మండలాలలో నూనె గింజల అభివృద్ధి పథకం కింద నూనె గింజల పంటల అభివృద్ధికి జిల్లా వ్యవసాయ అధికారి ప్రణాళికలు సిద్ధం చేశారని కాబట్టి రైతులు తమ పండించే నూనె గింజల పంటలను విక్రయించడానికి సిద్ధంగా ఉంటే వ్యవసాయ అధికారికి తెలియజేస్తే కంపెనీ ప్రతినిధులకు తెలియజేసి కొనుగోలు చేపట్టే విధంగా చేస్తామని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. అనంతరం పొద్దు తిరుగుడు వేరుశనగ నువ్వులు నుండి నూనెలు తీసే విధానాన్ని రైతులు ఆసక్తిగా తిలకించారు. జిల్లా నూనె గింజల అభివృద్ధి పథకం టెక్నికల్ అసిస్టెంట్ ప్రసునారాయణ కొమరాడ మండలం వ్యవసాయ అధికారి ప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారి బాబ్జి మరియు రైతులు పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులలో బుకింగ్ సౌకర్యం : పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు




గజపతినగరం, ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)

: గ్రామాలలో గల బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులలో కూడా ఇకనుంచి స్పీడ్ పోస్ట్,పార్సిల్ బుకింగ్ సౌకర్యం కల్పించినట్లు విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అధ్యక్షతన గజపతినగరం సబ్ డివిజన్ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు సబ్ పోస్ట్ ఆఫీసులలో మాత్రమే బుకింగ్ సౌకర్యం ఉండేదని, ఇక నుంచి బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులలో కూడా బుక్ చేసుకునే అవకాశం ఇండియా పోస్ట్ ప్రవేశపెట్టిందని,దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. అదే విధంగా పొదుపు పథకాలు కూడా చేయాలని తెలిపారు. ఈ నెల 18,19,20 తేదీలలో చేపట్టనున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ లు,డెవలప్మెంట్ ఆఫీసర్ పవన్ మూర్తి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ కోట తహసీల్దార్ కార్యాలయంని ఆకస్మికంగా సందర్శించిన జాయింట్ కలెక్టర్

లక్కవరపుకోట ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)



లక్క వరపు కోట తహసీల్దార్ కార్యాలయంను విజయ నగరం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ గురు వారం సందర్శించారు. కార్యాలయంలో పెండింగ్ ఉన్న రెవెన్యూ క్లినిక్ పిటిషన్ వివరాలు, మ్యుటేషన్ పెండింగ్, మ్యుటేషన్ ఫైల్స్ రిజక్ట్ కేసుల్లో ఏ కారణం చేత రిజక్ట్ చేశారని,అడిగి తెలుసు కున్నారు అలాగే రెవెన్యూ సర్వీసులుకి సంబంధించి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ప్రజల స్పందన గూర్చి వివరించి అందరూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తగిన సూచనలు జారీ చేసి సర్వీసులు అన్ని క్లియర్ చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ టి.రమేష్, ఉప తహశీల్దార్ (రీ సర్వే) జె.కోట అప్పారావు, మండల సర్వేయర్ సుజనకుమార్,ఆర్ ఐ సన్యాసి రావు వి ఆర్ వో లు పాల్గొన్నారు.

## రైతులకు తప్పులు లేని పాస్ పుస్తకాలు అందజేస్తాం



సంతకవిటి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మండలంలో మొదలుపేట వక్రపల్లి చింతలపేట గ్రామంలో రీ సర్వే అయిన గ్రామానికి ఎమ్మార్వో సుదర్శన్‌రావు డ్రాప్ వెరిఫికేషన్ చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే ముందు రాట్ వెరిఫికేషన్ చేసి రైతులకు తప్పులు ఉండకుండా పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలియజేశారు. క్రాస్ వెరిఫికేషన్ సిస్టంలో సాఫ్ట్ కాపీని ఫైనల్ చేసి పాస్ పుస్తకాలకు పంపిస్తామన్నారు. అలాగే కాకరపల్లి సచివాలయాన్ని సందర్శించారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



కవిటి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణ మహోత్సవం గురువారం కవిటి కొత్తూరు గ్రామంలో అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య జరిగాయి. విశ్వసనామ సంవత్సరం మాఘమాస బహుళ తత్కాల సంవత్సర పర్వదినం సందర్భంగా కవిటి కొత్తూరులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం వంద మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## త్రాగు నీటి సరఫరా పథకానికి 9.81 కోట్లుతో పనులు ప్రారంభం : కమిషనర్ రామచంద్రరావు



రాజాం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త అమృత్ 2.0లో భాగంగా రాజాం మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరా పథకానికి 9 కోట్ల 84 లక్షలు రూపాయలతో పనులు ప్రారంభిస్తున్నట్లు స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలిపారు. ఈ పథకం కింద మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మారుతి నగర్, అలాగే వస్త్రపుకాలనీలో 500 కిలో లీటర్లు కలిగిన ఎవెలేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు సామర్థం కల్గిన (వాటర్ ట్యాంక్) మొత్తం రెండిటికీ కలిపి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే రేగిడిలో ఉన్న పాత పంప్ హౌస్ మరమ్మతులకు గురికావడంతో వాటిని మరల బాగు చేసే విధంగా పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాన పైప్లైన్ నెట్వర్క్ 3.5 వేల కిలోమీటర్లు మరియు మంచినీటి సరఫరా పైప్ లైన్ నెట్వర్క్ 4.6 వేలు కిలోమీటర్లు మేరకు పొడవున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా అమృత్ 2.0 భాగంగా త్రాగునీటి సరఫరా కోసం మరో 1.100 నూతన కొళాయి కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు సూచించారు. ఈ మొత్తం పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకొని పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి నూతన కమిటీ

కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అభయాంజనేయ స్వామి నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొత్తకోట చంద్ర శేఖరం ఎంపికయ్యారు. ఆయన సమక్షంలో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో అధ్యక్షులుగా ఓగిరాల శంకర్, ఉపాధ్యక్షులుగా వూన రవికుమార్, గుజ్జురు సునీల్ కుమార్, కోశాధికారి టీవీ భాస్కరరావు, లోపింటి లింగరాజు, కార్యదర్శిగా గుడియామిట్టు, ఉప కార్యదర్శిగా దొండపాటి దిలీప్ కుమార్, సలహాదారులుగా సత్యనారాయణ, కిమ్మాజి శ్రీనులు ఎంపికయ్యారు. వీరికి అభినందనలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

సీతంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 5వ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నిల్ జగన్నాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట బాలురు బాలికలు పెద్దమడి బాలురు పాఠశాలలో 80 సీట్లు చొప్పున 240 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించి ఫిబ్రవరి 5న నుంచి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు పెట్టుకోవాలని మార్చి 10న హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని ఏప్రిల్ 4న ఎంట్రన్స్ పరీక్షకు హాజరు కావలసి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9553379090 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పిఓ తెలిపారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్

కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మకర సరియాపల్లి నందు గల పిఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ నందు ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే కార్యక్రమంలో భాగంగా పంజాబీ భాష, సాంప్రదాయం మరియు పంజాబీ జానపద నృత్యం వాటి యొక్క విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు నృత్య రూపకం, స్కిట్ ఉల్లాసభరితంగా నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేయుచున్న ఉపాధ్యాయుడు సుధామోను ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర రావు పాడి విచ్చేసారు. వివరాల పంజాబ్ స్నాక్స్, చోలే బటూరే పరిచయం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు కవిత సాహు మరియు సిబ్బంది నిర్వహించారు.

## తాళ్లవలస కార్యదర్శికి కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం





సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామ పంచాయతీ కార్యదర్శి గేదెల విజయకుమార్ వర్మకు పంచాయతీ రాజ్ కమిషనర్ ఎం.కృష్ణ తేజ చేతులు మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. శ్రీకాకుళం ఆనందమయి కన్వెన్షన్ హాల్‌లో గురువారం జరిగిన పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి రివ్యూ మీటింగ్‌లో భాగంగా విజయకుమార్ వర్మ పని చేస్తున్న గ్రామ పంచాయతీలో శత శాతం ఇంటి పన్నులు వసూలు, అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్‌కు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను ఆయనకు రెండు ప్రశంసపత్రాలు అందుకున్నారు. అలాగే జగన్నాథపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరి దేవి, కాకరాపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కోట క్రాంతిలకు కూడా గ్రామ పంచాయతీలలో శతశాతం ఇంటి పన్నులు వసూలుకు ఉత్తమ పని తీరు కనపరచినందుకు కమిషనర్ అభినందనలు తెలిపి ప్రశంస పత్రం అందించారు. ఈ విధంగా జిల్లాలో సంతబొమ్మాళి మండలానికి నాలుగు ప్రశంసాపత్రాలు వచ్చాయని మండల ఈఓపీఆర్డీ దుంపల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులకు కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకోవడంతో ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## కళింగ వైశ్యులను ఓబిసిలో చేర్చాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): రాష్ట్రంలో ఉన్న కళింగ కోమట్లును ఓబీసీలో చేర్చాలని రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు గురువారం ఢిల్లీలో పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు కార్యాలయంలో కలిసి 'ఓబీసీ' పట్టికను దృశ్యతగిన మా కులాన్ని, మాతో పాటు ఎన్‌సీబీసీ (కమిషన్) రికమెండేషన్ చేసిన ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన కులాలను చేర్చాలే విధంగా ప్రభుత్వాన్ని సంప్రదించిన వర్గాలు తీసుకోవాలసిందిగా వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా మంత్రి స్పందించి ఈ విషయమై రెండు సార్లు ప్రధాన మంత్రితో చర్చించటం జరిగిందని, ఆ ఫైల్ ఇప్పుడు ప్రధాన మంత్రి వద్దనే వుందని చెబుతూ ఈ నాటి కృషి చేస్తూనే ఉంటానని ఆయన చెప్పారని గోవిందరాజులు వివరించారు. ఆయనతో పాటు బోయిన సత్యశ్రీనివాస్ ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) : మార్చి 14న స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో ఉదయం గం.10.30ని నుండి జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించుకోవాలని, రాజీయే రాజమార్గం అని ఫుల్ అడిషనల్ ఛార్జ్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి అన్నారు. గురువారం కోర్ట్ హాల్‌లో కోటబొమ్మాళి న్యాయ వాదులు మరియు పోలీస్ సిబ్బందితో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఆమె తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని ఆమె తెలియజేశారు. ఈ సమావేశాలలో కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఇతర న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపడ మరియు జలుమూరు పోలీస్ అధికారులు, బ్యాంకుల న్యాయ సలహా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

### పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ప్రభుత్వం నూతనంగా ముద్రించిన పాస్ పుస్తకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అడారు పంచాయతీలో చేబియ్యమువలస గ్రామంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా తహాశీల్దార్ ఎ.సాయి కామేశ్వరరావు ఆధ్వర్యంలో పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు రాజ్యాధికారానికి రాజముద్ర వంటిది ఈ పాస్ పుస్తకం అని ఆయన చెబుతూ చరిత్రలో ఇది సరికొత్త అధ్యాయనంగా నిలబడుతుందని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో మీ భూమి హక్కు పత్రాలపై వేరే వారి బొమ్మను ప్రచురించడం అపహాస్యం కాదా అని ఆయన ప్రశ్నించారు. మీ భూమికి మీరే హక్కుదారులని చెబుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రూపొందించిందని అన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు తహాశీల్దార్ ఎ.సాయి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరక్టర్ గర్భన సత్తిబాబు, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరి బాబు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లే గౌరు నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, అడారు సర్పంచ్ నీలాం సుధారాణి, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, లింగాల చంటి, స్థానిక టీడీపీ నాయుకులు మెరుగుల సత్యం నాయుడు, స్థానిక జనసేన నాయుకులు నీలాం సత్యం నాయుడు, వైస్ సర్పంచ్ పిట్ట చంద్రరావు, నాగల్ల మర్యాయ్య, మండల కూటమి నాయుకులు నివర్తి శశి, అలజింగి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లు

### దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు -గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు పెరిగే అవకాశం



జలుమూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వెల్లడించారు. గురువారం శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆయన అధ్యక్షతన, ఆర్డీవో సాయి ప్రత్యూషతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ నెల 15 నుండి 18 తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నాలుగు రోజులు పాటు జరిగే యాత్రకు ఈ ఏడాది 70 నుండి 80 వేలమంది భక్తులు వచ్చే అవకాశము ఉందని వివరించారు. దేవాలయాల్లో జరుగుతున్న సంఘటన దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చిన భక్తులకు భద్రత, క్యూలైన్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనానికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. భక్తులకు మొబైల్ టాయిలెట్స్, స్నానాలు అనంతరం డ్రెస్ చేంజింగ్ గదులు ఏర్పాటు చేయాలన్నారు. నిధులు సేకరణ, ప్రసాదాల పంపిణీ, తదితర అంశాలపై చర్చించారు. శ్రీముఖలింగం ఊరికి వెలుపల ఒక బెలూన్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో పంచాయతీ అధికారులు చూడాలన్నారు. అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆర్డీవో కె సాయి ప్రత్యూష మాట్లాడుతూ దర్శనాలకు వచ్చే భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని దేవాలయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పార్కింగ్‌పై రవాణా, త్రాగునీరు ఆయా శాఖాధికారులు ఏర్పాటు చేయాలని ఆర్డీవో ఆదేశించారు. ప్రధానంగా వంశధార నదిలో చక్ర తీర్థ స్నానాలకు తగునీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం ఆలయ పరిసరాలను, ఆలయం లోపల భాగాన్ని పరిశీలించారు. డి.ఎస్.పి లక్ష్మణరావు మాట్లాడుతూ దేవాలయాల వద్ద జరిగిన గత సంఘటనలు దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లు చేయాలన్నారు. మన ఇంట్లో కార్యక్రమంలో అందరూ భావించి తన వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, ఆలయ చైర్మన్ శివప్రసాద్ పాడి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక సర్పంచ్ తమన్న గారు సతీష్, స్థానిక ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో బి చిన్నమ్మడు, ఆర్ అండ్ బి ఈ ఈ తిరుపతిరావు, ఆలయ ఈవో టి ఏడుకొండలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్ కింద నిధులు మంజూరు



### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

ఆమదాలవలస, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) ఆమదాలవలస నియోజకవర్గంకు రూ.41 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం పార్టీ పేరు చెప్పి కక్ష కట్టి పనులు పూర్తి చేసినప్పటికీ నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం వలన ఎన్నో వేలమంది రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయారని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అహర్నిశలు శ్రమించడం వల్ల ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్ ఎస్ డి పి జిల్లాలో ఆముదాలవలస నియోజకవర్గంకు రూ.41,35,763 నిధులను విడుదల చేస్తూ పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ నిధులు 2014-19 కాలంలో ఎస్ డి పి కింద మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం విడుదల చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

## కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదు




ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏఎన్ఎం శాంతి కుమారి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ఈ వ్యాధి ఉన్నవారికి ఉండే లక్షణాలను వివరించి, వాటిని గమనిస్తే తక్షణమే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ఈ వ్యాధి ముందస్తుగా గుర్తిస్తే నివారణ సాధ్యమేనని తెలిపారు. వజ్రపు రమణమూర్తి మాట్లాడుతూ ఈ వ్యాధి సంపూర్ణ నిర్మూలన కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని, విద్యార్థులు విద్యార్థులు కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.బి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాదర్బార్' 'కార్యకర్తే అధినేత' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కోండ్రు



రాజాం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త రాజాం తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి నియోజక వర్గం ప్రజల నుంచి మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ వినతులు స్వీకరించారు. సీసీ రోడ్లు, వీధి లైట్లు, రెవెన్యూ తదితర సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. గతంలో నిర్వహించిన వినతులలో 90 శాతం వరకు పరిష్కరించామన్నారు. నియోజక వర్గంలో ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పార్టీ కార్యాలయంకు వచ్చి వినతులు అందించాలన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమం నిర్వహించి కార్యకర్తలకు భరోసానిచ్చారు. కోటి మందికి పైగా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్న ఏకైక రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ నేడు చరిత్ర సృష్టించిందన్నారు. వివిధ ఆసుపత్రులో ఎన్టీఆర్ వైద్య సేవలో లబ్ది పొందని పేద వారికి ముఖ్యమంత్రి సహాయనిధి, వారికి భరోసాగా నిలుస్తుందన్నారు. అనంతరం రాజాం ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో గల 94 ప్రభుత్వ స్కూళ్లలో 11672 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు గత కొద్ది నెలల క్రితం నిర్వహించిందన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు స్కూళ్లలోనే ప్రాథమిక చికిత్స కేంద్రాల ద్వారా అందించనుందన్నారు. ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణరావు, పిన్నింటి మోహన రావు, దూబ ధర్మారావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, వల్లూరి గణేష్, గేదెల బాలమురళీ, సమతం శ్రీను, మహేష్, టి.కన్నం నాయుడు, ముగడ శ్రీను, మరిపి జగన్ మోహన్ రావు, పెంకి గౌరీశ్వర రావు, కోటగిరి నారాయణరావు, యు పి రాజు, శ్రీను, గణపతి, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, వైద్యాధికారి సురేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య స్కూల్ ప్రిన్సిపాల్‌కు పితృవియోగం



రణస్థలం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త మండల కేంద్రం జేఆర్‌పురం సూర్య స్కూల్ ప్రిన్సిపల్స్ గురాల సత్యమణి తండ్రి స్కూల్ వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ చింతపల్లి వీర వెంకటరావు (74) గురువారం కన్నుమూశారు. ఈయన గత కొన్నేళ్లుగా ప్రముఖ విద్యావేత్తగా ఎనలేని సేవలందించారు. ఈయన మృతి పట్ల పాఠశాల సిబ్బంది, మండలంలోని ప్రైవేటు యాజమాన్యాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

శ్రీకాకుళం వార్త



## పర్యాటక రంగంలో ఒక సరికొత్త అధ్యాయం

### మన్యం సిగలో పర్యాటక మణిహారాలు ..జిల్లాలోని ప్రకృతి సౌందర్యానికి బ్రాండ్‌గా మన్యం ..జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి చొరవతో అద్భుతమైన ఫలితాలు



(ప్రభాతవార్త – వీరఘట్టం) పార్వతీపురం మన్యం జిల్లా పర్యాటక రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి తెరలేపింది. ఈ జిల్లా అంటే ఒకప్పుడు కేవలం కొండలు, కోనలు మాత్రమే. కానీ నేడు ఆ కొండల మధ్య నుంచి జాలువారే జలపాతాలు జిల్లాకే అందాలు తెచ్చి పెట్టడమే కాకుండా జిల్లా ఆర్థిక వ్యవస్థకే కొత్త ఊపిరి పోస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి దూరదృష్టి, ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేయడంతో మరుగున పడి ఉన్న ప్రకృతి అందాలు ఒక్కసారిగా జాలువాడి వెలుగులోకి వచ్చాయి. జిల్లా కలెక్టర్‌గా డా. ఎన్.ప్రభాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, మారుమూల ప్రాంతాల్లోని ప్రకృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఆయన చూపిన చొరవ అద్భుతమైన ఫలితాలనే ఇస్తోంది. కేవలం మూడు నెలల వ్యవధిలోనే మూడు లక్షల మంది పర్యాటకులను ఆకర్షించి, ఈ జిల్లా ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా (హబ్) అవతరించిందందంటే దాని వెనుక ఉన్న ఆయన శ్రమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. సాధారణంగా ప్రభుత్వ యంత్రాంగం అభివృద్ధి పనులపై దృష్టి పెడుతుంది. కానీ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి పర్యాటకాన్ని జీవనోపాధి మార్గంగా మార్చి చూపించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన స్వల్ప కాలంలోనే జిల్లాలోని ఏడు అద్భుతమైన జలపాతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దారంటే ఇది సామాన్య విషయమేమీ కాదు. తాటికొండ, నల్లరాయిగూడ, నీలంవలస, దళాయివలస, అడపరాయి, శిఖపరువు, మెట్టుగూడ, కుశ జలపాతాలు...

### మూడు నెలల్లో మూడు లక్షల మంది.. అరుదైన రికార్డు!

ఈ జలపాతాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించడంతో పర్యాటకుల తాకిడి ఊహించని విధంగా పెరిగింది. పర్యాటకుల సంఖ్య కేవలం 90 రోజుల్లోనే 3 లక్షల మందికి పైగా సందర్శకులు రావడం ఒక రికార్డు. పర్యాటకం పెరగడంతో గిరిజన ప్రాంతాల్లోని స్థానికులకు గైడ్లుగా, చిరు వ్యాపారులుగా కొత్త ఉపాధి అవకాశాలు లభించాయి. మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాలు మరియు రవాణా సౌకర్యాలు ఎంతో మెరుగుపడ్డాయి.

### కలెక్టర్ చొరవతో... ప్రజలు జేజేలు

పర్యాటక ప్రాంతాలను కేవలం ప్రారంభించి వదిలేయకుండా, ప్లాస్టిక్ రహిత మండలాలుగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవడం గొప్పవిశేషమే మరి. కలెక్టర్ అంకితభావం పట్ల జిల్లా ప్రజలతో పాటు పర్యాటక ప్రేమికులు తమ హర్షం వ్యక్తం చేయడంతో పాటు కలెక్టర్‌కు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. మన్యం జిల్లాలోని ప్రకృతి సౌందర్యాన్ని డా. ప్రభాకర్ రెడ్డి ఒక బ్రాండ్‌గా మార్చారు. ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని పర్యాటక ప్రాజెక్టులకు నాంది పలకడమే కాకుండా, జిల్లా రూపురేఖలనే మార్చి వేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు... ఎంతో ఆహ్లాదకరంగా, సుందరవదంగా... చూపర్లను ఆకట్టుకునే ప్రకృతి సిద్ధమైన మన్యం జలపాతాలను మనం కూడా ఆశ్వాదిద్దాం మరి.....

## 12న అంగన్‌వాడీల సమ్మె



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ల యూనియన్, కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చిన ఈ నెల 12న జాతీయ సార్వత్రిక సమ్మెలో చేరాలని నిర్ణయించినట్లు అంగన్‌వాడీ ఇచ్ఛాపురం ప్రాజెక్టు కార్యకర్తలు పిఓ రాజేశ్వరికి సమ్మె నోటీసు అందజేశారు. నాలుగు కార్మిక కోడ్‌లు మరియు వాటి నియమాలను రద్దు చేయాలని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీలను కార్మికులుగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులను కల్పించాలని, 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్‌ను సరైన మౌలిక సదుపాయాలు, మంచి నాణ్యమైన ఆహారం, సరైన ప్రీస్కూల్ విద్యతో సంస్థాగతీకరించాలని వంటి డిమాండ్‌లతో సమ్మెకు దిగుతున్నట్లు హైమ, బాలమణి, సుహాసిని, మోహిని, జ్ఞానేశ్వరి, ద్రాక్ష తదితరులు తెలిపారు.

## ఊరి బడిని కాపాడుకుందాం



కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కంచిలి ఎంఆర్‌సి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మురళి నాయకో అధ్యక్షతన బడిబాట పోస్టర్‌ను కంచిలి మండల విద్యాశాఖ అధికారి 1 సప్పటి శివరాం ప్రసాద్, ఎంఈఓ 2 కె.చిట్టి బాబు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. యుఇఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, కంచిలి మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు హేమసుందర్, కోశాధికారి కృష్ణ, యుటిఎఫ్ జిల్లా కమిటీ కన్వీనర్ నల్లాన రవి సీనియర్ కామ్రేడ్‌లు శమల్ల వెంకటరావు, జర్జాన భగవతిరావు, సుదర్శన బెహరా, కార్యవర్గ సభ్యులు, పురుషోత్తమరెడ్డి, బుల్లు బెహరా, మోహన్, చంద్రమౌళి, సురేష్ కుమార్ పండా, కైలాస్ మహంతి పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



పాతపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశ అవకాశాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురుకులాల ప్రవేశాలపై అవగాహన పోస్టర్‌లను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా గురుకులాల సమన్వయాధికారిణి వై.యశోదలక్ష్మి మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ గురుకులాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకై అలాగే 6నుండి 10వ తరగతులలో ఉన్న ఖాళీల భర్తీకై అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆశక్తి గలవారు ఫిబ్రవరి 19 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8096613777, 9573705525 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.పద్మావతితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మందులు కొరత లేకుండా చూడాలి



జలుమూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జలుమూరు, అచ్యుతాపురం, సైరిగాం ఆసుపత్రి సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి సమావేశంనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు రోగులకు సంతృప్తిని ఇచ్చే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రధానంగా మందులు కొరత లేకుండా చూడాలని వైద్యాధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునుకోటి దామోదరరావు, ఎంపీడీవో బంట్రోతు చిన్నమ్మడు, జలుమూరు నీటి సంఘం ఉపాధ్యక్షులు అక్క జోష్యల దత్తుబాబు, యూనిట్ ఇన్‌చార్జ్ చల్ల షణ్ముఖరావు, గొలివి సుజాత, పొన్నానా గురునాథరావు, పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, సంధ్య, హెచ్ ఎస్ చిన్న రాజులు, ఎంపీహెచ్ ఈవో శిమ్మ సోమేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు అందించిన ఎమ్మెల్యే



పాతపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మండలంలోని బూరగాం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభ మరియు రీ సర్వే కార్య క్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ఫోటోతో ఉన్న పుస్తకాల్లోని తప్పులను సవరించి, ఇప్పుడు కేవలం ప్రభుత్వ రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్ లతో అత్యంత పారదర్శకంగా వీటిని రూపొందించారని తెలిపారు. రీసర్వే పూర్తయిన 6,688 గ్రామాల్లోని 21.80 లక్షల మంది రైతులకు స్థానిక గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది వీటిని అందజేయనున్నారని తెలిపారు. వెబ్ ల్యాండ్ వివరాలతో కూడిన ఈ కొత్త పాసు పుస్తకాలు రైతులకు పూర్తి భరోసా కల్పించనున్నాయని ఎమ్మెల్యే గోవిందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ నందిగాం ప్రసాదరావు, ఎంపిడిఓ హెచ్ వి రమణ మూర్తి, మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

6-2 pg 9.qxd:6-2 pg 9.qxd 1/2/02 5:38 AM Page 1



# అమ్మాయిలు షాపింగ్ చేస్తున్నారా !



అమ్మాయిలెంతో ఉత్సాహంగా షాపింగ్ చేస్తున్నారా. అయితే ఈ సూచనలు. గతంలో పర్సులో నగదుతో వెళ్లేవాళ్లం. బడ్జెట్ తెలిసేది. ఫోన్‌ద్వారా చెల్లించడం వచ్చిన తర్వాత అకౌంట్‌లో ఉన్నదంతా ఖాళీ అయ్యేవరకు షాపింగ్ చేస్తూనే ఉంటాం. అలాకాకుండా ముందుగానే మన బడ్జెట్ నిర్ణయించుకొని, ఆ ప్రకారమే షాపింగ్ అనుకోవాలి. ఇంటిల్లిపాదికీ ఎంత అవసరం అవుతుందో అనికాకుండా, మొత్తం మనం అనుకున్న బడ్జెట్‌లోకి వచ్చేలా జాగ్రత్తగా షాపింగ్ చేయాలి. మన దగ్గర కొనాల్సి వాటి జాబితా తప్పనిసరిగా ఉండాలి. అవసరమైన కౌంటర్లు / ఉత్పత్తులకు మాత్రమే వెళ్లి కొనాలి. లేదంటే కనిపించేవన్నీ కొనే ప్రమాదం ఉంది. క్రెడిట్‌కార్డ్‌తో చేసే షాపింగ్‌పై క్యాష్‌బ్యాక్, రివార్డులంటూ కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. వాటిని తెలుసుకోవాలి. ముఖ్యంగా పండుగ సమయంలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. వీటిని వినియోగించుకుంటే కొంత నగదును పొదుపు చేయొచ్చు. గతంలో మనవద్ద ఉండిపోయిన కూపన్లు వృథా కాకుండా ఆన్‌లైన్‌లో ఈ పండుగకు వినియోగించొచ్చేమో పరిశీలించాలి. ◻

# దీంతో అందం, ఆరోగ్యం..



కరివేపాకు.. కూరలో పడితే నేచురల్ ఫ్లేవర్ వస్తుంది. సాంబారులో వేస్తే.. అదిరిపోతుంది. పొడిగా చేసుకుంటే.. పడిపడి తినేయొచ్చు. ఆయుర్వేదంలోనూ కరివేపాకు విశేషంగా వాడుతుంటారు. ఎన్నో అనారోగ్య సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. ఆరోగ్యాన్ని అందించడం మాత్రమే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కరివేపాకు ఎంతో సాయపడుతుంది. కరివేపాకులోని యాంటి ఆక్సిడెంట్లు, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ లక్షణాలు.. మచ్చల్లేని, కాంతిమంతమైన చర్మాన్ని అందిస్తాయి. మెరుస్తున్న చర్మం సొంతం కావాలంటే.. కరివేపాకు ఫేస్‌ప్యాక్స్ ట్రై చేయొచ్చు. కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి.. చల్లారాక మిక్సీలో వేసి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులపై రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. కరివేపాకు నీటితోనూ ముఖ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. కొన్ని కరివేపాకులను నీటిలో ఉడక బెట్టాలి. చల్లారాక.. ఆ నీటితో తరచూ ముఖాన్ని కడుక్కుంటే.. ఫేస్ రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. ఈ నీటిని టోనర్‌గానూ ఉపయోగించవచ్చు. కరివేపాకును ఉడకబెట్టి.. పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండుమూడు చుక్కల నిమ్మరసం వేసి ఫేస్‌ప్యాక్‌లా వేసుకోవాలి. బాగా ఆరిపోయిన తర్వాత కడిగేసుకుంటే.. చర్మం నిగారిస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే.. ముఖవర్చస్సు పెరుగుతుంది. జుట్టు రాలడం తగ్గాలన్నా.. వెంట్రుకలు ఒత్తుగా పెరగాలన్నా కరివేపాకును ఆశ్రయించాల్సిందే! ఇందులోని ఔషధ గుణాలు.. జుట్టు సంరక్షణలో కీలకంగా పనిచేస్తాయి. కరివేపాకును ఎండబెట్టి, పొడిచేసి.. మామూలు కొబ్బరినూనెలో కలుపుకోవాలి. ఈ నూనెను వారానికి రెండుసార్లు కుదుళ్లకు బాగా పట్టిస్తే.. జుట్టు సమస్యలు దూరం అవుతాయి. ◻

# ప్రజలు మెచ్చిన కలెక్టరమ్మలు



**అధికారం చేతిలో ఉంటే పెత్తనం చలాయించేవాళ్లు కొందరైతే, దాన్ని ప్రజా సేవకు మళ్లించేవాళ్లు ఇంకొందరు. రెండో కోవకు చెందుతారు ఈ యువ ఐఏఎస్ అధికారులు!**

**అత్యుత్తమం..** తమిళనాడు, తంజావూరు ప్రజలు మా కలెక్టర్ ప్రపంచంలోనే అత్యుత్తమం.. అంటూ ప్రియాంక బాలసుబ్రమణ్యన్ను పొగిడేస్తున్నారు. ఆమె అధికారిణిగా కాకుండా సాటి మనిషిగా అందరికీ సాయపడుతుండటమే దీనికి కారణం, తన దగ్గరకు వచ్చే వాళ్లందరినీ



చిరునవ్వుతో పలకరిస్తూ వాళ్ల సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి తక్షణమే ఆదేశిస్తారు. తమిళ నాడు గిండీ కాలేజీ నుంచి ఇంజినీరింగ్, ఐఐఎం బెంగళూరు నుంచి ఎంబీఏ పూర్తిచేశారు ప్రియాంక, కాంక్రీట్ కెరియర్ కాదనుకుని, సివిల్ సర్వెంట్గా మారారు. విద్యా రంగానికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. తరచూ స్కూళ్ల తనిఖీలకు వెళ్తారు. పోషకాహారం, నైపుణ్యాల విషయంలో రాజీ లేని బాట ఆమెది. అధికార దర్పం ఆమెలో ఇసుమంతైనా కనిపించదు.

**ఎఐతో లెక్క తేల్చేశారు...**

డాక్టర్ సౌమ్య ఝా.... రాజస్థాన్లోని టోంక్ జిల్లా కలెక్టర్. పదో తరగతి విద్యార్థుల్లో 90 శాతం తాము సైన్స్ రంగంలో అడుగు పెడతామని చెప్పేవారు. కానీ నిజంగా ఆ గ్రూపుల్లో చేరేవాళ్లు మాత్రం కేవలం 12 శాతమే ఉండేవారు. కారణం ఎక్కువమంది గణితం అంటే భయపడటమే. దీని వెనక కారణాలు టీచర్ల కొరత, ఉన్నవాళ్లకే సబ్జెక్టులో లోతైన పరిజ్ఞానం లేకపోవటం, టీచర్లు, విద్యార్థుల గైర్హాజరీ... ఇవన్నీ వచ్చాయి. ముఖ్యంగా హిందీ మీడియం చదివేవాళ్లలో ఈ లోపాలు కనిపిస్తాయి. పరిష్కారంగా ఏఐని ఉపయోగించాలనుకున్నారు. పఢాయివిస్ఏఐ. ఇన్ పేరుతో వెబ్‌సైట్ ఈ వెబ్‌సైట్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేవారు. వాళ్లు జవాబు రాయని ప్రశ్నలేంటో తెలిసేవి. రివ్యూ చేసినప్పుడు అలాంటి ప్రశ్నలకు జవాబులు వివరించేలా చేశారు. దీనితో గణితంలో ఉత్తీర్ణత శాతం మూడు పాయింట్లు పెరిగాయి. పిల్లలు సాధించిన మార్కులూ పెరిగాయి.

**వరదల్లోనూ బెదరకుండా..**

ఈ ఆగస్టు ఏడాదిసెప్టెంబర్‌లో పంజాబ్‌లో వరదలు వచ్చాయి. అజ్నాల జిల్లాలో 20 గ్రామాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. అప్పటికి డెప్యూటీ కమిషనర్ ఆఫ్ అమృతసర్గా ఉన్న సాక్షి సాహ్నాయ్.... ప్రత్యేక అధికారిగా క్షేత్రస్థాయిలో పని చేశారు. వందల సంఖ్యలో రంగంలోకి దిగిన ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రెడ్‌క్రాస్‌కు చెందిన బృందాన్ని సమన్వయ పరుస్తూ సహాయ కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు. తానుగా మోకాలి లోతు వరకు నీరున్న చోట వరద నిల్వలు ఉన్నాయి. వేల మందిని సురక్షి త ప్రాంతాలకు.



తర్వాత వాళ్ళు తలదాచుకున్న ఇళ్లు, పాఠశాలలు, హాస్పిటల్స్‌ను పర్య వేక్షి ంచారు. ప్రస్తుత గ్రేటర్ మొహాలీ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి చీఫ్ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు సాక్షి . ◻

# నిజమైన పూజ

దేవతలను సాత్త్విక, రాజస, తామస అంటూ మూడు రకాలుగా పూజిస్తారు. మనమంతా నిత్యం ఇష్ట దైవాన్ని పూజించే విధానం సాత్త్వికం. కొందరు ధ్యానం కూడా చేస్తారు. భగవంతుణ్ణి మనసా వాచా కర్మణా ఆరాధించడమే నిజమైన పూజ. ఈ విధానంలో తమను రక్షి ంచమని, తమ కోరికలను నెరవేర్చమని వేడుకుంటారు. రెండోది రాజసం. ఈ విధానంలో ఆడంబరాలు ఎక్కువ ఇది చూసేవారి కోసం దేవుణ్ణి పూజిస్తున్నట్టు ఉంటుంది. భారీ ఎత్తున పుష్పాలు, నివేదనలు మంత్రోచ్చారణలు ఉంటాయి.

ఇక్కడ భగవంతుణ్ణి మెప్పించడం కన్నా తమను అందరూ అధికులుగా భావించాలి అనుకుంటారు. చిత్తశుద్ధి లేని ఈ పూజలు దాదాపు వ్యర్థమే. ఇక మూడో విధానం తామసం. ఎదుటివారిని నాశనం చేయాలనో లేక తామొక్కరే బాగుండాలంటే దురుద్దేశంతో చేసే పూజలు ఇందులో భయంకరమైన నివేదనలు, అర్చనలు ఉంటాయి. అన్యాయం, ఆక్రమం అయిన ఈ పూజలవల్ల ఎదుటివారి నాశనాన్ని కోరుకునే వీళ్ల తమ వినాశనాన్ని కొనితెచ్చుకోవడం తథ్యం ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ కూడా కామక్రోధాది గుణాలను దూరం చేస్తాయి అని చెబుతున్నాయి. ఈ దుర్గుణాలను దూరంచేసుకొని సత్వగుణ సంపన్నులుగా ఉండాలని కోరుకునేది నిజమైన పూజ.. తోటివారిలో పరమాత్మను చూస్తూ అందరినీ చూస్తూ శ్రేయస్సునూ ఆశిస్తూ చేసే పూజలే అవసరమైనవి. ◻



# టైల్స్ మధ్య మురికి పోవాలంటే!




టైల్స్ మధ్య మురికి పోవాలంటే! నెలను శుభ్రం చేస్తున్నా సరే టైల్స్ మధ్య మురికి చేరుతుంది. ఇంట్లో చేరిన దుమ్ముకి, తేమ తోడవడం తో అది కాస్తా గట్టిపడి పోయి.. రైల్స్ మధ్యలో ఉండిపోతుంది. ఫలితంగా పోలిని తరమా శుభ్రం చేస్తున్నా.. ఆ మురికి మాత్రం ఓ పట్టాన పోదు. అయితే ఇందుకు ఈ సింపుల్ చిట్కాలు ఉపయోగపడతాయని నిపుణులువెనిగర్, గోరువెచ్చని నీళ్ల ఈ సమపాళ్లలో తీసుకోని దీన్ని స్ప్రే బాటిల్లో పోసి టైర్స్ మధ్య మురికి పేరుకున్న చోట చేయాలి తర్వాత బ్ర రుద్దితే మురికి పదికిపోయి ఫ్లోర్ శుభ్రపడుతుంది.

దెబ్బలు తగిలిన ప్పుడు ఆ శుభ్రం చేయ డానికి ఉపయో గించే హైడ్రోజన్ పెరా !!సైతం టైల్స్ మధ్య చేరిన మురికిని పోగొట్ట డానికి ఉపయో గించు కోవచ్చు దీన్ని నేరుగా శుభ్రం చేయ డానికి వాడుకోవచ్చుట లేదా ఇందులో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి ప్రమాదమని ఆ మధ్య రాయాలి. కాసేపయ్యాక సిటితో కడిగేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. నిమ్మ రసాన్ని నీటిలో టైల్స్ మధ్య మరికిగా ఉన్న చోట పై చేయాలి. ఆ తర్వాత సబ్బుర్తో రుద్ది శుభ్రం చేస్తే మురికి వదిలిపోతుంది. అయితే నిమ్మ వల్ల రైల్స్ తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి కాస్త ఎక్కువ నీటిలో కొద్దిగా నిమ్మరసాన్ని కలిపితే సరిపోతుంది. ◻

# రాగి యాపిల్ హాల్వా

కావలసిన పదార్థాలు: రాగులు: అర కప్పు, యాపిల్: ఒకటి, చక్కెర: ఒక టేబుల్ స్పూన్, తరిగిన డ్రైఫ్రూట్స్: ఒక టేబుల్ స్పూన్, నెయ్యి: ఒక టీస్పూన్, ఇలాచీ పొడి: చిటికెడు. **తయారీ విధానం:** స్టవ్‌మీద పాన్‌పెట్టి రాగులను సన్నని మంటపై దోరగా వేయించాలి. చల్లారిన తర్వాత వాటిని మిక్సీలో మెత్తని పిండిలా చేసుకోవాలి. యాపిల్ తొక్క తీసి ముక్కలుగా కోయాలి. స్టవ్‌మీద గిన్నెపెట్టి యాపిల్ ముక్కల్లో ఒక కప్పు నీళ్లపోసి మెత్తగా ఉడికించాలి. ఒక గిన్నెలో రాగి పిండి, తగినన్ని నీళ్ల పోసి బాగా కలిపి సన్నని మంటపై రెండు నిమిషాలు ఉడికించాలి. రాగిపిండి దగ్గర పడుతుండగా యాపిల్ ముక్కలు, చక్కెర, ఇలాచీ పొడి వేసి మరింత ఉడికించాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి, నెయ్యి వేడయ్యాక డ్రైఫ్రూట్స్ వెయ్యాలి. బాగా వేగాక రాగి మిశ్రమం జోడిస్తే రాగి యాపిల్ హాల్వా సిద్ధం. ◻



# 'మారెమ్మ' టీజర్ లాంచ్ ఈవెంట్



ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లిమాధవ్, మంచాల నాగరాజు, మయూర్ రెడ్డి బండారు, మోక్ష ఆర్ట్స్ 'మారెమ్మ' ఇంటెన్స్ డివైన్ టీజర్ లాంచ్ మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ' తో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీం ఈరోజు టీజర్‌ను లాంచ్ చేసింది. ఒక అంటువ్యాధి గ్రామాన్ని చుట్టుముట్టి, ప్రజలు, పశువుల ప్రాణాలను బలిగొంటుంది. గ్రామస్తులు తమ గ్రామ దేవత మారెమ్మ తల్లిని ప్రార్థిస్తారు. తన తొలి ప్రయత్నంలోనే దర్శకుడు మంచర్ల నాగరాజు తెలంగాణలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా గ్రామీణ నేపథ్యంలో అద్భుతమైన కథను సిద్ధం చేశారు. డైరెక్టర్ బాబి కొల్లి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రవితేజ గారితో జర్నీ చేస్తున్నప్పుడు మాధవ్ ని చూస్తూ ఉండేవాణ్ణి. రవితేజ గారు ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చారు. అలాగే మాధవ్ కూడా తన కాళ్ళ మీద తనే నిలబడాలని ఆయన కోరుకుంటున్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ.. మీడియా మిత్రులకు, మా అన్నయ్య మాస్ మహారాజా రవితేజ గారి ఫాన్స్ కు నమస్కారం( నవ్వుతూ) ఈ వేడుకకు విచ్చేసిన బాబి గారికి ధన్యవాదాలు. హీరోయిన్ దీపా మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమా చూస్తారని కోరుకుంటున్నాను కొత్తవాళ్లైనప్పటికీ ఒక అద్భుతం టీం తో వర్క్ చేశాం.

## తెర

# 'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్



'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్.. భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం'యుఫోరియా'. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ..సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ మాట్లాడుతూ.. ..'1992లో'లాఠీ' చిత్రంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇన్నేళ్ల కెరీర్‌లో ఇది నా 14వ సినిమా. నా మొదటి చిత్రానికి ఎలా ఫీల్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్‌తో ఉన్నాను. ఓ మంచి కథను, కొత్త కథను మరింత కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాను. నేను ప్రేక్షకుల దేవుళ్లని నమ్ముతాను. నేను వారి టైంకి, డబ్బుకి, విజ్ఞతకి విలువ ఇస్తాను. ..భూమిక మాట్లాడుతూ.. .. 'యుఫోరియా' లాంటి చిత్రాలను చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఇలాంటి చిత్రాల్లో రిస్క్ ఎంతో ఉంటుంది. కానీ గుణ శేఖర్ గారు, ఆయన ఫ్యామిలీ కలిసి రిస్క్ చేస్తున్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ.. 'యుఫోరియా' అనేది సందేశాత్మక చిత్రమేమో అని అంతా అనుకుంటున్నారు. కానీ ఇప్పటి వరకు ఈ మూవీని చూసిన వారంతా కూడా కొత్త కథకు కమర్షియల్ అంశాల్ని జోడించి కొత్తగా తీశారని మెచ్చుకున్నారు. నటి లిఖిత మాట్లాడుతూ..'ఎంబీబీఎస్ చదువుకుంటూనే మోడలింగ్ చేశాను. ఫెమినా మిస్ ఇండియా టైటిల్ కూడా గెల్చుకున్నాను..నటుడు విఘ్నేశ్ మాట్లాడుతూ.. .. 'యుఫోరియా' ప్రీమియర్‌ని మా అమ్మనాన్న కూడా చూశారు. నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. 'యుఫోరియా' ప్రీమియర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. నాకు ఓ కొత్త గుణ శేఖర్ కనిపించారు. అని అన్నారు.

# రామ్‌చరణ్ 'పెద్ది' ఏప్రిల్ 30న రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చి బాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మార్చి 27న విడుదల చేయాలని భావించిన ఈ సినిమాను వేసవి సెలవుల్ని దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ 30కి మార్చారు. ఈ అదనపు సమయంతో మేకర్స్ భారీ స్థాయిలో ప్రమోషన్స్‌కు సిద్ధమవుతున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ చరణ్ మాస్ లుక్‌లో అదరగొట్టారు. పొడవైన జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో ఆయన లుక్ ఇంటెన్స్ గా కనిపిస్తోంది. ఆయన పదునైన చూపు నేరుగా గుండెల్లోకి దూసుకెళ్తుంది. చుట్టూ అలసిపోయిన, ముఖాల్లో వేదన కనిపించే జనసమూహం మధ్య నుంచి ఆయన రావడం ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమాలో కథానాయికగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రామ్ చరణ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న 'పెద్ది' చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీ, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా తన అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్‌తో పెద్దికి అద్భుతమైన వరల్డ్ బిల్డింగ్ చేశారు.

# 'సుమతీ శతకం' ప్రి రిలీజ్ ప్రెస్ మీట్



మైత్రి మూవీస్ ద్వారా ఫిబ్రవరి 6వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న "సుమతీ శతకం" ఆశ్చర్యపరుస్తున్న టికెట్ ధర..విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'సుమతీ శతకం' విడుదలకు సిద్ధమైంది. సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో, ఎం.ఎం. నాయుడు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి అంచనాలు ఉన్నాయి. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. హీరో అమర్దీప్ చౌదరి మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఒక సామాన్య స్థాయి నుండి మొదలై ఎన్నో సంవత్సరాలు కష్టపడి ఈరోజు . సుమతీ శతకం ద్వారా మీ ముందుకు వచ్చాను. ఒక్క ఛాన్స్, ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. నన్ను నేను నిరూపించుకుంటాను. అన్నారు. హీరోయిన్ శైలి చౌదరి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ సినిమాలో నటించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఎంతో కష్టపడి ఈ సినిమా కోసం కష్టపడ్డాము. అన్నారు. దర్శకుడు ఎం.ఎం. నాయుడు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. మా సినిమాను ఇంతగా ఎంకరేజ్ చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిర్మాత కొమ్మలపాటి సాయి సుధాకర్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. సుమతీ శతకం ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా పై మాకు నమ్మకం ఉంది.

# 'స్కై' 13న గ్రాండ్ రిలీజ్



ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'స్కై' మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి మ్మ గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా 'స్కై'. పృథ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. 'స్కై' సినిమా ఫిబ్రవరి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రావాల్సి ఉండగా వాయిదా పడింది. అనివార్య కారణాలతో వాయిదా పడిన ఈ సినిమాను ఈ నెల 13న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రమోషనల్ కంటెంట్ తో పాటు లిరికల్ సాంగ్స్ తో మంచి ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ గా 'స్కై' మూవీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# 'శ్రీ చిదంబరం గారు' బ్లాక్‌బస్టర్ అవ్వాలి: ఎమ్.ఎమ్.కీరవాణి




శ్రీమతి. చింతా వరలక్ష్మి మ్మ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి, కథానాయకుడు ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్.ఎమ్. కీరవాణి మాట్లాడుతూ యంగ్ బ్లడ్ అంతా ఎంతో ఉత్సాహంతో చేసిన సినిమా ఇది. ఈ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. అన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ తొలి సినిమా ఎంతో ఇంపార్టెంట్ నాకు తెలుసు. వాళ్ల కష్టం తెలుసు. అందుకే ఇక్కడికి వచ్చాను. అన్నారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ నాకు దర్శకుడు వినయ్ మూడు సంవత్సరాల నుంచి తెలుసు. ఈ ఫంక్షన్‌కు వినయ్‌కు సపోర్ట్ చేయడానికి నేను వస్తానని చెప్పి మరీ వచ్చాను. అన్నారు. నిర్మాత చింతా గోపాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ 'క్రౌడ్ ఫండింగ్‌తో ఈ టీమ్‌ను తిరుగుతుంటే కథ విని ఈ సినిమా

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్..
# మూడు రికార్డులు బద్దలు కొట్టిన మీరా




**న్యూఢిల్లీ:** జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళల 48 కిలోల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి మూడు జాతీయ రికార్డులను నమోదు చేసింది. మీరా మొత్తం 205 కిలోల బరువు ఎత్తి, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్, మొత్తం మీద కొత్త జాతీయ రికార్డులను సృష్టించింది.

31 ఏళ్ల ఆమె స్నాచ్‌లో 89 కిలోలు ఎత్తి, ఆ తర్వాత క్లీన్ అండ్ జెర్క్‌లో 116 కిలోలు ఎత్తి బంగారు పతకాన్ని సులభంగా కైవసం చేసుకుంది. మీరా మొత్తం వెయిట్ లిఫ్టింగ్ ఆమె మునుపటి అత్యుత్తమ బరువు 199 కిలోల (ఫోర్డ్‌లో 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం) నుండి 6 కిలోలు భారీగా మెరుగుపడి 2023 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 205 కిలోలకు చేరుకుంది. 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో ఆమె గతంలో 48 కిలోల విభాగంలో 115 కిలోలు మరియు మొత్తం 199 కిలోల (ఆ పోటీలో) జాతీయ క్లీన్ అండ్ జెర్క్ రికార్డును కలిగి ఉంది. భవిష్యత్తులో, టోక్యో ఒలింపిక్ పతక విజేత ఆసియా క్రీడల తర్వాత క్రమంగా 53 కిలోల విభాగానికి చేరుకుంటారని భావిస్తున్నారు.

53 కిలోల విభాగం ఎల్ఎ 2028 ఒలింపిక్ క్రీడలలో మహిళల అత్యల్ప బరువు తరగతి అవుతుంది. ముఖ్యంగా, ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో మూడు పతకాలు మరియు మూడు కామన్వెల్త్ గేమ్స్ పతకాలతో సహా మీరాబాయి చాను సాధించిన ప్రధాన అంతర్జాతీయ విజయాలన్నీ 50 కిలోల కంటే తక్కువ విభాగాలలో వచ్చాయి.

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్..
# రస్మిక, వంశికకు స్వర్ణం, రజతం
### మిక్స్‌డ్ జోడీ సురుచి-రాణాకు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026, ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో వ్యక్తిగత విభాగాల్లో రస్మిక సెహగల్ స్వర్ణ పతకం సాధించగా, వంశికా చౌదరి రజతాన్ని దక్కించుకుంది. అలాగే భారత్ మిక్స్‌డ్ ద్వయం సురుచి సింగ్, సామ్రాట్ రాణా రజత పతకాన్ని గెలుచుకుంది. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో మహిళల జూనియర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో, భారతదేశం స్వర్ణం మరియు రజతం గెలుచుకుంది, రష్మిక సహగల్ 237.9 స్కోరుతో ఫైనల్‌ను గెలుచుకోగా, వంశికా చౌదరి 236.7 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచి రజతాన్ని దక్కించుకుంది. అలాగే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఉజ్బెకిస్తాన్‌ను సురుచి-సామ్రాట్ జోడీ తృటిలో ఓడించింది. 479.6 పాయింట్లతో ముగించారు. ఈ జంటను ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నిగినా సైదుక్కలోవా-ముఖమ్మద్ కమాలోవ్ ఓడించి, రెండవ అర్ధభాగంలో బలమైన ఆటతీరును కనబరిచి 481.3 పాయింట్లతో స్వర్ణం సాధించారు. చెంగ్ యెన్‌చింగ్ మరియు హ్సీహ్ హ్సియాంగ్‌చెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న చైనీస్ తైపీ 412.2 పాయింట్లతో కాంస్యం సాధించింది. తొలి రెండు సిరీస్‌ల తర్వాత భారత్ ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది, తద్వారా ఉజ్బెకిస్తాన్‌ను ప్రారంభంలోనే ఒత్తిడిలోకి నెట్టింది. ఉజ్బెక్ ద్వయం మూడవ సిరీస్ నుండి పోటీని మలుపు తిప్పింది. అయితే, భారత్ జంట క్రమంగా 1.7 పాయింట్ల ఆధిక్యంతో ఫైనల్‌ను ముగించింది. అంతకుముందు సురుచి మరియు సామ్రాట్ 583 పాయింట్లతో క్వాలిఫికేషన్ రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు.







# జాగ్రెబ్ ఓపెన్‌లో సుజిత్‌కు స్వర్ణం
### అమన్, అభిమన్యకు రజత, కాంస్యం

**న్యూఢిల్లీ:** జాగ్రెబ్ ఓపెన్‌లో 2026లో భారత వర్ధమాన రెజ్లర్ సుజీత్ కల్కల్ ఈ ఏడాది తన తొలి అంతర్జాతీయ టోర్నమెంట్‌లో బంగారు పతకాన్ని సాధించాడు. క్రొయేషియాలో జరిగిన పోటీల్లో సుజీత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచి 3 బౌట్లలో ఒక్క పాయింట్ కూడా కోల్పోకుండా పురుషుల 65 కిలోల ఫ్రీస్టైల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. అలాగే అమన్ సెహ్రావత్ (61 కిలోలు), అభిమన్యు మాండ్వాల్ (70 కిలోలు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. యూరోపియన్ రజత విజేత ఫ్రాన్స్‌కు చెందిన ఖమ్జత్ అర్సమెర్‌జౌవ్‌పై 10-0 తేడాతో ఆధిపత్యంతో సుజీత్ రోజును ప్రారంభించాడు. ఆపై అమెరికన్ రెజ్లర్ జోసెఫ్ మెక్‌కెన్నాను ఓడించి ఫైనల్‌కు చేరుకున్నాడు. ఫైనల్లో టైటిల్ కోసం ఇరానియన్ రెజ్లర్ పేమాన్ నెమతిపై హోరాహోరీ పోరులో 3-0 తేడాతో సుజీత్ గెలిచాడు. ఇక ఒలింపిక్ పతక విజేత అమన్ సెహ్రావత్ పురుషుల 61 కిలోల విభాగంలో స్వర్ణం కోల్పోయి రజతంతో సరిపెట్టుకున్నాడు. గ్రూప్ దశ రౌండ్ రాబిన్ నార్డిక్ ఫార్మాట్‌లో, అమన్ 4 బౌట్‌లలో 3 విజయాలతో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే అభిమన్యు మాండ్వాల్ మూడవ పతకాన్ని అందించాడు. పురుషుల 70 కిలోల విభాగంలో అమెరికన్ రెజ్లర్ ఇయాన్ మాక్స్వెల్ పార్కర్‌పై 6-3 తేడాతో విజయం సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అయితే మరో ఇద్దరు భారత రెజ్లర్లు ముకుల్ దహియా (86 కిలోలు), అతిష్ తోడ్కర్ (57 కిలోలు) ఇరానియన్ రెజ్లర్ల చేతిలో ఓటమిపాలయ్యారు.

## ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్..
# పంకజ్‌కు రజతం



**న్యూఢిల్లీ:** 2026 ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి చెందిన పంకజ్ అద్వానీ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఖతార్‌లో జరిగిన ఈ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో 40 ఏళ్ల పంకజ్ ఫైనల్‌లో చైనాకు చెందిన డెంగ్ హావోహుయ్ చేతిలో 1-4 తేడాతో ఓడిపోయి కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచాడు. టైటిల్ పోరులో మొదటి ఫ్రేమ్‌ను గెలిచి 1-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో పంకజ్ పోటీకి మంచి ఆరంభం ఇచ్చాడు. కానీ తన ప్రత్యర్థి చైనీస్ క్యూయిస్ట్ తదుపరి మూడు ఫ్రేమ్‌లను గెలుచుకుని తిరిగి పుంజుకున్నాడు. అంతకుముందు, పంకజ్ గ్రూప్ ఎ లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో అగ్రస్థానంలో నిలిచి తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. ఒమన్‌కు చెందిన అహ్మద్ బషీర్ 4-0తో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. ఆపై శ్రీలంకకు చెందిన మొహమ్మద్ తహా ఇర్షాత్‌ను 4-3తో ఓడించాడు. ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన మొహమ్మద్ షెహాబ్‌ను 4-0 తేడాతో ఓడించి, ఇరాన్‌కు చెందిన షాహిన్ సబ్జీని 4-1 తేడాతో ఓడించి టోర్నమెంట్‌కు అర్హత సాధించాడు. అయితే ఫైనల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు.

# సంతోష్ ట్రోఫీ ఫైనల్‌కు కేరళ
### 4-0 తేడాతో పంజాబ్ ఓటమి



**న్యూఢిల్లీ:** సంతోష్ ట్రోఫీ 2025-26లో కేరళ జట్టు పంజాబ్‌ను 4-0 తేడాతో ఓడించి సర్వీసెస్‌తో ఫైనల్‌కు చేరుకుంది. గురువారం అస్సాంలోని ధకుఖానా ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన సెమీఫైనల్లో ముహమ్మద్ రియాస్ పిటి ప్రతి అర్ధభాగంలో ఒకసారి గోల్ చేయగా, ముహమ్మద్ అజ్సల్, విక్నేష్ ఎం ఒకసారి గోల్ చేశారు. అభిషేక్ పవార్ సర్వీసెస్ తరపున మెరిశాడు, ప్రతి అర్ధభాగంలో ఒకసారి గోల్స్ చేసి తన జట్టును రెండేళ్ల తర్వాత శిఖరాగ్ర పోరులోకి నడిపించాడు. 30 నిమిషాల తర్వాత పవార్ అద్భుతమైన హాఫ్‌వాలీతో గోల్ చేశాడు, ఆపై రెండవ అర్ధభాగంలో గోల్ కీపర్‌ను తప్పుదారి పట్టించాడు, గోల్‌ను గోల్‌గా మార్చాడు. ఈ ఫలితంతో కేరళ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వరుసగా సంతోష్ ట్రోఫీ ఫైనల్స్‌కు చేరుకుంది. అంతకుముందు రైల్వేస్‌పై 2-0 తేడాతో క్లినికల్ విజయం సాధించిన సర్వీసెస్ 13వ సారి ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. దూకుడుగా ప్రారంభించిన తర్వాత, అభిషేక్ పొవార్ అద్భుతమైన ముగింపుతో అరగంట తర్వాత ఎస్ఎస్‌బి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రైల్వేస్ స్పందించినా, 73వ నిమిషంలో జహీర్ ఖాన్‌పై బాక్స్‌లో ఫౌల్ తర్వాత పెనాల్టీ స్పాట్ నుండి పొవార్ మళ్ళీ గోల్ చేయడంతో సర్వీసెస్ గెలుపొందింది. దీంతో కేరళ, సర్వీసెస్ మధ్య ఫైనల్ పోరు జరగనుంది.



# సైబర్ మోసాల ఎఫెక్ట్
### 39.43 లక్షల మొబైల్ కనెక్షన్లు కట్
### 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లు బ్లాక్
### పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం 39.43 లక్షల మొబైల్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేసింది, 2.27 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్‌లను బ్లాక్‌లిస్ట్ చేసింది. 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లను బ్లాక్ చేసింది, గురువారం పార్లమెంటులో కేంద్రం ప్రకటన చేసింది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసం కేసుల్లో టెలికం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి టెలికమ్యూనికేషన్స్ శాఖ (డిఓటి) నేతృత్వంలో ఈ చర్యలు తీసుకున్నట్లు కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. సుమారు 7.7 లక్షల పౌరుల ఇన్‌పుట్‌ల ఆధారంగా, అమలు సంస్థలు 39.43 లక్షల మొబైల్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేశాయి, 2.27 లక్షల హ్యాండ్‌సెట్‌లను బ్లాక్‌లిస్ట్ చేశాయి. మోసం సంబంధిత కార్యకలాపాలకు దోహదపడుతున్నాయని అనుమానించబడిన 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లను బ్లాక్ చేశాయి. ధ్రువీకరణను నివారించడానికి వాటాదారులు డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా వారి సంబంధిత డొమైన్‌లలోని అనుబంధ ఖాతాలు, ప్రొఫైల్‌లను విశ్లేషించడం ద్వారా చర్య తీసుకుంటారని మంత్రి గుర్తించారు. ఇంకా, మోసం ప్రమాద సూచిక (ఎఫ్ఆర్ఐ) వ్యవస్థ కింద ఆర్థిక మోసాల నివారణ చర్యలు రూ. 1,000 కోట్లకు పైగా నష్టాలను నివారించడంలో సహాయపడ్డాయి. తిరస్కరించబడిన లావాదేవీలు, సంభావ్య మోసాలను నివారించడానికి పౌరులకు హెచ్చరికలు లేదా నోటిఫికేషన్‌లు జారీ చేయడం ద్వారా ఈ పొదుపులు సాధించబడ్డాయి. అదనంగా, ప్రభుత్వ సంస్థలు, టెలికం ఆపరేటర్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల మధ్య సమన్వయ చర్యను ప్రతిబింబిస్తూ, షేర్డ్ ఇంటెలిజెన్స్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా ఫ్లాగ్ చేయబడిన మొబైల్ నంబర్‌లకు లింక్ చేయబడిన 28 లక్షల ప్రొఫైల్‌లు లేదా ఖాతాలను వాట్సాప్ నిలిపివేసింది. సైబర్ భద్రతను బలోపేతం చేయడానికి, టెలికం సంబంధిత మోసాల ప్రమాదాలను తగ్గించడానికి, అనుమానాస్పద కమ్యూనికేషన్‌లను నివేదించడం గురించి ప్రజలలో అవగాహనను పెంచడానికి ఈ చర్యలు విస్తృత వ్యూహంలో భాగమని ప్రభుత్వం పేర్కొంది.

# గ్లోబల్ హబ్‌గా భారత్
### చైనా గుత్తాధిపత్యానికి చెక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** క్రిటికల్ మినరల్స్ రంగంలో దాదాపు 90శాతం చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. దీన్ని దెబ్బకొట్టడానికి భారత్- అమెరికా వ్యూహరచనలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఇటీవల వాషింగ్టన్‌లో నిర్వహించిన క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్ సమావేశంలో ఇదే అంశంపై కీలక చర్చలు జరిగాయి. భారత్‌తో సహా 54 దేశాలతో కలిసి ఒక కొత్త అంతర్జాతీయ ఖనిజ సమూహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం రెండు ప్రధాన వేదికలు సృష్టించారు. మొదటిది ఎఫ్ఓఆర్‌జిఇ, ఇది మునుపటి



ఖనిజ భద్రతా భాగస్వామ్యాన్ని భర్తీ చేస్తుంది. దీని లక్ష్యం ఖనిజాల ధర, సరఫరాను భద్రపరచడంతోపాటు స్థిరీకరించడం. ప్రస్తుతం, దక్షిణ కొరియాకు ఈ బాధ్యత అప్పగించారు. రెండవ వేదిక పాక్స్ సిలికా, ఇది సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హైటెక్ పరిశ్రమలకు అవసరమైన ఖనిజాల సరఫరాను చైనా నుండి విశ్వసనీయ దేశాలకు మార్చడానికి పనిచేస్తుంది. ఇందులో భారతదేశం బలమైన మూల స్తంభంగా భావిస్తున్నారు. ఇది భారతదేశానికి ఒక ప్రధాన అవకాశం. భారతదేశం ఇకపై ఖనిజాల కొనుగోలుదారుగా మాత్రమే ఉండదు. కానీ వాటిని శుద్ధి చేయడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రపంచ కేంద్రంగా మారుతుంది. చైనా కంటే భారతదేశం వంటి విశ్వసనీయ భాగస్వాములలో ఖనిజ తవ్వకాలు, శుద్ధిలో సుమారు 30 బిలియన్ డాలర్లను పెట్టుబడి పెడతామని అమెరికా స్పష్టంగా పేర్కొంది. వాషింగ్టన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్, ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ హాజరయ్యారు. ఈ కొత్త ఖనిజ కూటమిలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.



## మెటల్, ఐటీ స్టాక్స్
# పతనం
### నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు
### సెన్సెక్స్ 503, నిఫ్టీ 113 పాయింట్లు నష్టం

**ముంబై, ఫిబ్రవరి 5:** ప్రపంచ స్థూల ఆర్థిక పరిణామాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహాల ధోరణులపై స్పష్టత కోసం పెట్టుబడిదారులు వేచి చూడటంతో, భారత ఈక్విటీ మార్కెట్లు గురువారం మూడు రోజుల లాభాల పరంపరకు బ్రేక్ వేసి నష్టాలతో ముగిశాయి. ముగింపు సమయానికి, సెన్సెక్స్ 503 పాయింట్లు నష్టపోయి 83,313 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 113 పాయింట్లు తగ్గి 25,642 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.28 శాతం నష్టపోగా, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 1.29 శాతం పడిపోయింది. చాలా రంగాల సూచీలు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి, నిఫ్టీ పిఎస్‌యుబ్యాంక్ మాత్రమే 0.38 శాతం లాభపడింది. మెటల్స్ రంగం అత్యధికంగా 1.02 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఐటీ, ఆటో రంగాలు 0.50 శాతానికి పైగా నష్టపోయాయి. ఇటీవల బాగా రాణించిన స్టాక్స్‌లో లాభాల స్వీకరణతో సమతుల్యం కావడంతో, బెంచ్‌మార్క్ పనితీరు మందకొడిగా ఉందని విశ్లేషకులు తెలిపారు. బ్యాంక్ నిఫ్టీ పెరుగుతున్న ట్రెండ్ లైన్ 60,150- 60,180 వద్ద ఉన్న ఇంట్రాడే విడబ్ల్యుఎపి జోన్ కంటే దిగువన ట్రేడ్ అవ్వడం కొనసాగిందని, ఇది బలహీనమైన స్వల్పకాలిక నిర్మాణాన్ని, బుల్లిష్ కొనసాగింపు లేకపోవడాన్ని సూచిస్తోందని మార్కెట్ పరిశీలకులు తెలిపారు. భారత రూపాయి అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక పరిధిలో ట్రేడ్ అయింది. గురువారం ఒక డాలర్‌కు 90.32 వద్ద ఉంది, ఇది స్థిరమైన ప్రపంచ సంకేతాల మధ్య సమతుల్య డిమాండ్ సరఫరా డైనమిక్స్‌ను సూచిస్తుంది. యుఎస్-ఇరాన్ చర్చల పురోగతిపై మరింత స్పష్టత కోసం కూడా మార్కెట్ భాగస్వాములు ఎదురుచూస్తున్నారు. నిఫ్టీ 50 కన్సాలిడేషన్‌లోనే కొనసాగింది, ప్రారంభంలో స్వల్పంగా పడిపోయిన తర్వాత, ఇండెక్స్ 25,580-25,600 జోన్‌లో మద్దతును కనుగొంది, ఇది సెషన్ అంతటా స్థిరమైన డిమాండ్ ప్రాంతంగా పనిచేసిందని విశ్లేషకులు తెలిపారు. బలమైన బ్రేకౌట్ లేదా బ్రేక్‌డౌన్ భారీ వాల్యూమ్‌తో వెలువడితే తప్ప, స్వల్పకాలిక ధోరణి పక్కకు లేదా స్వల్పంగా బలహీనంగా ఉంటుందని, ఇండెక్స్ 25,580 మరియు 25,750 మధ్య ఊగిసలాడే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మారిన పాస్‌పోర్ట్ రూల్స్
### 15 నుంచి అమలులోకి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడానికి, భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా పాస్‌పోర్ట్ నిబంధనలను భారత విదేశాంగ శాఖ మార్చివేసింది. పాస్‌పోర్ట్ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 15 తర్వాత పూర్తిగా అమల్లోకి రానున్నాయి. పాస్‌పోర్ట్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారు కొత్త రూల్స్ ప్రకారం పత్రాలు సమర్పించాలని అధికారులు కోరారు. కొత్త ఫ్రేమ్‌వర్క్ కింద పాస్‌పోర్ట్ కోసం ఏ పత్రాలు అందించాలనే జాబితాను విడుదల చేసింది. పేపర్ వర్క్‌ను పనిని తగ్గించడానికి డిజిటలైజ్ చేశారు. ఆధార్, ప్రభుత్వం జారీ చేసిన ఇతర ఐడిలు వంటి వాటిని తప్పనిసరి చేశారు. దరఖాస్తుదారులు తక్కువ పత్రాలు, పాస్‌పోర్ట్ కార్యాలయాలకు ఎక్కువ సార్లు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ కొత్త రూల్స్‌ను రూపొందించారు. అయితే అసంపూర్ణమైన లేదా తప్పు పత్రాలతో సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా రిజక్ట్ అవుతాయని అధికారులు హెచ్చరించారు. దరఖాస్తు ప్రక్రియను కూడా చాలా యూజర్ ఫ్రెండ్లీగా మార్చారు. ప్రభుత్వ పాస్‌పోర్ట్ పోర్టల్‌ను మెరుగైన లక్షణాలతో అప్‌గ్రేడ్ చేశారు, ఇది దరఖాస్తుదారులు మధ్యవర్తుల అవసరం లేకుండా ఫారమ్‌లను పూరించడానికి, పత్రాలను అప్‌లోడ్ చేయడానికి, అపాయింట్‌మెంట్ స్లాట్‌లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. డిజిటల్ సమర్పణ, రియల్‌టైమ్ నోటిఫికేషన్‌లపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో, దరఖాస్తుదారులు తమ దరఖాస్తు స్థితిని సులభంగా ట్రాక్ చేయవచ్చు. మైనర్లకు సంబంధించిన క్లియరెన్స్‌లో తల్లిదండ్రుల సమ్మతి, డిజిటల్ జనన ధ్రువీకరణ పత్రాలు లేదా పాఠశాల ।దీలు సజావుగా ఆమోదించబడుతున్నాయని నిర్ధారించుకోవడానికి పాస్‌పోర్ట్ నియమాలను కూడా స్పష్టం చేశారు,




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.